


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

హైదరాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

13-9-2022 మంగళవారం సంపుటి : 28 సంచిక : 224, పేజీలు : 10+4 వెల : 6.50



సిబిఐ దర్యాప్తునకు సోనాలి ఫోగట్ హత్యకేసు
పిఎం కిసాన్‌లో 56 లక్షల మంది అనర్హులు
5లో


# మీటర్ల మోసం సహించం



సోమవారం అసెంబ్లీలో ప్రసంగిస్తున్న సిఎం కెసిఆర్

## కేంద్ర విద్యుత్ బిల్లుకు వ్యతిరేకం
## ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణకు రూ.17 వేల కోట్ల బకాయిలు రావాలి
## నా లెక్కలు తప్పయితే రాజీనామా చేస్తా
## అసెంబ్లీలో జరిగిన చర్చలో సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు12:** రైతులపాలిట శాపంగా మారిన మోటార్లకు మీటర్లను ఎట్టిపరిస్థితుల్లోనూ అంగీకరించబోమని,కేంద్ర విద్యుత్ విధాన బిల్లును పూర్తిగా తిరస్కరిస్తున్నామని టిఆర్ఎస్ అధినేత,ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేవారు. దేశాల విద్యుత్ వినియోగాన్ని ప్రగతి సూచికలో ముఖ్యమైనదిగా ఆధునిక ప్రపంచ పరిగణిస్తుందని, రాష్ట్రాలు ఎంత విద్యుత్ వినియోగిస్తున్నాయనేది ప్రగతి సూచికలో ముఖ్యమైనదని ఆయన అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా రెండో రోజు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యుత్ చట్ట సవరణ బిల్లుపై కెసిఆర్ మాట్లాడారు. కేంద్రం తెచ్చిన నూతన విద్యుత్ బిల్లును వెనక్కి తీసుకోవాలని సభలో తీర్మానం చేస్తామని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ విషయంలో తెలంగాణ ప్రజలు ఇబ్బందులు పడ్డారని, ఆనాడు అనేక ప్రాంతాల్లో విద్యుదాఘాతాలతో ప్రజలు చనిపోయారని చెప్పారు. బిల్లులు కట్టలేదని విద్యుత్ అధికారులు దాడులు చేయబోతే కొందరు విషం తాగి చనిపోయారన్నారు. విద్యుత్ రంగం సహా అనేక సమస్యలపై పోరాడి తెలంగాణ సాధించుకున్నామని సిఎం గుర్తు చేశారు. దేశాల విద్యుత్ వినియోగాన్ని ప్రగతి సూచికలో ముఖ్యమైనదిగా ఆధునిక ప్రపంచం పరిగణిస్తుందన్నారు. జాతీయ తలసరి విద్యుత్ వినియోగం 957 యూనిట్లయితే తెలంగాణ తలసరి విద్యుత్ వినియోగం 1250 యూనిట్లు, చిన్న దేశాల కంటే మనదేశంలోనే విద్యుత్ వినియోగం తక్కువ. విద్యుత్ ఉత్పత్తిలో బిజెపి ప్రభుత్వం చెప్పేవన్నీ గోల్‌మాల్ గోవిందం మాటలే. సౌరశక్తి పేరుతో విద్యుత్ వ్యవస్థను బడాబాబులకు అప్పగించేందుకు చర్యలు చేపడుతున్నారు. నేను చెప్పిన విద్యుత్ లెక్కలు అబద్ధమని తేలితే క్షణంలో రాజీనామా చేస్తా, చెత్తను ≫7

### ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల

# 'కటాఫ్' తగ్గింపు



## ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగార్థులకు శుభవార్త చెప్పిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు12:** తెలంగాణలోని పోలీసు నియామక పరీక్షల్లో కటాఫ్ మార్కులు తగ్గించాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే పలు సంఘాలు డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో అసెంబ్లీలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కీలక ప్రకటన చేశారు. ఎస్సై,కానిస్టేబుల్ ఉద్యోగాల అర్హత పరీక్షలో ఎస్సీ,ఎస్టీ అభ్యర్థులకు కటాఫ్ మార్కులు తగ్గించనున్నట్లు స్పష్టం చేశారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీలకు కటాఫ్ మార్కులు 20శాతం తగ్గించాలంటూ నిరసన ప్రదర్శనలు జరుగుతున్న నేపథ్యంలో సిఎం ఈ ప్రకటన చేశారు. ఈ ఏడాది వెలువడిన కానిస్టేబుల్ నోటిఫికేషన్‌లో ప్రభుత్వం అందరికీ ఒకే కటాఫ్‌ను నిర్ధారించింది. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత కోసం అన్ని కేటగిరీలకు 60 మార్కులను కటాఫ్‌గా నిర్ణయించింది. దీంతో ప్రతిపక్ష నేతలు,కొందరు అభ్యర్థులు కటాఫ్ విషయంలో అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎస్టీ,ఎస్సీలకు కటాఫ్ తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సిఎం కెసిఆర్ కటాఫ్ మార్కులు తగ్గించేందుకు నిర్ణయం తీసుకోవడం ఎస్సి,కానిస్టేబుల్ రాత పరీక్ష రాసిన అభ్యర్థులకు గుడ్ న్యూస్ చెప్పారు.

# మరో 833 పోస్టుల భర్తీ

## నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగులకు మరో శుభవార్త. రాష్ట్రంలో మరో 833 పోస్టుల భర్తీకి తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సోమవారం నోటిఫికేషన్ జారీ చేసింది. వివిధ శాఖల్లోని అసిస్టెంట్ ఇంజనీర్, టెక్నికల్ ఆఫీసర్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్ల నియామకానికి సంబంధించిన నోటిఫికేషన్ నంబర్ 16-2022ను టీఎస్‌పీఎస్‌సీ సోమవారం జారీ చేసింది. వివిధ శాఖల్లోని ఇంజనీరింగ్ సర్వీసెస్‌కు సంబంధించిన అసిస్టెంట్ ఇంజనీర్స్, మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్, టెక్నిక్ ఆఫీసర్, జూనియర్ టెక్నికల్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి కమిషన్ నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఇందుకు సంబంధించిన పూర్తి నోటిఫికేషన్ వివరాలు ఈ నెల 23 నుంచి కమిషన్ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటాయని కమిషన్ కార్యదర్శి అనితా రామచంద్రన్ సోమవారం ప్రకటించారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులను ఈ నెల 28 నుంచి అక్టోబర్ 21 వరకు స్వీకరించనున్నారు.



సోమవారం ప్రజాసంగ్రామ యాత్ర సభలో ప్రసంగిస్తున్న బండి సంజయ్

### కెసిఆర్ మీటర్ల డ్రామా..

# నిజం నిరూపిస్తా

## ముఖ్యమంత్రి రాజీనామా చేస్తారా?

### నాలుగోవిడత ప్రజాసంగ్రామయాత్రలో బండి సంజయ్

**కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** తెలంగాణ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్న తెలంగాణ ముఖ్యమంత్రికి రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పటం ఖాయమని భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షలు బండి సంజయ్ హెచ్చరించారు. వ్యవసాయ మోటార్లకు మీటర్లను పెట్టడమనే ఎజెండాపై తాను రాష్ట్రపార్టీకి, లోక్‌సభ సభ్యత్వానికి రాజీనామా చేస్తానని, రుజువుచేయకపోతే రాజీనామాకు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు సద్దమా అని బండి సంజయ్ సవాల్ విసిరారు. నాలుగవ విడత ప్రజాసంగ్రామయాత్రలో భాగంగా గాజులరామారం పరిధిలోని శ్రీచిత్తారమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సూరారం కట్టమైసమ్మ ≫2



# రాత్రి 10 దాటితే 'సౌండ్'లు బంద్

## పబ్‌లకు హైకోర్టు ఆదేశం

బడులున్న చోట పబ్‌లకు అనుమతేమిటంటూ అబ్కారీ శాఖకు తాఖీదులు 7లో

# కృష్ణంరాజుకి కన్నీటి వీడ్కోలు




మెయినాబాద్‌లో సోమవారం అధికార లాంఛనాలతో అంత్యక్రియలు జరిగిన దృశ్యం



కృష్ణం రాజు అంతిమయాత్ర దృశ్యం

## వేలాది అభిమానుల అశ్రుతర్పణం నడుమ అధికార లాంఛనాలతో ఘనంగా అంత్యక్రియలు
## పెద్ద సంఖ్యలో హాజరైన నేతలు, సినీనటులు

**మొయినాబాద్ సెప్టెంబర్ 12, ప్రభాతవార్త :** తెలుగు చలనచిత్ర వెండితెర పై ఇక కనిపించని భక్త కన్నప్ప, మాజి కేంద్ర మంత్రి వర్యులు రెబల్‌స్టార్ కృష్ణం రాజ్‌కు అశేష జనవాహిని, అశ్రునయనాల మధ్య అంతిమ విడ్కోలు పలికారు, అంతిమ యాత్రకు పలువురు రాజకీయ, సిని ప్రముఖులు, హాజరయ్యారు, సోమవారం బంజారాహిల్స్ నుండి నటుడు క్రిష్ణం రాజ్ పార్థీవదేహాన్ని మధ్యాహ్నం దాదాపు 2 గంటల సమయానికి తన నివాసం నుండి యాత్రగా బయలుదేరి మొయినాబాద్ మండలంలోని కనకమామిడి గ్రామ పరిధిలోని తన పామ్‌హౌస్‌కు 2:30 గంటలకు చేరింది, కృష్ణం రాజ్ కుటుంబ సభ్యులు, బంధువులు వచ్చి క్రిష్ణం రాజు గారి కుటుంబ సాంప్రదాయాల ప్రకారం చితిని ఏర్పాటుచేసి అంతిమంగా దహన సంస్కారాలు ప్రభుత్వ లాంఛనాలతో ఘనంగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ఫామ్‌హౌస్ ఎదుట వేలాది మంది అభిమానులతో ఆ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది, కన్నీటి విడ్కోలుకు విశేషంగా అభిమానులు వెండి ≫2



## కరోనా సమాచారం

| ప్రపంచంలో |
| --- |
| మొత్తం బాధితులు 61.39 కోట్లు |
| మరణాలు-65.16 లక్షలు |
| **దేశంలో** |
| తాజా కేసులు - 5,217 |
| మరణాలు - 11 |
| **రాష్ట్రంలో కొత్తగా** |
| 111 కేసులు |
| మృతులు జీరో |

2లో





సికిందరాబాద్‌లోని ఓ హోటల్లో సోమవారం అర్ధరాత్రి మంటలు.. క్షతగాత్రులను తరలిస్తున్న పోలీసులు

# హోటల్లో మంటలు

## ఏడుగురు సజీవదహనం
## నలుగురికి తీవ్రగాయాలు
## అర్ధరాత్రి భారీ అగ్ని ప్రమాదం

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** సికింద్రాబాద్ మోండామార్కెట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రూబీ హోటల్‌లో సోమవారంఅర్ధరాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికుల కథనం ప్రకారం ఎలక్ట్రిక్ బైకుల షోరూంలో బైక్ బ్యాటరీలు ఒక్కసారిగా పేలటంతో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ≫2






కృష్ణంరాజు భార్య శ్యామలాదేవిని పరామర్శిస్తున్న వెంకయ్యనాయుడు






సోమవారం కృష్ణం రాజు పార్థివదేహం వద్ద నివాళులర్పిస్తున్న జయప్రద, రోజా, కోమటిరెడ్డి, ఈటల, జితేందర్‌రెడ్డి తదితరులు

# కన్నీటి వీడ్కోలు

తెరపై వారి అభిమాన నటుడు ఇక కనిపించడన్న బాదను అభిమానులు కన్నీటి రూపంలో చూపించారు, అభిమానులను పోలీసులు అదుపుచేసినా అగని అభిమానం, కృష్ణం రాజ్ అంతిమ యాత్రకు పలువురు రాజకీయ నాయకులు చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, మాజి ఎంపీ కోండా విశ్వేశ్వర్ రెడ్డి, ఉజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, మాజి ఎమ్మెల్యే, మాజి ఎమ్మెల్యే బంగారు లక్ష్మణ్ లు కృష్ణం రాజ్ పార్థివ దేహానికి శ్రద్దాంజలి ఘటించారు, సిని ప్రముఖులు మోహాన్‌బాబు, జగపతి బాబు, పలువురు సీని ప్రముఖులు హాజరయి నివాళ్లు అర్పించారు, వెండి తెరపై ఎన్నో విభిన్నమైన పాత్రలు పోషించి, తన దైన నటనతో అందరి అభిమానుల ఆదరనను పోంది, ఇటు రాజకీయాల్లోకూడ ఉన్నత పధవులను చేసి, తనవంతుగా ప్రజలకు రాజకీయంగా సేవచేసిన ఉప్పలిపాటి వెంకట కృష్ణంరాజ్‌కు తెలంగాణ ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో ఘణంగా అంత్యక్రియలను నిర్వహించారు, పోలీసులు గార్డ్‌ఆఫ్ ఆనర్, కార్యక్రమం నిర్వహించి, మౌనం పాటించి,గాల్లోకి 3దు రౌండ్‌లు కాల్పులు జరిపి గౌరవం వంధనం చేశారు, మీడియాను అంత్యక్రియల వరకు పోలీసులు అనుమతించ లేదు, అభిమానులు వేలాదిగా తరలివచ్చి తమ అభిమాన నటుడిన కడసారి చూపు చూద్దామని తరలివచ్చారు, పోలీసులు అనుమతించకపోవడంతో నిరాశతో అభిమానులు వెనుదిరిగారు.

# హోటల్లో మంటలు

బైక్‌షోరుం పైన లాడ్జ్ ఉండటంతో మంటలు పైఅంతస్థుకు ఎగబాకాయి. లాడ్జ్‌లో కొందరు టూరిస్టులు ఉండటంతో ఒక్కసారిగా స్థానికులు అప్రమత్తం అయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలుఆర్పేందుకు ప్రయత్నించారు. మంటల్లో చిక్కుకున్న వారిని సురక్షితంగా బయటకు తెచ్చేందుకు పోలీసులు ప్రయత్నించారు. అయితే అప్పటికే ఏడుగురు మృతి చెందినట్లు సమాచారం. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.

# వరుస దాడులతో అణువిద్యుత్‌ప్లాంట్‌కు ముప్పు

## మూతబడిన ఉక్రెయిన్‌లోని జపోరిజియా న్యూక్లియర్ ప్లాంటు

**కీవ్, సెప్టెంబరు 12:** ఉక్రెయిన్‌లోని జపోరిజియా అణువిద్యుత్ ప్లాంటు పూర్తిగా మూతపడింది. ఈ కేంద్రంపై జరిగిన వరుస దాడులతో పెను ముప్పు పొంచిఉందన్న నిపుణుల ఆందోళన నేపథ్యంలో చివరి అణు రియాక్టర్‌ను పూర్తిగా నిలిపివేశారు. అణువిద్యుత్ కేంద్రంలోని ఆరో నంబర్ పవర్ యూనిట్ గ్రిడ్ నుంచి తొలగించినట్లు అక్కడ న్యూక్లియర్ ఏజెన్సీ ఎనగోఅటమ్ వెల్లడించింది. ప్రస్తుతం కూలింగ్ ప్రక్రియ జరుగుతోందని పేర్కొంది. ఐరోపాలోని అతి పెద్ద అణువిద్యుత్ కేంద్రమైన జపోరిజియాను మార్చిలోనే రష్యా సైన్యం స్వాధీనం చేసుకుంది. అనంతరం నిర్వహణ మాత్రం ఉక్రెయిన్‌కు చెందిన ఎనగోఅటమ్ సంస్థ చేపట్టింది. ఇదే సమయంలో అణుకేంద్రంపై ఇటీవల జరిగిన కాల్పుల్లో ఒక విద్యుత్ లైను దెబ్బతింది. దీంతో గ్రిడ్‌తో అణు కేంద్రానికి సంబంధాలు తెగిపోయాయి. ఫలితంగా ఉక్రెయిన్ అధీనంలోని భూభాగాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ఈ విద్యుత్కేంద్రంలోని రెండు అణు రియాక్టర్ల మధ్య ఒక ఫిరంగి గుండు దూసుకొచ్చిందని రష్యా పేర్కొంది. అయితే కాల్పులకు కారణం మీరంటే మీరని రష్యా, ఉక్రెయిన్‌లు పరస్పర ఆరోపణలకు దిగాయి. ఇరు దేశాల వాదనలు చేసుకుంటున్న వేళ బాంబు దాడుల వల్ల అణువిద్యుత్ కేంద్రంలోని పలు వ్యవస్థలు దెబ్బతిన్నట్లు నిపుణులు గుర్తించారు. పరిస్థితి ఇలాగే కొనసాగితే దాన్నుంచి వెలువడే రేడియేషన్‌తో జర్మనీ, పోలాండ్, స్లొవేకియాలు ప్రభావితమవుతాయని హెచ్చరించారు. దీనిపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలితోపాటు అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ కూడా ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే అణువిద్యుత్ కేంద్రాన్ని పూర్తిగా మూసివేస్తున్నట్లు ఎనగోఅటమ్ వెల్లడించింది.

# అటవీ విశ్వవిద్యాలయం ఏర్పాటు

## అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టిన ప్రభుత్వం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు12:** తెలంగాణలో అటవీ విశ్వవిద్యాలయం ఏర్పాటు కానుంది. అటవీ విద్య,పరిశోధన,విస్తరణ కోసం ప్రత్యేక వర్సిటీని ఏర్పాటు చేయాలని,దాన్ని ప్రపంచ స్థాయి సంస్థగా తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ములుగులోని ఫారెస్ట్ కాలేజీ,పరిశోధనా సంస్థను తెలంగాణ అటవీ విశ్వవిద్యాలయంగా మార్చనున్నారు. ఇందుకు సంబంధించి తెలంగాణ అటవీ శాస్త్ర విశ్వవిద్యాలయం చట్టం -2022కు సంబంధించిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టనుంది. అటవీ వనరుల పరిరక్షణ,సుస్థిర నిర్వహణ కోసం అర్హులైన అటవీ వృత్తి నిపుణులను తయారు చేయడమే లక్ష్యంగా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. పారిశ్రామిక,గృహ అవసరాల నుంచి వచ్చే డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు తోట పంటల ద్వారా ఉత్పత్తి చేసేలా తగిన పద్ధతుల అభివృద్ధి,పరిశోధనకు ఇది దోహదపడుతుందని ప్రభుత్వం తెలిపింది. సంప్రదాయక అటవీ వ్యవసాయంతో పాటు సహజసిద్ధమైన అడవులపై ఒత్తిడిని తగ్గించేందుకు వీలుగా వివిధ వ్యవసాయ,జీవావరణ పరిస్థితులకు అనుకూలమైన అటవీ వ్యవసాయ నమూనాలను భారీ ఎత్తున ప్రోత్సహించాలని ప్రభుత్వం యోచిస్తోంది.రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే హరితహారం,ప్రకృతి వనాలు, అర్బన్ ఫారెస్ట్ పార్కులు, నర్సరీలు,హరితనిధి కార్యక్రమాలను ఇప్పటికే చేపట్టింది. హరితహారాన్ని నిరంతరంగా కొనసాగిస్తూ ఫలితాలు పొందేలా కార్యాచరణ అమలు చేసేందుకు అవసరమైన అటవీ వృత్తి నిపుణుల లభ్యత ఉంటుందని తెలిపింది. రాష్ట్ర అవసరాలు,జాతీయ విధానాలకు అనుగుణంగా కొత్తగా అభివృద్ధి చెందుతున్న పర్యావరణ శాస్త్రం, అటవీ నిర్వహణ,శీతోష్ణస్థితి శాస్త్రాల్లో నూతన కోర్సులతో పాటు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఉన్నత విద్య అందించేలా అటవీ విశ్వవిద్యాలయాన్ని ప్రతిపాదించారు. ఫారెస్ట్ యూనివర్సిటీకి రాష్ట్ర ముఖ్యమంత్రి ఛాన్సలర్‌గా వ్యవహరించనున్నారు. ఈ వర్సిటీకి తొలి వీసిని ఛాన్సలర్ నియమిస్తారు. ఆ తర్వాత వైస్ ఛాన్సలర్‌ల నియామకం సెర్చ్ కమ్ సెలక్షన్ కమిటీ ద్వారా జరగనుంది. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుపై మంగళవారం అసెంబ్లీలో, ఆ తర్వాత శాసనమండలిలో చర్చ జరగనుంది.

# ఆర్టీసీని అమ్మేస్తే 1000కోట్ల బహుమతి ఇస్తారట!

## కొత్త పార్లమెంట్ భవనానికి డా.అంబేద్కర్ పేరు పెట్టాలి

## విఆర్‌ఎల సమస్యలు పరిష్కరిస్తాం: సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,సెప్టెంబరు12:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టిఎస్‌ఆర్టీసి)ని గంపగుత్తగా అమ్మేయాలని కేంద్రం రాష్ట్రంపై వత్తిడి చేస్తోందని ఈమేరకు లేఖలు రాస్తోందని సిఎం కెసిఆర్ ఆరోపించారు. ఎవరు ముందుగా అమ్మితే వారికి వెయ్యి కోట్ల బహుమానం అంటున్నరు.మేం కూడా అమ్ముతున్నం కాబట్టి, మీరు కూడా అమ్మేయండి అనే పద్దతిలో కేంద్రం వ్యవహరిస్తున్నదని సిఎం కెసిఆర్ మండిపడ్డారు. ఈ తరహా ఒత్తిడి ఒక్క తెలంగాణపైనే కాకుండా దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలపైన ఉందని ఆయన వెల్లడించారు. ఈ మేరకు కేంద్రం రాసిన లేఖలను ఆయన సోమవారం అసెంబ్లీలో ప్రసంగిస్తూ సభ్యులకు చూపారు. విఆర్‌ఏలు అనవసరంగా ఆందోళనలు చేస్తున్నారని,ఆందోళనలు విరమించుకోవాలని ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సోమవారంనాడు అసెంబ్లీలో సభా ముఖంగా కోరారు. అర్హులైన విఆర్‌ఏలకు స్కేల్ ఇచ్చి వివిధ శాఖల్లో సర్దుబాటు చేస్తామని,వీఆర్‌ఏల మిగతా సమస్యలు పరిష్కరిస్తామని సిఎం హామీ ఇచ్చారు. ఈ అంశంపై ఎమ్మెల్యే వెంకట వీరయ్య సభలో ప్రస్తావించగా సిఎం కెసిఆర్ స్పందించారు. ఢిల్లీలోని కొత్త పార్లమెంట్ భవనానికి డాక్టర్ బాబా సాహెబ్ అంబేడ్కర్ పేరు పెట్టాలని కేంద్రాన్ని కోరుతూ మంగళవారంనాడు సభలో తీర్మానం చేస్తామని సిఎం కెసిఆర్ తెలిపారు.ఈ అంశంపై సిఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్క ప్రస్తావన చేయగా సిఎం స్పందించారు. గురుకులాల్లో భోజనం,నాణ్యతపై సమీక్షిస్తామని సిఎం హామీ ఇచ్చారు.



సోమవారం కుత్బుల్లాపూర్ ప్రాంతంలోనిర్వహించిన ప్రజాసంగ్రామయాత్రలో బండి సంజయ్

# కెసిఆర్ మీటర్ల డ్రామా.. నిజం నిరూపిస్తా

అమ్మవారి దర్శనం చేసుకుని సూరారం రామ్‌లీలా మైదానంలో భారీ బహిరంగసభకు ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విద్యుత్ మీటర్లకు మోటార్లను పార్టీ అజెండాలో పెట్టారనే తప్పుడు ప్రచారంతో భారతీయ జనతాపార్టీ పై ముఖ్యమంత్రి దుష్ప్రచారం నిర్వహిస్తున్నీరని ఆరోపించారు. మీటర్లకు మోటార్లవిషయం ఉద్దేశపూర్వకంగా బిజెపిపై ముఖ్యమంత్రి కెసిఆర్ బురదజల్లేప్రయత్నాన్ని చేస్తున్నారని ఆరోపించారు. మీటర్లకు మోటర్ల విషయం తమపార్టీ విద్యుత్ సరఫరలలో లేదని బండిసంజయ్ ప్రకటించారు. మోటార్లవిషయంలో ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు రుజువుచేస్తే తన పదవికి రాజీనామా చేస్తామని, రుజువుచేయకపోతే కెసిఆర్ రాజీనామాకు సిద్ధమా అని ముఖ్యమంత్రి కెసిఆర్‌కు బండి సంజయ్ సవాల్‌చేశారు.ప్రజా సమస్యలపై సంగ్రామం చేస్తున్న భారతీయ జనతాపార్టీని మతతత్వ పార్టీపేరుతో దుష్ప్రచారం చేస్తూ ప్రజలను అనేక సమస్యలతో ఇబ్బందవిపెడుతున్న ముఖ్యమంత్రి కి ప్రజలు తగినగుణపాఠం చెప్పటం ఖాయమన్నారు.

**లోక్‌సభలో తెలంగాణలో ఒక్కలోక్‌సభ సీటుకూడా టిఆర్ఎస్ రాదు ఇదిఖాయం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి**

రానున్న ఎన్నికల్లో తెలంగాణలోని అన్ని లోక్‌సభ స్థానాలు బిజెపి కైవసం చేసకుంటుందని టిఆర్‌ఎస్‌కు రానున్న కాలంలో ఒక్కసీటుకూడా రాదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి జోస్యం చెప్పారు. కరోనా సమయంలో అలుపెరగని కృషితో ప్రతిఇంటి ముందు జ్యోతులను వెలిగించి సంఘీభావం తెలిపిన విషయం మరచిపోరాదన్నారు. అక్రమ సంపాదన, పాలనతో కెసిఆర్ ప్రభుత్వం ధనిక రాష్ట్రాన్ని అదుక్కునేరాష్ట్రంగా మార్చిందన్నారు. మోటార్లకు మీటర్ల అంశంలో టిఆర్‌ఎస్ దుష్ప్రచారాన్ని నిర్వహిస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. సెప్టెంబరు 17ను అధికారికంగా విమోచన దినోత్సవంగా ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దేశపారీ పేరుతో ప్రజల్ని పాలించే అర్హత కెసిఆర్‌కు అర్హత లేదని విమర్శించారు.

తెలంగణలో హుస్సేన్‌సాగర్ ప్రక్షళణలో టిర్ఎస్ ప్రభుత్వంఘోరంగా విఫలమైందని జాతీయ ఓబిసి మోర్చా భారతీయ జనతాపార్టీ అధ్యక్షులు డాక్టర్ లక్ష్మన్ విమరి ్శంచారు. ప్రజా సంగ్రామ యాత్ర తెలంగాణ రాజకీయ ముఖచిత్రం మార్చి వేస్తుందన్నారు. కుత్బుల్లాపూర్‌లోని రోడ్లపరిస్థితిపై కెసిఆర్, కెటిఆర్‌లు స్పందించాలని డిమాండ్‌చేశారు.

**ప్రజలకు మీటర్లు పెట్టేందకు కెసిఆర్ కుట్ర:ఈటెలరాజేందర్**

ప్రతి ఇంటికి రూ.లు.500నుండి 600వరకు బిల్లులు వసూలుచేస్తూ ప్రజల్ని కన్నీటికి గురిచేస్తున్నకుట్రకు కెసిఆర్ ప్రభుత్వం కుట్ర పన్నుతుందని ఈటెల రాజేందర్ విమర్శించారు. కరెంట్ సబ్సిడీలపై పేదలకు న్యాయం జరిగే వరకు భారతీయ జనతాపార్టీ కృషిచేస్తుందని వివరించారు. సిగరేణి దివాలా తీసి పదివేల కోట్ల బకాయిలు పడ్డాయి.జెన్‌లోలో ఏడు వందల కోట్ల బకాయి వున్నా పట్టించుకోవడంలో కెసిఆర్ నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలమైన కుత్బుల్లాపూర్ శాసనసభ్యులు వివేక్ తక్షణం రాజీనామా చేయాలని కుత్బుల్లాపూర్‌మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ డిమాండ్ చేశారు.సమావేశంలో భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు విజయశాంతి, మురళీధర్‌రావు, తదితరులు మాట్లాడారు.

## వారం - వర్జ్యం

13-9-2022 మంగళవారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, కృష్ణ పక్షం, కార్తె పుబ్బ
తదియ మ.12-02; రేవతి ఉ.9-00
వర్జ్యం తె.5-20 ల
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. దేవాలయాలు సందర్శిస్తారు.

**వృషభం:** బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి. చర్చలు ఫలిస్తాయి.

**మిథునం:** కుటుంబంలో మనస్పర్థలు.విద్యార్థులకు శుభ యోగం. చర్చలు వాయిదా.

**కర్కాటకం:** స్త్రీలకు స్థిరాస్తులు లభిస్తాయి. చిరు వ్యాపారులకు లాభం.

**సింహం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. వ్యాపారులకు లాభం.

**కన్య:** దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది. శుభ వార్తలు వింటారు.

**తుల:** అకారణంగా మానసిక ఆందోళనకు లోనవుతారు. అనుకోని ప్రయాణ సూచన.

**వృశ్చికం:** శత్రువులు మిత్రులవుతారు. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

**ధనుస్సు:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. వృత్తి విద్యా కోర్సుల్లో చేరతారు.

**మకరం:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. బాధ్యతలు పూర్తవుతాయి.

**కుంభం:** మొండి బకాయిలు వసూలు. కోర్టు తీర్పు సానుకూలం.

**మీనం:** ఉద్యోగులకు స్థాన చలనం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఎమ్మెల్సీ కవితకు కరోనా పాజిటివ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు12:** ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కరోనా బారిన పడ్డారు. గత రెండు,మూడు రోజులుగా స్వల్ప దగ్గుతో బాధపడుతున్నారు. సోమవారంనాడు పరీక్ష చేయించుకోగా వైద్యులు కోవిడ్‌గా నిర్ధారించారు. తనకు స్వల్ప లక్షణాలే ఉన్నాయని... ఆరోగ్యంగానే ఉన్నానని కవిత తెలిపారు. ప్రస్తుతం హౌంఐసోలేషన్‌లో ఉన్న కవిత ఇటీవల తనను కలిసిన వారందరూ కరోనా పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ మేరకు ఆమె ట్విట్టర్‌లో పోస్ట్ చేశారు. అలాగే ఎవరికి వారు సెల్ఫ్ ఐసోలేషన్‌లో ఉంటూ కరోనా వైరస్‌ని వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ట్విట్‌లో పేర్కొన్నారు. ఇటీవలే మంత్రి కెటిఆర్ కూడా కోవిడ్ బారిన పడి కోలుకున్నారు.

# రాష్ట్రంలో తాజా కేసులు 111

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు12:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. సోమవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 111 కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,36,052పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనావల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 10,288మందికి కరోనాపరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,74,99, 673మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు. ఇప్పటి వరకు కరోనా నుంచి 8,31,085 మంది కోలుకోగా (99.41శాతం)సోమవారం 129 మంది కోలుకున్నారు,మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 856కు చేరింది.

# పోలీసు అధికారులకు పదోన్నతులు

**హైదరాబాద్, సెప్టెంబర్ 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఎనిమిది మంది సీనియర్ పోలీసు అధికారులకు జూనియర్ అడ్మినిస్ట్రేటివ గ్రేడ్ లెవెల్ 12 పదోన్నతులు ఇస్తూ సర్కారు సోమవారం ఆదేశాలు జారీ చేసింది. వీరంతా గ్రూప్ వన్‌లో భాగంగా పోలీసు శాఖలో నేరుగా డిఎస్‌పిలుగా చేరిన వారు కావడం గమ నార్హం. ఇందులో కొందరికి ఇదివరకే ఐపిఎస్ హోదా రాగా మరికొందరు ఈ హోదా అందుకోవాల్సి వుంది. పదోన్నతులు పొందిన వారిలో ఎల్.సుబ్బరాయుడు, కె.నారాయణ రెడ్డి, డివి శ్రీనివాసరావు, టి. శ్రీనివాసరావు, టి. అన్నపూర్ణ, పివి పద్మజ, జానకీ షర్మీల, జానకీ ధరావత్‌లు వున్నారు.

## SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:12/09/22

DAY - SINGAM SERIES Dr No:152
1st Prize Rs.100000/- 442348
2nd Prize Rs.7000/- 13414
3rd Prize Rs.3500/-
18325 23506 34732 38403 51973
53431 70189 72086 83252 87821
4th Prize Rs.200/-
2339 2579 3472 6465 7642 7918 8273
8281 8631 8708
5th Prize Rs.100/-
1470 1834 2385 2578 5311 6803 7032
7557 8693 8991
6th Prize Rs.50/-
0003 1047 3079 4846 6254 7383 8887
0040 1050 3186 4894 6316 7446 9037
0091 1136 3412 4993 6435 7452 9269
0137 1281 3478 5043 6477 7516 9328
0171 1368 3572 5183 6574 7637 9338
0300 1500 3591 5194 6756 7763 9445
0341 1590 3644 5316 6796 8016 9587
0404 1631 3994 5447 6956 8045 9636
0722 1707 4008 5614 6963 8079 9715
0724 1778 4269 5752 6991 8200 9921
0756 2107 4303 5810 7090 8250
0807 2492 4400 5814 7156 8430
0905 2580 4562 6106 7193 8462
0945 2778 4765 6165 7272 8588
1031 3028 4796 6204 7353 8877

DAY - KUIL SERIES Dr No:152
1st Prize Rs.100000/- 198174
2nd Prize Rs.7000/- 03435
3rd Prize Rs.3500/-
02045 29337 38005 41681 50485
58382 61155 67845 82471 95438
4th Prize Rs.200/-
0111 1410 3585 4595 5323 5610 6190
7126 8404 9288
5th Prize Rs.100/-
1461 3448 4135 4198 4320 4904 5255
5681 5927 9701
6th Prize Rs.50/-
0010 1762 2811 4823 6488 7674 9275
0176 1773 2858 4970 6754 7690 9483
0360 1883 2995 4987 6818 7705 9564
0420 1885 3035 5199 6894 7824 9593
0530 1989 3070 5207 7026 8030 9810
0647 2016 3284 5249 7036 8045 9822
0773 2088 3356 5382 7105 8159 9877
1122 2180 3584 5501 7138 8193 9883
1202 2184 4133 5606 7282 8282 9939
1245 2386 4203 5799 7286 8567 9982
1334 2424 4276 5881 7347 8704
1415 2567 4358 5906 7454 8884
1475 2579 4576 5959 7605 9100
1581 2593 4787 6199 7609 9122
1678 2659 4807 6248 7617 9206

## ROSA DEER ROYAL MONDAY
DrawDate on:12/09/22

DAY - ROSA SERIES Dr No:152
1st Prize Rs.100000/- 348431
2nd Prize Rs.7000/- 81011
3rd Prize Rs.3500/-
00151 02650 22402 24182 35582
41448 61588 78755 84451 91446
4th Prize Rs.200/-
0066 0948 2264 2634 4892 6230 7071
7388 8458 9572
5th Prize Rs.100/-
0138 0759 4210 4756 5228 5553 6702
7517 8830 9663
6th Prize Rs.50/-
0024 1856 3504 5208 6480 7835 8976
0484 1870 3600 5218 6523 8083 8993
0485 1891 3785 5222 6590 8345 9028
0504 2296 3798 5273 6668 8384 9195
0630 2320 3901 5302 6878 8385 9287
0639 2332 4044 5420 6895 8406 9444
0706 2409 4050 5447 6930 8432 9551
0842 2453 4196 5490 6939 8490 9607
1039 2687 4377 5589 6956 8541 9725
1559 2777 4390 5714 7224 8613 9817
1652 2782 4566 6087 7256 8804
1671 2862 4570 6123 7273 8942
1709 2868 4604 6360 7558 8957
1719 3272 4891 6368 7603 8960
1847 3274 5078 6412 7726 8974

DAY - DEER SERIES Dr No:152
1st Prize Rs.100000/- 768856
2nd Prize Rs.7000/- 26672
3rd Prize Rs.3500/-
01976 28999 35232 45687 57401
58163 80535 81771 83247 94203
4th Prize Rs.200/-
0166 0799 1520 1826 1878 3567 4429
5682 6372 8289
5th Prize Rs.100/-
0600 0612 1186 2223 2931 7146 7638
7931 9470 9727
6th Prize Rs.50/-
0046 2036 3515 5127 6338 7787 9224
0179 2075 3547 5140 6349 7796 9229
0190 2104 3569 5156 6470 7990 9248
0430 2193 3654 5177 6566 8016 9364
0532 2270 3687 5326 6687 8062 9462
0554 2348 3699 5367 6861 8081 9510
0690 2722 3945 5414 6934 8106 9576
0767 2869 4017 5429 7030 8119 9653
0827 2903 4059 5542 7060 8186 9677
0973 2944 4271 5620 7244 8218 9838
1003 3025 4560 5947 7246 8219
1088 3132 4702 5977 7259 8245
1682 3212 4788 6183 7331 8614
1812 3286 4962 6297 7494 8918
1813 3478 5013 6337 7534 9004

## THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:12/09/22

DAY - THANGAM SERIES Dr No:152
1st Prize Rs.100000/- 244289
2nd Prize Rs.7000/- 96295
3rd Prize Rs.3500/-
02367 14762 37816 40560 49453
52098 52263 60553 82197 99921
4th Prize Rs.200/-
0935 2333 2754 3361 4228 4381 5535
8078 8575 9910
5th Prize Rs.100/-
0822 1963 2444 2578 3761 4073 7476
7913 9532 9977
6th Prize Rs.50/-
0273 1235 2762 4134 5005 7019 9167
0287 1268 2842 4151 5075 7066 9202
0343 1477 2899 4229 5283 7072 9414
0415 1525 3224 4264 5388 7136 9554
0423 1653 3229 4276 5399 7284 9599
0562 1958 3249 4332 5542 7371 9670
0589 2027 3274 4398 5587 7488 9774
0592 2145 3444 4623 5633 7633 9852
0623 2167 3448 4638 5661 8154 9950
0718 2239 3474 4733 5952 8224 9991
0757 2267 3643 4806 6646 8304
0936 2402 3697 4812 6790 8527
1051 2561 3797 4904 6793 8655
1103 2724 3823 4937 7002 8737
1119 2745 3831 4968 7017 8760

DAY - VAIRAM SERIES Dr No:11
1st Prize Rs.50000/- 459267
2nd Prize Rs.7000/- 38161
3rd Prize Rs.3500/-
16337 38059 44163 52721 53241
59810 67023 69532 75457 97970
4th Prize Rs.200/-
0064 0121 0801 1038 1743 2732 4565
4686 6284 7828
5th Prize Rs.100/-
0255 1778 1955 4575 6644 7251 7385
7455 7559 8610
6th Prize Rs.50/-
0055 1278 3075 4117 6000 7401 8879
0062 1356 3408 4312 6002 7451 8966
0450 1477 3552 4352 6006 7477 8994
0672 1489 3596 4478 6042 7505 9101
0706 1546 3606 4599 6170 7609 9124
0838 2055 3702 4881 6448 7619 9142
0860 2119 3705 5036 6623 7913 9243
0875 2137 3791 5233 6717 8140 9315
0888 2159 3796 5360 6798 8389 9929
0911 2196 3810 5390 6828 8550 9933
1115 2385 3835 5535 6830 8614
1123 2422 3946 5561 6870 8732
1134 2588 4040 5680 6958 8781
1137 2756 4048 5887 7043 8869
1163 2943 4092 5962 7116 8870

## NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:12/09/22

DAY - NALLANERAM SERIES Dr No:152
1st Prize Rs.50000/- 227155
2nd Prize Rs.7000/- 62766
3rd Prize Rs.3500/-
28248 31919 33675 34921 35890
46777 55305 74801 75355 79787
4th Prize Rs.200/-
1108 2814 4607 4853 5019 5912 6194
8107 8408 9508
5th Prize Rs.100/-
0327 0328 0746 1987 2187 3003 3457
6693 8864 9580
6th Prize Rs.50/-
0053 1868 2635 3994 5597 6977 8828
0124 1946 2663 4087 5755 6991 8954
0510 2025 2791 4095 5772 7001 9054
0582 2026 2818 4318 5801 7218 9194
0677 2227 2955 4409 6046 7246 9216
0678 2268 3001 4470 6133 7333 9291
0764 2336 3023 4663 6189 7408 9421
1005 2392 3036 4717 6279 7630 9533
1021 2406 3241 4860 6332 7821 9673
1126 2444 3558 4977 6354 7823 9760
1265 2453 3647 5232 6403 7968
1517 2483 3766 5257 6565 8297
1538 2502 3915 5390 6670 8353
1554 2564 3958 5498 6691 8378
1863 2584 3975 5565 6844 8553

DAY - MANI SERIES Dr No:11
1st Prize Rs.50000/- 198473
2nd Prize Rs.7000/- 90923
3rd Prize Rs.3500/-
03631 05128 32813 44875 65564
79366 79502 79807 87390 98117
4th Prize Rs.200/-
2893 3547 4205 4244 5386 5605 7011
7196 8125 8346
5th Prize Rs.100/-
0544 1912 3336 4195 4290 5963 6321
7455 9644 9956
6th Prize Rs.50/-
0006 1521 2902 4605 6013 6857 8897
0190 1547 2944 4623 6039 6890 8942
0252 1686 3052 4664 6077 7064 9001
0296 1857 3085 4743 6094 7261 9074
0303 1891 3301 4751 6132 7290 9103
0344 1956 3403 4836 6169 7398 9188
0549 1972 3440 5020 6239 7816 9194
0677 2031 3680 5105 6253 8009 9508
0715 2105 3983 5135 6357 8270 9561
0750 2120 4022 5176 6374 8320 9692
1026 2347 4338 5312 6657 8459
1300 2508 4464 5529 6679 8527
1359 2686 4471 5586 6685 8640
1421 2730 4476 5607 6828 8707
1473 2850 4534 5754 6837 8712

## KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:12/09/22

DAY - KUMARAN SERIES Dr No:152
1st Prize Rs.50000/- 934245
2nd Prize Rs.7000/- 25124
3rd Prize Rs.3500/-
05734 14743 22317 25561 34208
46398 51572 72146 78971 94762
4th Prize Rs.200/-
1664 2098 2230 3303 3461 3683 5386
5979 9041 9683
5th Prize Rs.100/-
0514 0887 2233 4407 5787 7005 7978
8018 8202 8625
6th Prize Rs.50/-
0143 1904 3583 5234 6697 8055 9253
0166 1925 3587 5261 6772 8207 9295
0235 1991 3856 5373 6816 8259 9299
0475 2084 4292 5454 6913 8305 9338
0504 2357 4452 5455 7026 8352 9435
0526 2676 4455 5581 7032 8381 9475
0985 2715 4580 5629 7139 8509 9610
1050 2972 4622 5914 7328 8715 9641
1067 3179 4651 5947 7355 8868 9746
1140 3239 4809 6154 7420 8890 9938
1252 3378 4848 6171 7698 8898
1260 3422 4890 6248 7751 9038
1642 3425 5087 6379 7854 9172
1690 3532 5164 6480 8008 9175
1893 3553 5215 6496 8044 9181

DAY - VISHNU SERIES Dr No:152
1st Prize Rs.50000/- 737226
2nd Prize Rs.7000/- 48965
3rd Prize Rs.3500/-
09893 23591 35346 37783 40493
50076 75744 76474 89809 92343
4th Prize Rs.200/-
2026 2114 2539 2725 3182 5232 5323
7163 7183 7715
5th Prize Rs.100/-
1590 3191 3335 4423 4661 4887 7274
7445 8732 8927
6th Prize Rs.50/-
0098 2251 3397 4431 6149 7298 8510
0117 2417 3414 4525 6175 7430 8523
0255 2563 3415 4657 6290 7442 8684
0355 2616 3575 4726 6334 7516 8788
0910 2649 3625 4730 6336 7658 8863
1041 2652 3637 4861 6491 7745 8998
1182 2677 3648 5393 6635 7893 9061
1282 2693 3735 5435 6736 7950 9078
1300 2743 3759 5523 6755 7962 9769
1689 2823 3780 5885 6769 7974 9817
1833 2913 3792 5957 6779 8031
1840 2989 3861 6017 6952 8074
2004 3023 4060 6064 6960 8113
2066 3094 4135 6098 7187 8238
2244 3323 4317 6121 7198 8347

## SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:12/09/22

DAY - SWARNALAXMI SERIES Dr No:152
1st Prize Rs.50000/- 347968
2nd Prize Rs.7000/- 71826
3rd Prize Rs.3500/-
14176 25243 36300 47603 58583
69464 71636 82698 93415 93940
4th Prize Rs.200/-
0350 0411 1416 2307 4632 5013 5285
8623 9113 9181
5th Prize Rs.100/-
0021 0631 1941 3023 3327 4214 7220
8351 9680 9937
6th Prize Rs.50/-
0014 1474 2472 3451 5103 6433 8359
0030 1493 2623 3462 5214 6620 8758
0117 1514 2674 3561 5279 6649 8819
0168 1712 2821 3715 5424 6704 8899
0349 1769 2849 3868 5692 6787 8976
0599 1887 2868 3907 5714 7180 9038
0605 1934 2911 4070 5722 7354 9114
0650 1971 3014 4123 5948 7462 9369
0929 1999 3066 4126 5974 7667 9617
1136 2090 3134 4275 6037 7748 9734
1159 2096 3163 4298 6067 7813
1168 2163 3251 4400 6224 7961
1201 2213 3271 4609 6345 8021
1259 2229 3308 4953 6399 8284
1299 2255 3386 5068 6405 8349

DAY - LION SERIES Dr No:11
1st Prize Rs.50000/- 479680
2nd Prize Rs.7000/- 68758
3rd Prize Rs.3500/-
13741 24527 35174 46258 57217
57795 68146 79418 81616 92378
4th Prize Rs.200/-
0252 0707 0735 3978 4203 5158 5667
7609 9030 9350
5th Prize Rs.100/-
2164 2914 5147 6447 7634 8890 9493
9622 9824 9880
6th Prize Rs.50/-
0095 1424 3349 4644 5984 7477 8726
0189 1787 3421 4791 5996 7523 8792
0237 1814 3486 4894 6030 7667 8859
0292 1930 3497 4964 6059 7718 8866
0345 1937 3665 5092 6333 7766 8873
0604 2183 3758 5117 6625 7805 9305
0622 2223 3876 5123 6915 7854 9578
0632 2590 3923 5230 7102 7925 9866
0762 2651 3945 5239 7124 8035 9968
0806 2767 3970 5338 7189 8156 9988
0924 2775 4192 5415 7194 8275
1118 3028 4459 5689 7295 8554
1132 3159 4469 5791 7325 8573
1287 3189 4579 5870 7327 8577
1386 3292 4602 5882 7467 8721

# ముఖ్యమంత్రి కెసిఆర్ రాజకీయ వేదికగా అసెంబ్లీ!

## మాకు మాట్లాడే అవకాశమే ఇవ్వలేదు

### బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు



**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** సిఎం కెసిఆర్ అసెంబ్లీ తన రాజకీయ వేదికగా మార్చుకున్నారని ఇది దురదృష్టమని దుబ్బాక ఎమ్మెల్యే రఘుందన్‌రావు ధ్వజమెత్తారు. పరోక్ష మిత్రులు కాంగ్రెస్, ప్రత్యక్ష మిత్రుడు ఎంఐఎం టిఆర్ఎస్ కూడ బలుక్కొని వాళ్లే అసెంబ్లీలో మాట్లాడారని.. తమకు మాట్లాడే అవకాశం ఇవ్వలేదని మండిపడ్డారు. ఈ మేరకు సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడారు. "కరెంట్ విషయంతో కేంద్రంపై మాట్లాడిన భట్టి విక్రమార్క.. రాష్ట్ర ప్రభుత్వ వ్యవహారంపై మాట్లాడలేదు. విద్యుత్ సంస్కరణ బిల్లు-2020ని ఈ యేడాది పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి సెలక్ట్ కమిటీకి పంపారు. ఇంకా పాస్‌కాని ఈ బిల్లు గురించి అసెంబ్లీలో చర్చించారు" అని రఘునందన్ ఎద్దేవా చేశారు. ప్రతిపక్షాలను గౌరవించడం మీ నుంచే ప్రారంభం కావాలని సిఎంను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. రేపు (నేడు) తమకు మాట్లాడే అవకాశం ఇస్తే మీరు లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం చెబుతామని స్పష్టం చేశారు. ఈ రెండురోజులు కేంద్ర ప్రభుత్వాన్ని లక్ష్యంగానే అసెంబ్లీ సమావేశాల ఎజెండా ఖరారు చేశారని" ఆరో పించారు. "జాతీయ పార్టీ పెట్టొద్దని ఎవరన్నారు? బిఆర్ఎస్ పెట్టుకోండి .. విఆర్ఎస్ తీసుకోండి లేదంటే ఫాంహౌంజ్‌కే పరిమితం కండి. మాకేం అభ్యం తరం లేదు. కర్ణాటక, మహారాష్ట్ర ప్రజలు తెలంగాణలో కలవాలని అడుగు తున్నారని సిఎం అంటున్నారు.. పాత సంస్థానంలోని ప్రాంతాలు తెలంగాణలో కలవాలని తీర్మానం చేయండి ఎవరొద్దన్నారు. మోటర్లకు మీటర్లు పెట్టాలని విద్యుత్ బిల్లులో ఎక్కడా లేదు" అని రఘునందన్ అన్నారు.

**అఖండ భారత్ కెసిఆర్ వైపు చూస్తున్నది:**

**టిఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి**

సిఎం కెసిఆర్ దేశరాజకీయాల్లో ఎప్పుడు అడుగు పెడతారని దేశమంతా ఎదురుచూస్తుందని టిఆర్ఎస్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి అన్నారు. సోమవారం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఆయన మాట్లాడుతూ అఖండ భారత్ కెసిఆర్ వైపు చూస్తుందని రావాలి గెలవాలి కెసిఆర్ అంటూ అన్ని రాష్ట్రాల ప్రజలు కోరుకుంటున్నారన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పంటల తెలంగాణను మంటల తెలంగాణగా చేయాలని చూస్తుందని చెప్పులు మోసే బండి సంజయ్ పాదయాత్రలో పసలేదన్నారు. పాదయాత్ర ఎందుకు చేస్తున్నారో చెప్పాలని తెలంగాణ రాష్ట్రం కోసం బండి సంజయ్ ప్రధాని చెప్పులు మోయాలన్నారు.

## కొనసాగుతున్న సింగరేణి సమ్మె

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** సింగరేణిలో కాంట్రాక్టు కార్మికుల సమ్మె కొనసాగుతోంది. తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాంట్రాక్టు కార్మికులు చేస్తున్న సమ్మె సోమవారంతో నాల్గవ రోజుకు చేరింది. సింగరేణిలోని అన్ని విభాగాల్లో సుమారు 25 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యలపై ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో నిరవధిక సమ్మెకు సిద్ధం అయిన నేపథ్యంలో లేబర్ అధికారుల వద్ద యాజమాన్యానికి, కార్మికులకు మధ్య చర్చలు జరిగాయి. జిఒ 60 ప్రకారం వేతనాల పెంపుదల, ఇతర సమస్యల పరిష్కారానికి తాము సిద్ధమని సింగరేణి యాజమాన్యం హామీ ఇవ్వడంతో సమ్మెను వాయిదా వేసుకున్నారు. అయితే హామీని సింగరేణి యాజమాన్యం ఇప్పటికీ అమలు చేయలేని కాంట్రాక్టు కార్మికుల జెజెసి ఈ నెల 9 నుండి నిరవధిక సమ్మెకు దిగారు.

## షుగర్ ఫ్యాక్టరీ లాకౌట్ ఎత్తేయాలంటూ రైతుల ఆందోళన

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** సంగారెడ్డి జిల్లాలోని గణపతి షుగర్ ఫ్యాక్టరీ లాకౌట్‌ను ఎత్తివేయాలని రైతులు ఆందోళన చెందుతున్నారు. నవంబర్ మధ్యలో క్రషింగ్ సీజన్ ప్రారంభం కానున్న దృష్ట్యా షుగర్ ఫ్యాక్టరీని ప్రారంభించాలనే డిమాండ్ తీవ్ర స్థాయికి చేరుకుంది. వేతన ఒప్పందాన్ని సవరించడంపై యాజమాన్యం, ఉద్యోగుల మధ్య వివాదం మొదలైంది. ఇది మార్చి 2021లో జరగాల్సి ఉంది. అయితే ఇందుకు షుగర్ ఫ్యాక్టరీ యాజమాన్యం నిరాకరించడంతో వివాదం తారా స్థాయికి చేరుకుంది. రోజుకు 5 వేల మెట్రిక్ టన్నుల క్రషింగ్ సామర్థ్యంతో ఈ కర్మాగారం 238 మందికి సాధారణ ఉపాధిని కల్పించింది. ఈ షుగర్ ఫ్యాక్టరీ పరిధిలో సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, రంగారెడ్డి జిల్లాల్లో 35 వేల ఎకరాల్లో చెరకు సాగవుతోంది. ఈ క్రషింగ్ సీజన్‌లో దాదాపు 3 లక్షల టన్నుల చెరుకు దిగుబడి అవుతుందని అంచనా. ఈ ఫ్యాక్టరీని తెరపించాలని రైతులు, కార్మికులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు.

## మా అభిప్రాయాలను ముసాయిదాలో పొందుపర్చాలి

### రూల్ కర్వ్స్‌పై కృష్ణా బోర్డుకు ప్రభుత్వం మరోసారి లేఖ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 12:** రూల్ కర్వ్ అంశంపై కృష్ణా నది యాజమాన్య బోర్డు(కెఆర్ఎంబీ)కు రాష్ట్ర ప్రభుత్వం మరోసారి లేఖ రాసింది. శ్రీశైలం, నాగార్జునసాగర్ జలాశయాల రూల్ కర్వ్ రూపకల్పనకు సంబంధించి తమ అభిప్రాయానలు కూడా ముసాయిదాలో పొందుపర్చాలని, అందుకు అనుగుణంగా సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం కెఆర్ఎంబీని సోమవారంనాడు మరోసారి కోరింది. ఈ మేరకు నీటిపారుదల శాఖ ఈఎన్సీ మురళీధర్.. కెఆర్ఎంబీ చైర్మన్‌కు లేఖ రాశారు. ప్రాజెక్టుల అనుమతులకు సం బంధించి తాము కోరిన సమాచారాన్ని, అనుమతుల వివరాలు కూడా ఇవ్వాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. శ్రీశైలం జలాశయం సహా పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ తదితర ఏపీలోని ప్రాజెక్టుల అనుమతులకు సంబంధించిన వివరాలను ఇవ్వాలని తాము కోరామని... ప్రత్యేకించి 1981 మార్చ్ 28న జరిగిన 16వ టిఏసీ సమావేశం ముందు ఉంచిన నోట్ కావాలని కోరినట్లు లేఖలో గుర్తు చేశారు.

# కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వాహనాల కోడ్ టిఎస్‌ను టిజిగా మారుస్తాం

● పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సంచలన ప్రకటన

**హైదరాబాద్, సెప్టెంబరు 12,ప్రభాతవార్త:** తెలంగాణలో ఉన్న వాహనాల కోడ్ టిఎస్‌ను తిరస్కరిస్తున్నామని, దాని టిజిగా మారుస్తున్నామని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సంచలన ప్రకటన చేశారు. సోమవారం గాంధీభవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీనియర్ నేతలు అంజన్‌కుమార్ యాదవ్, గీతారెడ్డి, మధుయాష్కి, షబ్బీర్ అలీ, మల్లు రవి, ప్రీతమ్‌లతో కలిసి మాట్లాడారు.

చరిత్రలో సెప్టెంబరు 17కు ఒక ప్రత్యేక స్థానం ఉంద న్నారు. సాయుధరైతాంగ పోరాటంలో కమ్యునిస్టులు, కాంగ్రెస్ నేతలు లక్ష లాది మంది ప్రాణాలు కోల్పోయారన్నారు. నిజాం పాలనలో మగ్గుతున్న ప్రజలకు స్వాతంత్ర్యం తీసుకుని వచ్చింది కాంగ్రెస్ అన్నారు. బిజెపి, టిఆర్ఎస్ అబద్దాల ఫ్యాక్టరీ చరిత్ర కనుమరుగు చేస్తుందన్నారు. పోరాటంలో వారు భాగస్వాములుగా ఉన్నట్లు చెప్పుకుంటున్నారన్నారు. సబ్బండ వర్గాల విజయాలకు బిజెపి, టిఆర్ఎస్ తమ ఖాతాలో వేసు కోవా లని చూస్తున్నాయని, చరిత్రకు వారసులం తాము అన్నారు. ఈ డిఎన్ఏ మాది అన్నారు.

విలీన వజ్రోత్స వాలు నిర్వహించే హక్కు కాంగ్రెస్‌కే ఉందన్నారు. ఆ తరువాత కమ్యునిస్టులదన్నారు. వాహనాల కోడ్ టిజిగా మారుస్తామని అన్నారు. తెలంగాణ త్యాగాలపై కెసిఆర్ కప్పిన మబ్బులను తొలగిస్తామన్నారు. వాస్తవ చరిత్ర ప్రజలను తెలిసేలా సమూల మార్పుల తీసుకొస్తామన్నారు. మునుగోడు ఉప ఎన్నికకు సంబంధించి మంగళవారం మునుగోడులో జరిగే సమావేశంలో నిర్ణయం తీసుకుంటామన్నారు. అక్టోబరు 24న భారత్‌జోడో యాత్ర తెలంగాణాలో వస్తుందన్నారు. రాహుల్ పాదయాత్రను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యచరణ చేస్తున్నామన్నారు. ప్రాణాలకు తెగించి దేశ సమైక్యతను కాపాడేందుకు రాహుల్ భారత్ జోడో యాత్ర అన్నారు.

# జ్ఞానవాపి కేసులో హిందూ మహిళల పిటిషన్ విచారణకు స్వీకరణ



## మసీదు కమిటీ అభ్యంతరాలను పక్కనపెట్టిన జిల్లా కోర్టు

## తదుపరి విచారణ 22కి వాయిదా

**వారణాసి, సెప్టెంబరు 12:** కాశీలోని జ్ఞానవాపి మసీదులో నెలకొన్న హిందూ దేవుళ్ల విగ్రహాలకు రోజూ పూజలు నిర్వహించుకునేందుకు అనుమతివ్వాలని దాఖలయిన పిటిషన్‌ను వారణాసి జిల్లా కోర్టు విచారణకు స్వీకరించింది. ముస్లిం పెద్దల తరపున దాఖలయిన పిటిషన్‌ను తిరస్కరిస్తూ కోర్టు ఐదుగురు హిందూ మహిళలు దాఖలు చేసిన అభ్యర్థన పిటిషన్‌ను పరిగణనలోనికి తీసుకుని హిందూ దేవుళ్ల విగ్రహాలకు యేడాది పొడవునా ప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించాలన్న పిటిషన్‌ను విచారణకు స్వీకరించింది. అంతే కాకుండా సిఆర్‌పిసి రూల్, ఏడు, 11 కింద అంజుమన్ ఇంతజామియా మసీదు కమిటీ దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఐదుగురు హిందూ మహిళలు దాఖలు చేసిన పిటిషన్‌ను పరిగణనలోనికి తీసుకోవద్దని కోరుతూ దాఖలుచేసిన పిటిషన్ నిర్వహించవీలుకాదని కోర్టు న్యాయమూర్తి వెల్లడించారు. యేడాది పొడవునా జ్ఞానవాపి మసీదులో గుర్తించిన హిందూ దేవుళ్ల విగ్రహాలకు పూజలు నిర్వహించుకునేందుకు అనుమతించాలని చేసిన అభ్యర్థన విచారణార్హమైనదేనని కోర్టు అభిప్రాయపడింది. హిందూ మహిళల తరపున వాదించిన న్యాయవాది కోర్టు తీర్పు వివరాలను వెల్లడిస్తూ వారణాసి జిల్లా జడ్జి ఎకె విశ్వేష్ జ్ఞానవాపి మసీదు, శృంగార్‌గౌరి కేసు విచారించదగినదేనని చెప్పారన్నారు. కాశీవిశ్వనాథ్ మందిరానికి పక్కనే ఉన్న జ్ఞానవాపి మసీదులో ఉన్న హిందూ దేవుళ్లను నిత్యం ప్రార్థనలు, పూజలు నిర్వహించుకునే పిటిషన్ చారణను స్వీకరించిన తర్వాత ఈ కేసును ఈనెల 22వ తేదీకి వాయిదా వేసింది. హిందూ సంస్థలకు చెందిన ఐదుగురు మహిళలు ఈ హిందూ దేవతలను నిత్యం పూజించేందుకు అనుమతించాలని కోరుతూ పిటిషన్లు వేసిన సంగతి తెలిసిందే. అయితే మసీదుకు సంబంధించి అంజుమన్ ఒతెజామియా మసీదు కమిటీ ఇందుకు అభ్యంతరాలు తెలిపింది. జ్ఞానవాపి మసీదు వక్ఫ్ ఆస్తి అని ఈ అభ్యర్థన ఎంతమాత్రం ఆచరణీయం కాదని పిటిషన్ దాఖలు చేసింది. హిందువుల తరపున వాదించిన మదన్‌మోహన్ యాదవ్ మాట్లాడుతూ హిందూ దేవాలయాన్ని కూలగొట్టి మసీదును నిర్మించారని వాదనల్లో వినిపించారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లా కోర్టు ఈ పిటిషన్‌ను విచారించింది. అంతకుముందు దిగువస్థాయి కోర్టు జ్ఞానవాపి కాంప్లెక్స్‌లో హిందూ దేవతల విగ్రహాలు గుర్తించిన ప్రాంతాన్ని విడియోగ్రఫీ చేసి సర్వే చేయాలని ఆదేశించింది. గత మే నెల 16వ తేదీనే సర్వే పనులు పూర్తి చేసారు. అదే నెల 19వ తేదీ కోర్టుకు అందచేసారు. దిగువ కోర్టులో హిందూ మహిళలు జ్ఞానవాపి మసీదులో ఒక శివలింగాన్ని గుర్తించామని, విడియో సర్వేలో కూడా ఈ శివలింగాన్ని చూపించినట్లు తెలిపారు. జ్ఞానవాపి మసీదు, శృంగార్‌గౌరి కాంప్లెక్స్‌లో ఈ శివలింగానికి నిత్యప్రార్థనలు చేసుకునేందుకు అనుమతించాలనే వారు కోరుతున్నారు. అయితే ముస్లింలవైపు నుంచి హిందువుల వాదనలకు తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం అయ్యాయి.

# నేడు ఉపాధ్యాయుల చలో అసెంబ్లీ

## బదలీలు, పదోన్నతులతోపాటు ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి

## అక్రమ అరెస్టులను ఖండిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు షెడ్యూల్ జారీ చేయాలని డిమాండ్ చేస్తూ నేడు ఉపాధ్యాయులు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. బదలలీలు, పదోన్నతులపాటు ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమ స్యలను పరిష్క రించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యా య సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పీసీ) నేడు చలో అసెంబ్లీ కార్య క్రమానికి పిలుపునిచ్చింది. ఉపాధ్యాయుల బదలీలు, పదోన్నతులకు వెంటనే షెడ్యూల్ జారీ చేయాలన్నారు. జీవో నంబర్ 317 మూలంగా నష్టపోయిన ఉపాధ్యాయు లకు న్యాయం చేయా లని.. 13 జిల్లాల స్పౌజ్ టీచర్ల సమస్యలను పరిష్కరించాలని యూఎస్‌పీసీ స్టీరింగ్ కమిటీ డిమాండ్ చేసింది. పాఠశాలల్లో విద్యా వాలంటీర్లను, పారిశుద్య కార్మికులను నియమించాలన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వం ఉదా సీనంగా వ్యవహరిస్తోందని.. ఈ పరిస్థితుల్లో సమస్యల పరిష్కారం కోసం చలో అసెంబ్లీ కార్యక్రమానిన నిర్వహిస్తున్నట్టు స్టీరింగ్ కమిటీ నాయకులు తెలిపారు.

**చలో అసెంబ్లీకి రాకుండా ముందస్తు అరెస్టులు**

మంగళవారం ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ(యూఎస్‌పీసీ) అధ్వర్యంలో ఛలో అసెంబ్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చిన నేపథ్యంలో సోమవారం నుంచే ఉపాధ్యాయ సంఘాల నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేస్తున్నారని యూఎస్‌పీసీ నాయకులు తెలిపారు. యూఎస్‌పీసీ నాయకులపై బైండోవర్‌ల పేరుతో ముందస్తుగా అరెస్టు చేయడం ప్రభుత్వం తమ వైఫల్యాలను దాచిపెట్టే ప్రయత్నంలో భాగమేనని నాయకులు విమర్శిం చారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ఇప్పటికే ముందస్తు అరెస్టులను చేస్తున్నారని తెలిపారు. వనపర్తి, నారాయణపేట, సిద్దిపేట, నల్గొండ జిల్లాల్లో నాయకుల అరెస్టులు, ప్రశ్నిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులపై ప్రభుత్వ అణచివేతకు నిదర్శనమని యూఎస్‌పీసీ నాయకులు విమర్శించారు.

**చలో అసెంబ్లీకి సంపూర్ణ మద్దతు: ఎమ్మెల్సీ నర్సిరెడ్డి**

రాష్ట్రంలోని ప్రభుత్వ, స్థానిక సంస్థల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని మంగళవారం యూఎస్‌పీసీ తలపెట్టిన చలో అసెంబ్లీ కార్యక్రమానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలిపారు. ఉపాధ్యాయులకు బదలీలు, పదోన్నతుల కోసం వెంటనే షెడ్యూల్ జారీ చేయాలని.. 317 జీవో మూలంగా నష్టపోయిన ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరిస్తూ.. 13 జిల్లాల్లో స్పౌజ్‌ల అప్పీళ్లను పరిష్కరించి వారికి న్యాయం చేయాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి డిమాండ్ చేశారు.

# పిఎం కిసాన్‌లో 56 లక్షల మంది అనర్హులు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రైతులకు వ్యవసాయ పెట్టుబడుల నిమిత్తం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకంలో దాదాపు 56 లక్షల మందికిపైగా అనర్హులు ఉన్నట్లు కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అంచనా వేస్తోంది. ఇందులో ఒక్క ఉత్తరప్రదేశ్‌లోనే 21 లక్షల మంది అబ్దిదారులు అనర్హులు ఉన్నట్లు తేలింది. ఉత్తరప్రదేశ్‌లో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం అమలుపై విచారణ చేయగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఈ పథకం కింద ప్రభుత్వ ఉద్యోగులు, ఎమ్మెల్యేలు తదితర ప్రజా ప్రతినిధులు, ఆదాయపు పన్ను చెల్లించేవారు, భార్యాభర్తలు తదితరులు పెట్టుబడి ఆర్థిక సాయాన్ని పొందినట్లు ఇందులో తేలింది. ఈ పథకం కింద ఇప్పటి వరకూ అనర్హులకు చెల్లించిన మొత్తాన్ని వీలైనంత త్వరితగతిన వారి నుండి రికవరీ చేసేందుకు చర్యలు చేపట్టారు. కాగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ యోజన నిధి పథకం కింద పెట్టుబడి సాయంలో మార్పులు చోటు చేసుకున్నాయి. నిబంధనల ప్రకారం భార్యాభర్తలిరువురికీ సాగు భూమి ఉన్నా వీరిలో ఏ ఒక్కరికే పీఎం కిసాన్ పథకాన్ని వర్తింప చేయనుంది. అంతేకాకుండా వీరిరువురూ ఆదాయపు పన్ను చెల్లిస్తుంటే ఇద్దరికీ పిఎం కిసాన్ సమ్మాన్ నిధి కింద సాగు పెట్టుబడి సాయంనకు అనర్హత కలిగి ఉంటారని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. అదేవిధంగా నియమ నిబంధనల ప్రకారం ఒక రైతు తన వ్యవసాయ భూమిని పంటలను పండించేందుకు వినియోగించకుండా ఇతర పనులకు ఉపయోగించినట్లయితే అతను ఈ పథకానికి అనర్హుడు అవుతారు. ఎవరైనా వ్యవసాయ భూమి యజమాని ప్రభుత్వ ఉద్యోగి, రిటైర్డ్, సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, మంత్రులు ఈ పథకానికి అనర్హులుగా కేంద్రం స్పష్టం చేసింది. అంతేకాకుండా డాక్టర్లు, ఇంజనీర్లు, లాయర్లు, చార్టర్డ్ అకౌంటెంట్లు లేదా వారి కుటుంబ సభ్యులు కూడా అనర్హుల జాబితాలోకి వస్తారు. ఆదాయం పన్ను చెల్లించేవారు కూడా ఈ పథకం కింద లబ్దిపొందడానికి అనర్హులు అవుతారు. ఇటువంటి వారు పిఎం కిసాన్ పెట్టుబడి సాయాన్ని పొందుతున్నట్లు తెలిస్తే ఇంత వరకూ తీసుకున్న మొత్తం సొమ్మును తిరిగి కేంద్ర ప్రభుత్వం వసూలు చేయనుంది.



# విఆర్ఎల అరెస్టు

## మంత్రుల క్వార్టర్స్ వద్ద ఉద్రిక్తత

**హైదరాబాద్, సెప్టెంబరు, 12, ప్రభాతవార్త :** రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా పే స్కేల్ ఇవ్వాలన్న డిమాండ్‌తో విఆర్ఏలు చేస్తున్న నిరసనలు తీవ్రరూపం దాలుస్తున్నాయి. 50 రోజులుగా విధులు బహిష్కరించి నిరసన తెలుపుతున్నప్పటికీ ప్రభుత్వం ఏమాత్రం స్పందించకపోవడంతో వీఆర్ఏలు సోమవారం మినిస్టర్స్ క్వార్టర్స్ ముట్టడికి పిలుపునిచ్చారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా వీఆర్ఏలను ఎక్కడికక్కడే ముందస్తుగా అరెస్టు చేసి ఆయా పోలీస్ స్టేషన్లకు తరలించారు. వరంగల్, హన్మకొండ, జనగామ, మహబూ బాబాద్, ములుగు, జయశంకర్ భూపాలపల్లి, నల్లగొండ, కరీంనగర్ తదితర జిల్లాల నుంచి హైదరాబాద్ బయల్దేరిన వీఆర్ఏలను మధ్యలోనే అడ్డుకుని అరెస్టు చేశారు. కాగా, తమ న్యాయపరమైన డిమాండ్లు నెరవేర్చాలని వీఆర్ఏలు సోమవారం బంజారాహిల్స్‌లోని మినిస్టర్స్ క్వార్టర్స్ వద్ద ఆందోళనకు దిగారు. ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా పే స్కేల్ ఇవ్వాలనీ, అర్హులైన వీఆర్ఏల కుటుంబంలో ఒకరికి వారసత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్లకార్డులు పట్టుకుని పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు వారిని అరెస్టు చేసేందుకు ప్రయత్నించడంతో మినిస్టర్స్ క్వార్టర్స్ వద్ద తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. వీఆర్ఏలు మంత్రుల వాహనాలకు అడ్డు రాకుండా అడ్డుకుని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు, వీఆర్ఏలకు మధ్య తోపులాట జరిగింది. ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలుపేందుకు ప్రయత్నించిన తమను పోలీసులు అరెస్టు చేయడం ఎంత వరకు సమంజసమని వీఆర్ఏలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, వీఆర్ఏల న్యాయపరమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. ఇదే అసెంబ్లీ వేదికగా రెండేళ్ల క్రితం వీఆర్ఏలకు రెగ్యులర్ పే స్కేల్ ఇస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. భట్టి విజ్ఞప్తిపై స్పందించిన సీఎం కేసీఆర్ వీఆర్ఏల సమస్యలను సాధ్యమైనంత త్వరగా ప్రభుత్వం పరిష్కరిస్తుందని హామీ ఇచ్చారు.

## రజత్‌కుమార్ విషయంలో డిఒపిటి వైఖరిపై ఢిల్లీ హైకోర్టు సీరియస్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 12:** తెలంగాణ ఐఏఎస్ అధికారి రజత్‌కుమార్‌పై అవినీతి ఆరోపణల విషయంలో డీవోపీటీ వైఖరిపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. రజత్‌కుమార్ కుమార్తె వివాహానికి సంబంధించిన బిల్లులను కొందరు ప్రైవేటు కాంట్రాక్టర్లు చెల్లించారంటూ గతంలో ఆరోపణలు వచ్చాయి. రజత్‌కుమార్‌పై వచ్చిన ఆరోపణలపై చర్యలు తీసుకోవాలంటూ డివోపీటికి తెలంగాణకు చెందిన గవినోళ్ల శ్రీనివాస్ ఫిర్యాదు చేశారు. రజత్‌కుమార్‌పై వచ్చిన ఫిర్యాదుపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర చీఫ్ సెక్రటరీని డీవోపీటీ కోరింది. డీవోపీటీ నేరుగా చర్యలు తీసుకోకుండా తన ఫిర్యాదును రాష్ట్రానికి పంపడంపై ఢిల్లీ హైకోర్టును ఆయన ఆశ్రయించారు. న్యాయమూర్తి యశ్వంత్ వర్మ ధర్మాసనం విచారణ నిర్వహించింది. ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా ఉన్న రజత్‌కుమార్‌పై ప్రధాన కార్యదర్శి ఎలా చర్యలు తీసుకుంటారని ఢిల్లీ హైకోర్టు ప్రశ్నించింది. డీవోపీటీకి నోటీసులు జారీ చేసి రెండు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 30కి వాయిదా వేసింది.

## ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలు పరిష్కరించాలి: ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ డబ్బుతో నడిచే అన్నిరకాల పాఠశాలల్లో సమస్యలు ఉన్నాయని వాటిని ప్రభుత్వం వెంటనే పరి ష్కరించాలని ఎమ్మెల్సీ నర్సిరెడ్డి కోరారు. ఈ మేరకు సోమవారం శాసన మండలి మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ "పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల అనేక రోజులుగా విజ్ఞాపన పత్రాలు అందజేస్తున్నాయని గత్యంతరం లేక 13న (నేడు) చలో అసెంబ్లీ కార్యక్రమానికి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ పిలుపునిచ్చిందన్నారు. సిఎం కెసిఆర్, విద్యాశాఖ మంత్రి వెంటనే జోక్యం చేసుకుని స్పందించాలని కోరారు. పాఠశాలల్లో గ్రామ పంచాయతీ ద్వారా, మున్సిపాలిటీల ద్వారా శుభ్ర పరిచే కార్యక్రమం జరగడం లేదని సర్వీస్ పర్సన్‌ను ప్రతిపాఠశాలలో వెంటనే నియమించాలన్నారు. అలాగే పాఠశాలల్లో సబ్జెక్ట్ టీచర్ల కొరత హెడ్‌మాస్టర్ల కొరత ఉందని ముఖ్యంగా నల్గొండలో 200 మంది టీచర్లు ఖమ్మంలో 150 మంది ములుగు జిల్లాలో 150 మంది టీచర్లు, భద్రాద్రి కొత్తగూడెంలో 90, వరంగల్‌లో 60, భూపాల్‌పల్లిలో 402, మహబూబ్‌బాద్‌లో 82మంది టీచర్లు తక్షణమే అవసరం ఉందన్నారు. అలాగే 2000 హెడ్మాస్టర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని నర్సిరెడ్డి డిమాండ్ చేశారు.

## బంజారాభవన్ ప్రారంభానికి ముందే గిరిజన రిజర్వేషన్లు ప్రకటించాలి

### మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్

**హైదరాబాద్, సెప్టెంబరు 12,ప్రభాతవార్త:** బంజారాభవన్ ఓపెనింగ్ లోపు గిరిజన రిజర్వేషన్లు ప్రకటించాలని లేనిపక్షంలో ట్రైబల్ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో తాము తీవ్రంగా ఉద్యమిస్తామని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ హెచ్చరించారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులను ,విద్యార్థులను లాఠీలతో ఇరి కించి కొట్టిన ఎమ్మెల్యే దానం నాగేందర్, హైదరాబాద్‌లో అడుగు పెట్టనివ్వమని అన్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లు బంజారాభవన్‌కు ఎలా భాధ్యులుగా వ్యవహరిస్తారన్నారు. అలాగే మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌కు చిత్త శుద్ధి ఉంటే సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం పెట్టించాలని సవాలు విసరారు. రేపు అంబేడ్కర్ విగ్రహం వద్ద అర్ధనగ్నం ప్రదర్శన చేస్తామని అసెంబ్లీలో ఎస్టీ రిజర్వేషన్ల ప్రకటన చేయకపోతే బంజారా భవన ప్రారం భాన్ని అడ్డుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో లంబాడీ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక సభ్యుడు తేజావత్ శేషరావు తదితరులు పాల్గొన్నారు.

## వరి చేలల్లో అంతర పంటగా చేపల పెంపకం

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** వరి చేలల్లో అంతర పంటగా చేపలను పెంచే దిశగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. చెరువుల్లో చేపలు పెంచినట్లుగా తెలంగాణలోని వరి చేలల్లో కూడా పెంచేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. రాష్ట్రంలో ప్రాజెక్టుల నిర్మాణం నేపథ్యంలో వరి సాగుకు సాగు నీటి కొరత లేకుండా పోయింది. దీన్ని దృష్టిలో ఉంచుకుని సన్న, చిన్నకారు రైతులతో వరి చేలల్లో చేపలను సాగు చేయిస్తే వారికి అదనపు ఆదాయం సమకూరుతుందనే ఉద్ధేశ్యంతో వ్యవసాయ శాఖ అందుకు ఏర్పాట్లు చేస్తోంది. అంతేకాకుండా వరి చేలల్లో చేపలను పెంచడం ద్వారా రసాయనిక ఎరువుల వినియోగం కూడా తగ్గుతుండడంతో తద్వారా భూసారంతోపాటు, ధాన్యం ఉత్పత్తి పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని ఏయే ప్రాంతాలు వరితోపాటు, చేపల పెంపకానికి అనువుగా ఉంటాయనే దానిపై వ్యవసాయ శాఖ దృష్టిసారించింది.



**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త :** నిరుద్యోగ సమస్యలు పరిష్కరించాలన్న డిమాండ్‌తో టీజేఎస్ విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో చలో అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమవారం ఉదయం నుంచే వివిధ జిల్లాల నుంచి భారీ సంఖ్యలో తరలి వచ్చిన యువజన, విద్యార్థి జన సమితి నాయకులు అసెంబ్లీ ప్రధాన గేటు

# అసెంబ్లీ ముట్టడికి టిజెఎస్‌వి యత్నం

## ప్రధానద్వారం వద్ద అరెస్టు చేసిన పోలీసులు

ముందు ముట్టడికి ప్రయత్నించారు. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేసి పలు పోలీస్ స్టేషన్లకు తరలించారు. ఈ సందర్భంగా అరెస్టు అయి నాంపల్లి పోలీస్ స్టేషన్‌లో ఉన్న యువజన సమితి రాష్ట్ర అధ్యక్షుడు సలీం పాష, విద్యార్థి జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బాబూ మహాజన్, విద్యార్థి జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగ, విద్యార్థి సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆరోపించారు. సీఎం కేసీఆర్ తెలంగాణ ధనిక రాష్ట్రమని చెప్పుకుంటున్నారనీ, అదే నిజమైతే పెండింగ్‌లో ఉన్న రూ. 3500 కోట్లను ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నించారు. ప్రైవేటు కళాశాలలు ఫీజు రీయింబర్స్‌మెంట్ రాకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వసూలు చేస్తున్నారనీ, దీంతో పేద విద్యార్థులు ఆత్మహత్యల బాట పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సాంఘిక సంక్షేమ, గురుకుల హాస్టళ్లలో అనేక సమస్యలు పేరుకుపోయాయనీ, పరిశుభ్రత, పౌష్టికాహారం లేమితో విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారని పేర్కొన్నారు. 2018 సాధారణ ఎన్నికల్లో ఇచ్చిన మేరకు నిరుద్యోగ భృతి హామీని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాలలో వీటి పరిష్కారం కోసం వెంటనే ప్రకటన చేయాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. కాగా, నిరుద్యోగ సమస్యల పరిష్కారం కోరుతూ అసెంబ్లీ ముట్టడికి ప్రయత్నిం చిన టీజేఎస్ విద్యార్థి, యువజన విభాగం నేతలు, కార్యకర్తల అరెస్టును టీజేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గంగాపురం వెంకటరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తే అరెస్టు చేయడం ప్రభుత్వం చేతగానితనానికి నిదర్శనమని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

వార్త

జ్ఞానాన్ని మించిన మహా శక్తి ప్రపంచంలో మరొకటి లేదు.

-హాబ్స్

# వదలని వానలు


అతి వృష్టి లేకుంటే అనావృష్టి అన్నట్లుగా ఉంది వాతావరణ పరిస్థితి. రైతు పచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగ బట్టి పిచ్చిపట్టి పంతం పూని ప్రకృతి దెబ్బ మీద దెబ్బ కొడుతున్నట్లుగా ఉంది. లేకపోతే ఏమిటి, జూన్‌లో ఆరంభమైన వర్షాలు విడవకుండా కురుస్తున్నాయి. వ్యవసాయ పనులు చేసుకోవడానికి కూడా తెరిపి ఇవ్వడం లేదు. అటో ఇటో సాగు చేసిన పంటలు నీటిపాలవుతున్నాయి. గతంలో వర్షాలు కావాలని పూజలు, యజ్ఞాలు చేసే ప్రజలు ఇపుడు వర్షాలు వద్దని చేసే పరిస్థితులు దాపురించాయి. ఈ వర్షాలకు ఇప్పటికే కోట్లాది రూపాయలు పంటలు దెబ్బ తిన్నాయి. ఎన్నో చోట్ల చెరువులకు, కుంటలకు, కాలువలకు గండ్లు పడి భూములపై ఇసుకమేటవేసింది. రైతులకు దిక్కు తోచడం లేదు. కలియుగం అంటే ఇదే కాబోలు. మనుషులతో పాటు కాలం కూడా మారిపోతోందని అనిపిస్తుంది. రుతువులు, వాటినిబట్టి కాలాలు, అందుకు అనుగుణంగా సాగు చేయాల్సి పంటలను దృష్టిలో పెట్టుకుని రైతులు విధి విధానాలను రూపొందించుకుంటారు. ప్రభుత్వాలు రూపొందిస్తున్న వ్యవసాయ ప్రణాళికలు కూడా వాటికి తగినట్లుగానే తయారు చేసేవే. రైతులు తమ తమ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని ఏఏ పంటలు ఎప్పుడెప్పుడు వేయాలో కూడా ప్రణాళికలను వేసుకుంటారు. ఒక రకంగా చెప్పాలంటే రైతుల జీవన విధానం రుతుపవనాలపైన ఆధారపడి ఉంటుంది. ఇంకా సుడుగుండాలు, వాయుగుండాలు ఏర్పడడం కొత్త కాదు. వాటివల్ల భారీ వర్షాలు కురవడం, అవి మొత్తం వ్యవసాయ రంగాన్ని అతలాకుతలం చేయడం రైతులకు అనుభవమే. ఇదంతా సాధారణంగా సెప్టెంబరు, అక్టోబరు, నవంబరు నెలల్లో జరుగుతాయి. కానీ ఈ సారి పరిస్థితి అలా లేదు. కొన్ని ప్రాంతాల్లో కుంభవృష్టి కురుస్తున్నది. వాతావరణశాఖ అధికారుల అంచనాలకు కూడా అందడం లేదు. భారీ వర్షాలని చెప్తున్నారే తప్ప ఏ ప్రాంతంలో ఎప్పుడు కురుస్తుందో చెప్పలేని పరిస్థితి. గత నాలుగయిదు రోజులుగా కురుస్తున్న కుంభవృష్టి వర్షాల వల్ల తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాలు అతలాకుతలం అవుతున్నాయి. గత దశాబ్దంలో ఎన్నడూ లేని విధంగా సెప్టెంబరు నెలలో అత్యధిక వర్షపాతం నమోదైంది. శనివారం ఉదయం నుండి ఆదివారం ఉదయం వరకు ఇరవై నాలుగు గంటల్లో భద్రాద్రి జిల్లా ఆళ్లపల్లిలో అత్యధికంగా 35 సెంటీమీటర్లకు పైగా కుంభవృష్టి నమోదైంది. వాయుగుండాలు ఏర్పడడం వల్ల కొన్ని ప్రాంతాల్లో అప్పటికప్పుడు కారుమేఘాలు ఏర్పడి కుంభవృష్టి వర్షాలు కురుస్తున్నట్టు వాతావరణ శాఖ అభిప్రాయపడుతున్నది. భారీ వర్షాలతో అనేక ప్రాంతాల్లో వాగులు పొంగిపొర్లుతున్నాయి. ఎన్నోగ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. తాజాగా గోదావరిమట్టం మళ్లీ పెరుగుతున్నట్లు వార్తలు అందుతున్నాయి. శ్రీరాంసాగర్‌కు క్రమేపీ వరద పెరుగుతున్నది. శనివారం డెబ్బై వేలకు పైగా క్యూసెక్కులు రాగా సోమవారం ఉదయం నాటికి దాదాపు రెండు లక్షల క్యూసెక్కులకు చేరుకున్నట్లు అధికార వర్గాలు చెపుతున్నాయి. ఇక గోదావరి పరీవాహక ప్రాంతంలోని సింగూరు, నిజాంసాగర్, శ్రీరాంసాగర్, మధ్యమానేరు, దిగువమానేరు, కడెంతో పాటు చిన్నచిన్న వనరులన్నీ పూర్తి స్థాయి నీటిమట్టంతో కళకళలాడుతున్నాయి. మరొకపక్క కృష్ణా పరీవాహక ప్రాంతంలో ఆల్మట్టి, నారాయణపూర్,జూరాల, తుంగభద్ర, శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతల తదితర ప్రాజెక్టులన్నీ దాదాపు పూర్తిగా నిండిపోయాయి. కృష్ణాబేసిన్ నుంచి దాదాపు రెండు లక్షల నలభై వేల క్యూసెక్కులకు పైగా నీరు వృధాగా సముద్రం పాలవుతున్నది. ఈ పరిస్థితుల్లో వర్షాలు మరో రెండు, మూడు రోజుల పాటు కురిసే అవకాశం వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా అన్నదాతల మరణాలు ఆగే పరిస్థితులు కనిపించడం లేదు. రైతుల ఆత్మహత్యలకు కారణమేమిటి అన్నదొక రాజకీయ వివాదంగా మారుతున్నది. ప్రభుత్వ పెద్దలు ఎవరికి తోచిన కారణాలు వారు చెప్పి ఇందులో తమ బాధ్యత లేదని తప్పించుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారు. పెట్టుబడులు విపరీతంగాపెరిగిపోయాయి. ఇన్ని కష్టనష్టాలకోర్చి పంటలు పండించినా గిట్టుబాటు ధరలు రాకపోవడంతో రైతులు కుంగిపోతున్నారు. రుణమాఫీ ప్రకటించినాకొందరు బ్యాంకర్ల చేతివాటంతో అది బుక్ అడ్జెస్ట్‌మెంటుగానే మారిపోయింది. వ్యవసాయ సంక్షోభానికి మూలకారణాల గురించి సమగ్ర అధ్యయనం జరిగినా, ఎన్నో నివేదికలు అందినా పట్టించుకున్నదాఖలాలు లేవు. గత ఇరవై ముప్పై ఏళ్లుగా వ్యవసాయ రంగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని చెప్పవచ్చు. పొరుగునున్న చైనా, తైవాన్, జపాన్, కొరియా వంటి దేశాలు వ్యవసాయ రంగంలో నూతన పరిశోధనల ద్వారా పంటల దిగుబడి పెంచడమే కాక వ్యవసాయాన్ని లాభసాటి వ్యాపకంగా మార్చుకుంటే భారత్‌లో మాత్రం వ్యవసాయ పరిశోధనాలయాలను మూలకు పెట్టి మూడు దశాబ్దాల నాటి పాత వంగడాలతోనే కాలం గడుపుతున్నాం. కొత్త వంగడాలు లేవు. నీటి యాజమాన్య పద్ధతులు ఆధునీకరణ లేదు. ఎరువులు, పురుగుమందులు వాడకంలో మెళకువలు కనిపెట్టడం లేదు. మార్కెటింగ్ వ్యవస్థ నవీకరణ లేదు. అవసరం మేరకు గోడౌన్లు లేవు. శీతలీకరణ గిడ్డంగులు లేవు. ఏ సమయంలో ఏ పంటకు గిట్టుబాటు ధర వస్తుందోముందుగా చెప్పే యంత్రాంగం లేదు. వీటన్నిటి ఫలితంగా వ్యవసాయం రోజురోజుకు సంక్షోభంలో కూరుకుపోతున్నది. ఒక పక్క ప్రకృతి వైపరీత్యాలు, మరొక పక్క పాలకుల అసమర్థత, నిర్లక్ష్యంతో పాటు మరికొందరు అధికారుల అవినీతితో రైతులు కుంగిపోతున్నారు. పెట్టుబడి పెరిగి రాబడి తగ్గి అప్పులపాలవుతున్నారు. ప్రకృతి సహకరించక ఒక ఏడాది నష్టపోయినా వ్యవసాయం లాభసాటిగా వుంటే తట్టుకోగలరు.

ప్రకృతిని అనుసరించడం వల్లకాక, ప్రకృతితో పోరాడటం వల్లనే మానవుడు ఈనాటి స్థితికి రాగలిగాడు.



స్వామి వివేకానంద

దేశం అభివృద్ధి చెందడం అంటే అద్దాలమేడలు, రంగులగోడలు నిర్మించడం కాదు. పౌరుని నైతికాభివృద్ధే నిజమైన దేశాభివృద్ధి



గాంధీజీ

# ప్రజావాక్కు



## భారీ వర్షాలతో అతలాకుతలం

ఇటీవల రెండు తెలుగురాష్ట్రాలు అతివర్షాలతో అతలాకులం అవుతున్నాయి. మొన్న బెంగళూరు నగరం భారీ వర్షాలకు నగరంలో అనేకప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రజలు నిత్యావసర వస్తువులను కొనుగోలు చేసుకునేందుకు కూడా ఇబ్బందులు పడ్డారు. ఐటీకాలనీలు మొత్తం వారం రోజులు నీటిలోనే వుండిపోవాల్సి దుస్థితి ఏర్పడింది. తరచుగా అల్పపీడనం వల్ల అతివర్షాలతో చేతికి వచ్చిన పంటలు నీటమునిగిపోయాయి. దీంతో ధరలు ఆకాశం అంటుతున్నాయి. కూరగాయల ధరలు కూడా పెరిగిపోయాయి. వర్షాలు ఆగిపోయిన తర్వాత నిల్వ నీటివల్ల అంటురోగాలు ప్రబలే అవకాశం ఉంది. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండడం మంచిది.

- వాణి, హైదరాబాద్

## ప్లాస్టిక్ వాడకంతో ముప్పు

ప్రభుత్వాలు ఎన్ని హెచ్చరికలు చేస్తున్నా ప్లాస్టిక్ వాడకాన్నిమాత్రం తగ్గించడంలేదు. దీనివల్ల ప్రకృతి తలకిందులుగా మారిపోతున్నది. అధికవర్షాలు, అధికఎండలు, అధిక చలితో భూమి తన సహజత్వాన్ని కోల్పో తున్నది. ప్లాస్టిక్ వాడకం పెరగడం వల్ల భూమిలో ఆ వ్యర్థాలు కొన్ని వందల సంవత్సరాలైనా కరిగిపోకుండా అలాగే వుండపోవడంతో భూమి వేడి అధికం అవుతున్నది. అంతేకాదు వర్షాకాలంలోను, వేసవిలో అల్పపీడనాలు అధికంఅయి, విపరీతమైన వర్షాలు కురుస్తున్నాయి. ప్లాస్టిక్ వాడకాన్ని ఇలాగే వాడుతూపోతే స్వచ్ఛమైన ఆక్సిజన్ కూడా కరువైపోతుంది. రానున్న తరాల వారికి స్వచ్ఛమైన గాలి లభించదు. కాబట్టి ప్రజలంతా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి.

- పి. శామ్యూల్, ఫిలిపైన్స్

## పెరుగుతున్న నిరుద్యోగం

యువత నిరుద్యోగంతో సతమతమవుతున్నది. డిగ్రీలు పూర్తిచేసి, ఐదారు సంవత్సరాలు గడుస్తున్నా తగిన ఉపాధిని పొందలేకపోతున్నారు. డబ్బున్నవారు విదేశాలకు ఉన్నత విద్యకోసం తరలిపోతుంటే, మధ్యతరగతి, పేదలు మాత్రం విదేశాలకు వెళ్లలేక, ఉన్నఊర్లో ఉద్యోగాలు దొరకక ఇబ్బందులు పడుతున్నారు. తెలుగురాష్ట్రాల ప్రభుత్వాలు ఉపాధికి తగిన మార్గాలను కల్పించాలి. యువతకు వారి అర్హతలను బట్టి ఉద్యోగాలను భర్తీ చేయాలి. ఇందుకు తగిన నోటిఫికేషన్లను ఆలస్యం చేయకుండా విడుదల చేసి, ఆయాపోస్టులు సంవత్సరాలుగా ఖాళీగా ఉన్నవాటిని వెంటనే భర్తీచేయాలి.

- ప్రతిభ, సికిందరాబాద్

## రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. ప్రత్యేకంగా వీకెండ్ రోజుల్లో ఈ ప్రమాదాలు అధికంగా ఉంటున్నాయి. నగరాల్లో అయితే మరీ ఎక్కువగా జరుగుతున్నాయి. అర్ధరాత్రివేళ్లలో పబ్బులు, ఆయామద్యం షాపుల్లో తాగి, మత్తులో వాహనాలు నడపడం వల్ల సగం ప్రమాదాలకు కారణంగా ఉంటున్నారు. డ్రైవింగ్‌లో నిర్లక్ష్యం, వేగంతో అమాయక ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయి. కుటుంబాలు అనాథల్లా మారిపోతున్నాయి. ట్రాఫిక్ పోలీసులు ఎన్ని జాగ్రత్తలు పాటిస్తున్నా, ప్రమాదాలను మాత్రం అరికట్టలేకపోతున్నారు. ప్రజల్లో మార్పు రానంతవరకు ఈ ప్రమాదాలు అదుపు కాలేవు. వేగం కన్నా ప్రాణం మిన్న అని ప్రతిఒక్కరు డ్రైవింగ్ సమయంలో జాగ్రత్తలు తీసుకుంటే రెండువైపుల కుటుంబాలకు క్షేమకరం ఉంటుంది.

- శోభారాణి, చెంగిచెర్ల, హైదరాబాద్

## ప్రత్యామ్నాయం లేకనే!

మూడు దశాబ్దాలపాటు పశ్చిమబెంగాల్‌ను ఏకఛ్ఛత్రాధిపత్యంగా పాలించిన కమ్యూనిస్టు పార్టీని చిత్తుగా ఓడించి అధికారంలోకి రాగలిగింది తృణామూల్ కాంగ్రెస్. అది కూడా ఒకసారి కాదు రెండుసార్లు కాదు ముచ్చటగా మూడుసార్లు. వివిధ రాష్ట్రాలలో ఉన్న ప్రాంతాయపార్టీలు కూడా శాసనసభ ఎన్నికలలో ఘనవిజయం సాధిస్తూ అధికారంలోకి వస్తున్నాయి. డి.ఎమ్.కె, వైఎస్ఆర్‌సిపి, తెలుగుదేశం, టిఆర్ఎస్, ఆమ్‌అద్మీపార్టీ ఇవికాక మరికొన్నిరాష్ట్రాలలో కూడా ప్రాంత్రీయ పార్టీలు ఏకపక్ష విజయాలు సాధిస్తున్నాయి. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బిజెపి దిమ్మ తిరిగి మైండ్ బ్లాక్ అయ్యేలా చేస్తున్నాయి. గుజరాత్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాలను దశాబ్దాలపాటు కాంగ్రెస్ పాలించింది. ఇప్పుడు బిజెపి పాలిస్తోంది. ఈ రాష్ట్రాలలో మరో ప్రత్యామ్నాయం లేదు. అందువల్లనే జాతీయపార్టీలు గెలుస్తున్నాయి.

-ఎం. శ్రీనివాస్, హైదరాబాద్

## ఆన్‌లైన్ మోసాలతో జాగ్రత్త

ఇటీవలకాలంలో ఆన్‌లైన్‌మోసాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అకౌంట్లలో ఉన్న డబ్బు ఎప్పుడు ఎవరు మాయం చేస్తారో తెలియని అయోమయస్థితిలో డిపాజిట్‌దారులు ఆందోళనలతో ఉంటున్నారు. డబ్బు డ్రా చేద్దామని ఏటిఎంలకు వెళ్తే అక్కడ కేటుగాళ్లు మాటువేసి, పాస్‌వర్డులను తెలుసుకుని, మన కష్టార్జితాన్ని గంటల వ్యవధిలో తమ అకౌంట్లలో జమచేసుకుంటున్నారు. అనుమతి లభించింది,

- ప్రసాద్, నిడదవోలు

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# పేదలవి ఉచితాలు- కుబేరులవి ప్రోత్సాహకాలా!

*జర్మనీ, జపాన్, ఇంగ్లాండ్, ఇటలీ తదితర దేశాల్లో కార్పొరేట్లపై 30-40శాతం పన్నులు వసూలు చేస్తున్నారు. ఆహార ఇతర సంక్షేమ సబ్సిడీలు పెద్ద ఎత్తున ఇస్తున్నారు. కానీ మన ప్రభుత్వం 2019న ఒక జీ.వో ద్వారా కార్పొరేట్లు చెల్లించే 30శాతం పన్నును 22శాతానికి తగ్గించారు. ఇంకా తగ్గిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు విజయ్ మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు 13 రంగాల్లో మోసాలు చేసి లక్షల కోట్లు ఎగనామం పెట్టారు. మన పాలకులు ఇలా వివక్ష ద్వంద్వ విధానాలను కొనసాగిస్తూ ఉచితాల పేరుతో అభాగ్యులైన పేదల నోట్లో మట్టి కొట్టడానికి సిద్ధపడ్డారు. ఆ సంపదలో ప్రజలకు హక్కు లేదా? అనే అంశాన్ని ఎందుకు చర్చలో పరిగణలోకి తీసుకోవాలి.*



మేకిరి దామోదర్

అవకాశవాద ఓటు బ్యాంకు రాజకీయాలలో అన్ని పార్టీలు ఆరితేరినాయి. 77శాతం మన దేశ సంపద ఒక్క శాతం కుబేరుల దగ్గర ఉండడం దుర్మార్గం. ఉచితాలు అభాగ్యులకు, అర్హులకు సముచితం. మరోవైపు బడా కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రాయితీలు ఇవ్వడం అనుచితం. ఉచితాల వలలో పడి బడా కార్పొరేట్ శక్తులకు ఇచ్చే అనుచితాలను ప్రశ్నించకుంటే? ఉచితాల పేరుతో సంక్షేమ పథకాలను రద్దుచేసే పెద్ద కుట్రకు తెరలేపినారు. నేడు ఉచిత పథకాల మీద పెద్ద ఎత్తున చర్చ జరుగుతుంది. ఉచితాల పేరుతో ఆర్థిక వ్యవస్థ విధ్వంసం అనే శీర్షికలతో కార్పొరేట్ మీడియా గగ్గోలు పెడుతుంది. ప్రజల మధ్య అసమానతలను రూపుమాపడానికి ప్రభుత్వాలు పాటుపడాలని 308(2) రాజ్యాంగ అధికరణ నిర్దేశిస్తుంది. అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వ చేయూత అత్యంత కీలకమనేది నిర్వివాదాంశం. దశాబ్దాల కాలంలో ఆర్థిక అసమానతలు పెరిగాయి. కోవిడ్ కాలంలో సాధారణ ప్రజలందరూ ఉపాధి కోల్పోయి ఆకలితో అలమటిస్తున్నారు. అదే సమయంలో సంపన్నులు ఆదాయం మాత్రం మరింత రెట్టింపు కాబడ్డాయని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. ఉచితాలు, తాయిలాలు, సంక్షేమ పథకాల మధ్య వ్యత్యాసాన్ని విస్మరించడం అమానవీయం. నేడు జరుగుతున్నచర్చంతా ప్రధానంగా పేదల సంక్షేమం కోసం ఇచ్చే పథకాలను ఉచితాలని, కార్పొరేట్, వ్యాపార రంగానికి ఇచ్చే పథకాలను రాయితీలు, ప్రోత్సాహకాల నేలా చర్చకు తెరలేపడంతోనే వివక్ష కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ఉచిత పథకాలైన, ప్రోత్సాహకాలైన ప్రజల సంపదే ఇది. ముమ్మాటికి కాదనలేని నిజం. మన కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు అభివృద్ధి పేరుతో బడా కార్పొరేట్, వ్యాపార, పారిశ్రామిక రంగాలకు ఇస్తున్న పన్ను రాయితీలు భూములు, మౌలిక సదుపాయాలు, కరెంటు రుణాలు, నీరు లాంటి సౌకర్యాలు ప్రోత్సాహకాలు రాయితీలు ఉచితంగా భావించడం లేదు. అంతేకాకుండా మరోవైపు ఎంతో మంది పారిశ్రామిక రుణాల పేరుతో అప్పులు తీసుకొని బ్యాంకులను మోసం చేసి తప్పుడు పద్ధతుల్లో ఆర్థిక రంగాన్ని వ్యవస్థలను లక్ష కోట్లు ధనాన్ని చెల్లించకుండా విదేశాలకు వెళ్లిన వారి గురించి చేర్చలేదు. జర్మనీ, జపాన్, ఇంగ్లాండ్, ఇటలీ తదితర దేశాల్లో కార్పొరేట్లపై 30-40శాతం పన్నులు వసూలు చేస్తున్నారు. ఆహార ఇతర సంక్షేమ సబ్సిడీలు పెద్ద ఎత్తున ఇస్తున్నారు. కానీ మన ప్రభుత్వం 2019న ఒక జీ.వో ద్వారా కార్పొరేట్లు చెల్లించే 30శాతం పన్నును 22శాతానికి తగ్గించారు. ఇంకా తగ్గిస్తామని హామీ ఇచ్చారు. మరోవైపు విజయ్ మాల్యా, నీరవ్ మోడీ లాంటి వారు 13 రంగాల్లో మోసాలు చేసి లక్షల కోట్లు ఎగనామం పెట్టారు. మన పాలకులు ఇలా వివక్ష ద్వంద్వ విధానాలను కొనసాగిస్తూ ఉచితాల పేరుతో అభాగ్యుల పేదల నోట్లో మటి కొట్టడానికి సిద్ధపడ్డారు. ఆ సంపదలో ప్రజలకు హక్కు లేదా? అనే అంశాన్ని ఎందుకు చర్చలో పరిగణలోకి తీసుకోవాలి. మన రాజకీయ నాయకులు దేశ ప్రజల నుంచి ఓట్లు, కార్పొరేటర్ శక్తుల నుండి పార్టీలకు ధనం పొందుతూ ఒకరి నుంచి ఒకరిని కాపాడుతామనే అద్భుతమైన హామీ కల్పించడంలో ఆరితీరినారు. ఎన్నికల సమయంలో



అధికారాన్ని హస్తగతం చేసుకోవడానికి అవకాశావాద ఓటు బ్యాంకు మేనిఫెస్టోలను, వాగ్దానాలను, ఆర్థిక వ్యవస్థతో సంబంధం లేకుండా వివిధ పథకాలను ప్రకటిస్తున్నారు. గెలుపు కోసం నగదు, మద్యం, బహుమతులుగా ఇవ్వడం లాంటి స్వార్థపూరిత విధానాలపై చర్చ జరగాలి. అధికారం చేపట్టాక పాలకులు ప్రాధాన్యతలు మారి పోతున్నాయి. ఎన్నికల హామీలను అమలు చేయని మేనిఫెస్టోలను ప్రజలు అడిగే హక్కు లేదా మేధావులు మీడియా ఆర్థిక నిపుణులు రాజకీయ విశ్లేషకులు ఎందుకు ప్రభుత్వాలని నిలదీయడం లేదు. ఓటు వేసిన ప్రజలకు ప్రశ్నించే హక్కు లేదా? ప్రతిసారి ఎన్నికల్లో ధన ప్రవాహం, మద్యం మూకదాడులు చూస్తున్నాం. ఎన్నికల సంఘం లక్షల కోట్ల ధనాన్ని ఆ వేలపట్టుకు ఉంటుంది. ఎక్కడి దా ధనం? వీటిపై చర్చ జరగడం లేదు. పై చర్చలు చైతన్యం, అవగాహనలు కల్పించకుండా ఉచితాల పేరుతో అభాగ్యులకు, పేదలకు, అర్హులకు అందాల్సిన సంక్షేమ పథకాలను రద్దు చేయడం మంచిది కాదు. స్వాతంత్ర్యం వచ్చి 75 యేళ్ల వజ్రోత్సవాలు జరుపుకున్న వేళ గత ప్రభుత్వాలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏ మేరకు అమలు చేసినవి శ్వేతపత్రం విడుదల చేయాలని రాజకీయ పార్టీల నాయకులు "ఎర్ర గురిగింజ నీతినే కూడా బలుక్కుని" అవలంబిస్తున్నారు. ప్రజాధనాన్ని కాపాడాల్సి పాలకులు అవినీతికి, బంధుప్రీతికి స్వార్థంతో కార్పొరేట్ శక్తులు తోడుదొంగలా వ్యవహరిస్తూ ప్రభుత్వసంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ వర్గాలకు అమ్మకానికి పెట్టడం కోసమేనా వీరిని ఎన్నుకున్నది. ఎన్నికల ముందు ఇదే చెప్పారా? నల్లధనం తెస్తామన్నారు. పేదోడి ఖాతాలో వేస్తున్న డబ్బు రాలేదు. జిఎస్‌టి రూపంలో ప్రజల వద్ద పన్ను సెస్సు రూపాలలో దోచుకుంటుంది కాదనగలరా? అనే చర్చ జరగాలి. బడా కార్పొరేట్ వ్యాపార వర్గాలు, పాలకుల వద్ద ప్రజల సంపద కేంద్రీకృతమైంది. ఆ సంపద ప్రజలకు పంచాలి. దీనిపై చర్చ జరగాలి. నేటి పాలకులు సరికొత్తగా ఉచిత పథకాల గురించి చర్చ జరగాలని ఇవి ఎన్నికల దృష్టిలో పెట్టుకొని ఓటు బ్యాంకు విధానాలని వీటి వలన ఆర్థిక వ్యవస్థ తీవ్రమైన ప్రభావం భారం పడుతుందని అనడం హాస్యాస్పదంగా ఉంది. వీటి నివారణకు కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘం, ఆర్థికసంఘం, నీతి ఆయోగ్, లా కమిషన్, రిజర్వ్ బ్యాంకు, రాజకీయ పార్టీలు, ఇతర సభ్యులుగా కమిటీలో ఉండాలని నిర్ణయించినారు. ఈ కమిటీ గానీ, ఉచితాలపై చర్చలు తెరలేపిన వర్గాలుగా గానీ, పైన చర్చించిన అంశాలతో పాటు విస్తృత చర్చ జరిపి ప్రజాధనాన్ని కొద్దిమంది చేతిలోకి కాకుండా దేశ సంపద సమంగా పంచబడేలా విస్తృతస్థాయిలో అధికారాలు గల ఓ స్వయం ప్రతిపత్తి గల సంస్థనో, చట్టమో ఏర్పరచుకొని ఇన్నాళ్ల దోపిడిని అరికట్టాలి. ఆర్థిక, రాజకీయ సామాజిక సమానతను సాధించబడాలి. ప్రజల స్వేచ్ఛ పరిరక్షించబడాలి. నిజంగా చిత్తశుద్ధి ఉంటే సమిష్టిగా అన్ని రాజకీయ పార్టీలు ముందుకు వచ్చి కార్యరూపం దాల్చాలి. నేటి రాజకీయ పార్టీలు, నాయకులకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే రాబోయే ఎన్నికల్లో బకా కార్పొరేట్ వ్యాపార వర్గములకు ఎలాంటి రాయతీలు, ప్రోత్సాహకాలు ఉచిత ఓటు బ్యాంకు పథకాల వల వేయకుండా, దేశ, రాష్ట్ర ఆర్థికస్థితిని పరిగణలోకి తీసుకొని ఎన్నికల మేనిఫెస్టో వాగ్దానాలతో ఎన్నికలలో నిలబడాలి. కొంతమంది రాజకీయ నాయకులకు కార్పొరేట్, వ్యాపార వర్గాలకు, కుబేరులకు దేశ సంపదను దోచిపెట్టే విధానాలకు అడ్డుకట్ట వేయాలి. వెంటనే సంస్కరణలతో గత లోపభూయిష్ట విధానాలకు దిద్దుబాటు చర్యలకు పూనుకోవాలి. •

# చమురు నిల్వలను సద్వినియోగం చేసుకోవాలి

జన్నాభట్ల నరసింహప్రసాద్

నేటి ఆధునిక ప్రపంచంలో చమురు మరియు చమురు పదార్థాల వినియోగానికి ఎంతో ప్రాధాన్యత ఉన్నది. అభివృద్ధి చెందుతున్న దేశాలు పెద్ద మొత్తాలలో విదేశీ మారక ద్రవ్యాన్ని చెల్లించి చమురును దిగుమతి చేసుకుంటున్నారు. ఎగుమతుల కన్నా దిగుమతుల కరెన్సీ విలువలు దారుణంగా దిగజారిపోతున్నాయి. ఈ విధమైన పరిణామాలకు మన భారతదేశం కూడా మినహాయింపు కాదు. రెండు దశాబ్దాల వరకు గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయదారులు తమ పొలం పనులను పశువులు, సాంప్రదాయ పనిముట్లతో సాగుచేస్తూ ఆహార ఉత్పత్తులను పండించేవారు. జనాభా పెరుగుదల దృష్ట్యా ఆహార అవసరాలను తీర్చటానికి సాంకేతిక పరిజ్ఞానంతో వ్యవసాయం చేయటానికి తగిన సౌకర్యాలు, పద్ధతులు ప్రవేశపెట్టడం జరిగింది. వాటిలో భాగంగా ట్రాక్టర్, నీటి మోటారు పంపుసెట్లు, ఆధునిక యంత్రాలు ఉపయోగించి పంట దిగుబడిని జనాభా నిష్పత్తికి సరిపడా సాధించడం జరిగింది. దీనిమూలంగా డీజిల్, పెట్రోల్, విద్యుచ్ఛక్తి వినియోగానికి గిరాకీ బాగా పెరిగింది. మనదేశంలో అవసరాలకు తగ్గ చమురు నిల్వలు లేవు కనుక విదేశాల నుండి తప్పనిసరిగా దిగుమతి చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉంది. దేశ ప్రజలకు ఆహారం, వైద్య, విద్య అవసరాలు కల్పించే విషయంలో సాంకేతిక పరిజ్ఞానంతో యంత్రాలు ఉపయోగించి తగు విధమైన సహాయ సహకారాలు చేయడం ప్రభుత్వం ప్రథమ కర్తవ్యం. ప్రస్తుతం సమాజంలో చమురుతో నడిచే వాహనాల వినియోగం



బాగా పెరిగింది. గతంలో ఇంటికి ఒక స్కూటర్‌గాని మోపెడ్‌లాంటి రవాణా వాహనాలు ఉన్నస్థానంలో ఇప్పుడు ఒక్కొక్క ఇంట్లో రెండు లేక మూడు వాహనాలు ఉన్నాయి. చమురు నిల్వలను సమాజశ్రేయస్సుకు వస్తు ఉత్పత్తికి వినియోగించినంత వరకు అభిలాషించవలసినదే. కాని కొంతమంది ధనికులు, రాజకీయ పార్టీలు తమ ఆడంబరాలకు, ఆర్భాటాలకు విచ్చలవిడిగా చమురు నిల్వలను ఖర్చు చేస్తున్నారు. వివాహాలకు, బరాత్‌లకు, సభలు సమావేశాలకు, ధర్నాలకు బహిరంగ సభలకు బైక్ ర్యాలీలకు వందల లీటర్ల పెట్రోల్, డీజిల్, విద్యుచ్ఛక్తిని దుర్వినియోగం చేస్తున్నారు. వందల సంఖ్యలో లారీలను బస్సులను ఉపయోగిస్తూ తమ అభిమానులను మద్దతుదారులను తమ విందులకు వినోదాలకు, కార్యక్రమాలకు తరలిస్తు తమ గొప్పను దర్పాన్ని తెలియజేస్తున్నారు. ఒక వ్యక్తి ఒక రాజకీయ పార్టీలో చేరుతున్నా, లేక ఒక వ్యక్తి అవినీతి ఆరోపణలను ఎదుర్కొని జైలుకు వెళుతున్నా లేక బెయిల్‌పై విడుదలై జైలు నుంచి బయటకు వస్తున్నా వందల కొద్ది వాహనాలతో అభిమానులను తరలించి ర్యాలీగా వెళ్లి మద్దతు తెలుపుతున్నారు. ఇలాంటి చర్యల వల్ల వేల లీటర్ల చమురు నిల్వలు వృధా అవుతున్నాయి. ప్రభుత్వాలు కూడా తమ కార్యక్రమాలను అట్టహాసంగా కాకుండా తగు మాత్రంగా నిర్వహించుకోవాలి. కనుక సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో తమవంతు కర్తవ్యంగా ఇంధనాన్ని పొదుపు చేస్తూ దేశ ప్రగతికి పునరంకితులు కావాలని ఆశిద్దాం. •

# అంతుపట్టని అమెరికా ఆంతర్యం

కనుమ ఎల్లారెడ్డి

పాకిస్థాన్ నైరుతి ఆసియాలో అరేబియా సముద్ర తీరంలో ఉంది. పాక్ 1947 పూర్వ భారత్‌లో భాగం. 1947, ఆగస్టులో బ్రిటిష్ ప్రభుత్వం నుండి విడివడి స్వాతంత్ర్యం పొందింది. అప్పుడు జరిగిన అనేక రాజకీయ సంఘటనల వలన ఒక్క రోజు తేడాతో ఆగస్టు 14పాక్, 15న భారతదేశం స్వాతంత్ర దేశాలుగా ఆవిర్భవించాయి. పాక్‌లో ఎక్కువగా తివాచీలు లభ్యమవుతాయి. దీనికి తోడు బియ్యం, పత్తి, తోళ్ళు ప్రధాన ఎగుమతులు, ఇక దిగుమతులలో పెట్రోలియం, నూనెలు, యంత్రాలు, ఆహార పదార్థాలు మొదలయినవి. ఇది పాక్ చరిత్ర టూకీగా, పాకిస్థాన్‌కు అమెరికాకు ఎప్పటినుంచో స్నేహ సంబంధాలు ఉన్నాయి. అమెరికా భారత్ కంటే పాకిస్థాన్‌కే ఎక్కువ సహాయం చేసింది, చేస్తోంది కూడా. సంబంధాలు బెడిసినా, భారత్‌లోని ప్రభుత్వాలు రష్యాకు దగ్గరైనాయి. రష్యాకు మనకు స్నేహం ఎవ్వరూ కాదనలేని నిజం. భారతదేశం స్వాతంత్ర్యం పొందినప్పటి నుంచి రష్యా, భారత్‌లు బలమైన, దృఢమైన మిత్రులు, ఇందిరాగాంధీ హయాంలో రష్యాతో మనకు ఇంకా ఎక్కువ సంబంధాలు బలపడ్డాయి. రష్యాతో దీర్ఘకాల స్నేహం కొనసాగుతుందని, రష్యాను భారత్ ఎప్పుడు విడనాడదని తమ అభిప్రాయం వెలిబుచ్చారు. తదనుగుణంగా ఆనాటి నుంచి నేటి వరకు కూడా రెండు దేశాల సంబంధాలు మెరుగుపడ్డాయి. అప్పట్లో భారత్‌కు, అమెరికా, పాక్‌తో సరైన సంబంధాలు పటిష్టమనాయి. పాక్ అనేక శిఖరాగ్ర సమావేశాలలో చర్చించవలసిన అంశాన్ని ప్రక్కన పెట్టి కాశ్మీర్ విషయం లేవనెత్తడం దానికి భారత్ గట్టిగా హెచ్చరించడం జరిగింది. కాశ్మీర్ మాదే అని పాక్ అగ్రదేశాల మద్దతు కోరినట్లైంది. దానికి భారత్ కాశ్మీర్ ఎప్పుడూ భారత్‌లో అంతర్భాగమేనని తేల్చి చెప్పింది. ఒక దశలో కాశ్మీర్ విషయంలో అమెరికా మధ్యర్తిత్వం వహిస్తానని చెప్పినా, అప్పటి పరిస్థితుల దృష్ట్యా భారత్ అంగీకరించలేదు.

కాశ్మీర్ విషయంలో మూడవ వ్యక్తి ప్రమేయం భారత్ ఎప్పటికి అంగీకరించదని తేటతెల్లం చేసింది. చర్చల ద్వారానే కాశ్మీర్ విషయాన్ని తేల్చుకుంటామని భారత్ అనేక పర్యాయాలు చెప్పింది. చెబుతూ వస్తోంది కూడా. ఉగ్రవాదాన్ని ఎగదోస్తు, ఉగ్రమూకలకు మద్దతు ఇస్తూ పాక్ అంతర్జాతీయంగా చెడ్డ పేరు మూటగట్టుకుంది. అందుకు నిదర్శనంగా ఉగ్రవాద నాయకుడు ఒసామా బిన్ లాడెన్ సహాయ, సహకారాలు పాక్‌కు ఉన్నాయనేది లోగుట్టె. పాక్‌కు ఉగ్రవాదుల అండ ఉందని తెలిసి కొన్ని దేశాలు ఉగ్రవాద దేశంగా కూడా ప్రకటించారు. కాశ్మీర్‌లో ఇప్పటికి చొరబాటు జరుగుతూనే ఉంది. రెండు దేశాల మధ్య కాల్పులు జరుగుతూనే ఉన్నాయి. భారతదేశం స్వాతంత్ర వేడుకల నాడు ఉగ్రవాదులు కుట్రలను బట్ట బయలు చేసి భారత్ తమ రక్షణ నిఘా వ్యవస్థ ఏపాటిదో పాక్‌కు తెలియపరచింది. పాక్ కుట్రలు అన్నీ కుదేలు కావడంతో మిన్నకుండి పోయింది. అందుకే పాక్, అమెరికాకు దగ్గర కావడానికి ప్రయత్నం మొదలు పెట్టింది. ముందు నుంచి కూడా పాక్, అగ్రదేశం అమెరికాతో సత్సంబంధాలు ఉన్నాయి.



మనకన్న పాకిస్థాన్‌కే అమెరికా ఎక్కువ సహాయం చేసింది. చేస్తూ వస్తోంది. ఇటీవల బైడెన్ ప్రభుత్వం ఎఫ్ 16 యుద్ధ విమానాలు అందించడానికి ఒప్పుకుంది. ట్రంప్ హయాంలో పాక్‌కు ఎటువంటి సహాయం అండలేదు. ట్రంప్ అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాద నివారణ చర్యలకు సహాయం అందించినా ఆ దిశలో పాక్ సరైన విధంగా స్పందించలేదు. అందుకే ట్రంప్ అన్ని రకాల సహాయ, సహకారాలు నిలిపి వేశాడు. పాక్ ఉగ్రవాద పోరులో సరైన లక్ష్యం సాధించలేదని ట్రంప్ వ్యాఖ్యానించడం ప్రశంసించదగ్గదే. ఉగ్రవాదం అరికట్టడానికే ట్రంప్ పాక్‌కు సహాయం చేసినా ఆ దిశలో పాక్ పూర్తిగా పనిచేయకపోవడం, ఉగ్రమూకలను ఏరివేయటంలో పాక్ విఫలమైందని ట్రంప్ పాక్‌కు సహాయం నిలిపివేశాడు. అప్పుడు భారత్‌కు ట్రంప్ దగ్గరైనారు. ట్రంప్ హయాంలో భారత్, అమెరికా సంబంధాలు బాగా బలోపేతం అయినవి కూడా. అందుకు నిమిత్తమే ట్రంప్ భారత్‌లో పర్యటించడం, భారత్‌తో కలిసి పని చేస్తాం అని ప్రకటించడం గమనార్హం. అయితే అమెరికాలో మారిన ప్రభుత్వాల వల్ల బైడెన్ ప్రభుత్వం ఇటీవలే పాక్‌కు అతిపెద్ద మిలటరీ సహాయం అందించడం దేనికొరకో అర్థం కావడం లేదు. ఇక్కడ అమెరికా ఆంతర్యం అంతుబట్టడం లేదు. భారత్ కూడా అమెరికా పాకిస్థాన్‌కు అందిస్తున్న మిలటరీ సహాయంపై ఏమి స్పందించలేదు. విశ్వంలో భారత్ శాంతి కోసం ఏ దేశముతోనైనా పని చేస్తుందని అందరికీ, అన్ని దేశాలకు తెలుసు. వాస్తవానికి బైడెన్ ప్రభుత్వం పాక్‌కు గట్టిగా హెచ్చరికలు కూడా చేసిందని భోగట్టాం. ఉగ్రవాద నివారణకు తమతో కలిసి రావాలనే పాక్‌కు భారీ మిలటరీ సహాయం అందించామని, అది నెరవేర్చకుంటే భవిష్యత్‌లో ఏ సహాయ, సహకారాలు పాక్‌కు లభించవని ఓ హెచ్చరిక కూడా జారీ చేసిందని విశ్లేషకుల అభిప్రాయం. ప్రస్తుతం బైడెన్, నరేంద్రమోడీ స్నేహం కంటే, ట్రంప్ మోడీల స్నేహం బలమైనది. తరచి చూస్తే బైడెన్ భారత్‌ను కూడా వదులుకోరు. ఎందుకంటే భారత్ ఒక లక్ష్యంకు కట్టుబడిన తర్వాత దానికోసం పోరాడుతుంది. సాధిస్తుంది అని బైడెన్‌కు తెలుసు. భారత్ కూడా ఇంతవరకు అమెరికా అధిపతులందరితో స్నేహాన్ని కోరుకుంది. ఒక ప్రక్క రష్యాతో సంబంధాలు కొనసాగిస్తూ, మరోపక్క అమెరికాతో సంబంధాలు మెరుగుపరచుకోవడం అంటే అది భారత్ విదేశాంగ లక్షణం అని చెప్పొచ్చు. ప్రస్తుతం రష్యా, ఉక్రెయిన్ యుద్ధ వాతావరణంలో అమెరికా, పాక్‌కు మిలటరీ సహాయం చేయడం అంతుబట్టకుండా ఉంది. అసలు అమెరికా ఆంతర్యం ఏమిటో అర్థం కాని విషయం. ఇక్కడ ఒక్కటే గ్రహించవచ్చు. అమెరికా, భారత్, పాకిస్థాన్ రెండింటిని సమదృష్టితో చూస్తున్నదేమో, ఆ దిశలో ప్రయత్నాలు సాగిస్తుందేమో! అమెరికా ఆంతర్యం ఏమిటో మరి. •

## ఒక్కరోజులో కరోనా కేసులు 5217, మృతులు 11
### దేశంలో మొత్తం బాధితులు 4,44,97,995

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు12:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 5217కేసులు నమోద య్యాయి.11మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,97,995కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,39,25,239మంది కోలుకోగా 44,591మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందు తున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,28,165కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.71 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,10,832కి చేరగా,79,56,324మంది వరకు కోలుకున్నారు.1,48,288మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,71,229కిచేరింది.అందులో 66,89,494మంది కోలుకు న్నారు.70,908మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,58,557కి చేరింది.అందులో 40,14,027మంది కోలుకున్నారు. 40,259 మందిమరణించారు.తమిళనాడులో కరోనాబాధితులసంఖ్య 35,73,667కి చేరింది. అందులో 35,30,763 మంది కోలుకున్నారు. 38,038మంది మరణించారు.

## ఎఐఎడిఎంకె కార్యాలయం జప్తు తీవ్రమైన చర్య
### తమిళనాడు మాజీ సిఎం పన్నీర్‌సెల్వం వినతిని తోసిపుచ్చిన సుప్రీం ధర్మాసనం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** మద్రాస్ హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఒ.పన్నీర్‌సెల్వం దాఖలు చేసిన విజ్ఞప్తిని తోసిపుచ్చినప్పటికీ ఎఐఎడి ఎంకె పార్టీ కార్యాలయాన్ని జప్తు చేయడమనేది ప్రజాస్వామ్య వ్యవస్థలో తీవ్రమైన చర్య అని సుప్రీంకోర్టు సోమవారం తెలిపింది. రెండు నెలల క్రితం హైకోర్టు తీసు కున్న నిర్ణయంతో మొత్తానికి శాంతి పునరుద్ధరణ జరిగిందని జస్టిస్ డి.వై.చంద్ర చూడ్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొన్నది. గత జూలై 11న పార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశం తర్వాత పార్టీ ప్రధాన కార్యాలయం బయట పన్నీర్‌సెల్వం, పళనిస్వామి అనుచరుల మధ్య ఘర్షణ వాతావరణం చోటుచేసుకున్నది. ఈ సమా వేశంలోనే పార్టీనుంచి పన్నీర్‌సెల్వంను బహిష్కరించిన విషయం తెలియడంతోనే ఇద్దరు నేతల అనుయాయులు గొడవకు దిగడంతో సమస్య మొదలైంది. ఈ గొడవ ముదిరి హింసకు దారితీయడంతో పార్టీ ప్రధాన కార్యాలయానికి దక్షిణ చెన్నై ఆర్డీవో తాళంవేసి సీల్‌వేసి జప్తు చేశారు. ఇదిలా ఉండగా.. ఇద్దరు నాయకుల విజ్ఞప్తులను హైకోర్టు పరిగణనలోకి తీసుకున్నప్పటికీ రెవెన్యూ విభాగం ఆర్డర్‌ను పక్కనపెట్టి పార్టీ కార్యాలయాన్ని పళనిస్వామికి స్వాధీనం చేసింది. దాంతో మద్రాస్ హైకోర్టు తీర్పును వ్యతిరేకిస్తూ పన్నీర్‌సెల్వం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఓ రాజకీయ పార్టీని జప్తు చేయడమే తీవ్రమైన చర్య అని జస్టిస్ చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. ఆయా నేతల అనుచరులు పార్టీ కార్యాలయం బయట గొడవకు దిగితే అది శాంతిభద్రతలకు సం బంధించిన అంశమని, దాన్ని ఆసరాగా తీసుకుని పార్టీ కార్యాలయాన్ని జప్తు చేయ డమనేది ప్రజాస్వామ్యవ్యవస్థలో చాలా తీవ్రమైన చర్య అని కోర్టు వ్యాఖ్యానించింది.

## రాణి రాసిన రహస్య లేఖ..
### వెలుగు చూసేది 2085లోనే!



**సిడ్నీ, సెప్టెంబరు 12:** బ్రిటన్ మహారాణి ఎలిజబెత్ 2 అస్తమయంతో ఆమెకు సం బంధించిన పలు విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఆమెకు ఆస్ట్రేలియా తో ముడిపడిన ఓ ఆసక్తికరమైన విషయం ప్రపంచానికి తెలిసింది. ఇదంతా రాణి రాసి న లేఖ గురించే. ప్రస్తుతం ఆ లేఖను సిడ్నీ లో ఓ రహస్య ప్రాంతంలో భద్రపరిచారట. మరో 63 ఏళ్ల వరకు దానిని తెరిచే వీలు లేదట! ఆస్ట్రేలియా మీడియా వెల్లడించిన కథనం ప్రకారం 1986, నవంబర్‌లో ఎలిజబెత్2 ఆస్ట్రేలియాలోని సిడ్నీ ప్రజలను ఉద్దేశించి లేఖ రాశా రు. ప్రస్తుతం దానిని సిడ్నీలోని క్వీన్ విక్టోరియా భవనంలో ఓ రమస్య ప్రదేశంలో భద్రపరిచారు. అయితే అందులో ఏముందో ఆమె వ్యక్తిగత సిబ్బందితో సహా ఎవరికీ తెలియదు. మరో విషయం ఏమిటంటే 2085 వరకు దానిని తెరిచి, చదివేందుకు వీలు లేదు. 2085లో తగిన రోజు చూసుకుని ఈ లేఖను తెరవండి.సిడ్నీప్రజలకు నా సందేశాన్ని చేరవేయండి అని నాటి నగర మేయర్ ను ఉద్దేశించి రాణి సూచించినట్లు తెలుస్తున్నది. ఆ లేఖపై ఎలిజబెత్ ఆర్ అనే సంతకం కూడా ఉంది. ఇదిలా ఉంటే తమ దేశాధినేత ఎలిజబెత్ 2 మృతి పట్ల ఆస్ట్రేలియా సంతాపం తెలియచేసింది. 16 సార్లు తమ దేశంలో పర్యటించినట్లు వెల్లడించింది. ఇక దేశాధినేతగా రాణిని కొనసాగించాలా వద్దా? అనే దానిపై 1999లో ఆ దేశం ప్రజాభిప్రాయ సేకరణ కూడా నిర్వహించింది. అయితే అది నెగ్గలేదు. ప్రస్తుతం కింగ్ ఛార్లెస్3ని తమ దేశాధినేతగా ప్రకటించింది.

## ఎస్‌సివో సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్
### ద్వైపాక్షిక చర్చలపై ఎటువంటి స్పష్టతలేని చైనా



**బీజింగ్, సెప్టెంబరు 12:** ఉజ్బెకిస్థాన్‌లో ఈ వారం జరగబోయే షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్ సదస్సుకు చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ హాజరుకా నున్నారు. ఈ మేరకు డ్రాగన్ సర్కార్ సోమవారం అధికారంగా ప్రకటించింది. సెప్టెంబరు 14 నుంచి 16 వరకు జిన్‌పింగ్ కజకిస్తాన్, ఉజ్బెకిస్థాన్ దేశాల్లో పర్యటించనున్నారని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి హువా చున్‌యింగ్ ఓ ప్రకటనలో వెల్లడించారు. సెప్టెంబరు 14న జిన్‌పింగ్ కజకిస్థాన్ వెళ్లనున్నారు. అక్కడి నుండి ఉజ్బెకిస్థాన్ వెళ్లి సెప్టెంబరు 15,16 తేదీల్లో జరిగే ఎస్‌సివో సదస్సులో పాల్గొంటారు అని చున్‌యింగ్ తెలిపారు. అయితే సదస్సులో భాగంగా ఇతర దేశాధినేతలతో ద్వైపాక్షిక చర్చలపై డ్రాగన్ ఎటువంటి ప్రకటనా చేయలేదు. దీంతో జిన్‌పింగ్, మోడీ భేటీపై సందిగ్ధత కొనసాగుతోంది. ఉజ్బెకిస్థాన్‌లోని సమర్‌కండ్‌లో ఎస్‌సివో సదస్సు జరగనుంది. ఎనిమిది దేశాల ఈ ఆర్థిక, భద్రతా కూటమిలో చైనా,భారత్ ప్రధాన సభ్యదేశాలుగా ఉన్నాయి. రష్యా, పాకిస్థాన్, కజకిస్థాన్, కిర్గిస్థాన్, తజకిస్థాన్, ఉజ్బెకిస్థాన్ మిగతా సభ్య దేశాలు. ఈ సదస్సుకు భారత ప్రధాని మోడీ, రష్యా అధ్యక్షుడు పుతిన్, పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ హాజరుకానున్నారు. ఈ సదస్సు లో భాగంగా మోడీ, జిన్‌పింగ్, పుతిన్‌లతో ద్వైపాక్షిక చర్చలు జరిపే అవకాశమున్నట్లు తెలుస్తున్నది. అయితే దీనిపై చైనా నుంచి ఇంతవరకు ఎలాంటి ప్రకటన రాలేదు. తూర్పులద్దాఖ్‌లోని కీలక ప్రాంతమైన గోగ్రా, హాట్‌స్ప్రింగ్స్ నుంచి బలగాల ఉపసంహరణకు రెండు దేశాలు సుముఖత చూపడంతో వీరి భేటీపై జోరుగా ప్రచారం సాగుతోంది.

## తూర్పులడక్ సరిహద్దులనుంచి ఇరుదేశాల
### సైనిక దళాలు వెనక్కి: ఆర్మీచీఫ్ మనోజ్‌పాండే



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** భారత్‌చైనా మిలిటరీ దళాలు గోగ్రా హాట్‌స్ప్రింగ్స్‌నుంచి వెనక్కుమళ్లుతు న్నట్లు భారత్ ఆర్మీచీఫ్ మనోజ్‌పాండే స్పష్టం చేసారు. 15వ నెంబరు పెట్రోలింగ్ పాయింట్‌గా గోగ్రా హాట్‌స్ప్రింగ్స్ వద్ద ఇరుదళాలు భారీ ఎత్తున మొహరించిన సంగతి తెలిసిందే. తూర్పులడక్‌లో భారీ ఎత్తున నెలకొన్న ఉద్రిక్తతల అనంతరం దశలవారీగా ఇరువైపులా దళాల ఉపసంహరణ మొదలయింది. విదేశాం గ మంత్రిత్వశాఖ పరంగా చూస్తే ఈనెల 9వ తేదీనుంచే ఇరుదేశాల సైనికదళాలను ఉపసంహరించడం ప్రారంభం అయిందని, 12వ తేదీతో ముగుస్తుందని ప్రకటించింది. చివరి విడత సైనికదళాల ఉపసంహరణ సోమవారం కొనసాగింది. లడక్‌లో రెండురోజులపర్యటన అనంతరం ఆర్మీచీఫ్ మనోజ్‌పాండే సోమవారం ఢిల్లీకి తిరిగివచ్చారు. మాణెక్‌షా కేంద్రంలో సైనికరవాణా వ్యవస్థపై జరిగిన సదస్సులో ప్రసంగించారు. రెండేళ్లక్రితం తూర్పుడక్ సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రి క్తతలు,ప్రతిష్టంభనను కూడా తనప్రసంగంలో ప్రస్తా వించారు. తూర్పుడక్ ప్రాంతంలో నెలకొన్న భద్రతాపరిస్థితులపై సమగ్రస్థాయిలో సమీక్షనిర్వహించారు. ఆ తర్వాతనే గోగ్రా హాట్‌స్ప్రింగ్స్‌నుంచి రెండుదేశాల దళాలను ఉపసంహరించాలని నిర్ణయించినట్లు చెప్పారు. తూర్పుడక్ సరిహద్దుల్లోప్రతిష్టంభన 2020 మే ఐదవ తేదీనుంచి ప్రారంభం అయింది. ప్యాంగాంగ్ సరస్సు ప్రాంతంలో ఇరుదళాల మధ్య నెలకొన్న వివాదం తారాస్థాయికి చేరింది. దీనితో వేలాదిగా సైని కులు, ఆయుధాలు, యుద్ధ సామగ్రిని అక్కడకు తరలించారు. రక్షణ మంత్రిత్వశాఖ కూడా ఈనెల 9వ తేదీనే గోగ్రా ప్రాంతంనుంచి రెండుదేశాల సైనికుల ఉపసంహరణ కొనసాగుతుందని వెల్లడించింది. విదేశాంగశాఖప్రతినిధి అరిందమ్‌బాగ్చి ఈప్రాం తంలో దళాల ఉప సంహరణ ఎనిమిదవ తేదీఉదయం ఎనిమిదిన్నరగంటలనుంచి ప్రారంభం అయిం దని, సోమవారంతోనే ముగుస్తుందని తెలిపారు.

## పరుగెత్తి సర్జరీచేసిన వైద్యనిపుణుడు
### వైద్యరంగానికే స్ఫూర్తినిచ్చిన బెంగళూరు గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు



**బెంగళూరు, సెప్టెంబరు 12:** బెంగళూరు నగరం అంటేనే ట్రాఫిక్ రద్దీలతోను, ట్రాఫిక్ జామ్‌లతో నిరంతరం సమస్యలతో కూడు కున్న నగరం అనేది తెలిసిందే. ఐటినగ రంగా పేరుపొందిన ఈ మహానగరంలో అత్యవసర పనులనిమిత్తం వెళ్లాలంటే గగ నమే. అలాంటిది ట్రాఫిక్‌జామ్‌లో ఇరుకున్న ఒక వైద్యుడు రోగికి అత్యవసరంగా చికిత్స అందించాలన్న తపనతో ట్రాఫిక్‌జామ్‌ను అధిగమించేందుకు మూడు కిలోమీటర్లు పరుగెత్తుకుంటూ వెళ్లిన సంఘటన అన్ని రంగాల వారికి స్ఫూర్తిదాయకంగా నిలిచింది. గ్యాస్ట్రో ఎంటరాలజీ సర్జన్‌గా మణిపాల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న డా.గోవింద్ నందకుమార్ అత్యవసరంగా ల్యాపరో స్కోపిక్ గాల్‌బ్లాడర్ శస్త్రచికిత్సను నిర్వహిం చాల్సి వచ్చింది. షార్జాపూర్ మరథల్లి మార్గంలో ట్రాఫిక్‌జామ్‌లో ఆయన చిక్కుకు పోయాడు. శస్త్ర చికిత్స అత్యవసరంగా చేయాల్సి రావడంతో జాప్యం జరిగితే మహిళా రోగికి నష్టం వాటిల్లుతుందని భావించిన నందకుమార్ తన కారును అక్కడే వదిలేసి మూడు కిలోమీటర్లు పరుగెత్తుకుంటూవెళ్లి ఆసుపత్రికి చేరుకుని శస్త్రచికిత్సను చేసాడు. అంతేకాకుండా ట్రాఫిక్ దుర్గతులను వివరించేందుకు తాను పరుగెడుతున్న లఘు చిత్రాన్ని ఇన్‌స్టా హ్యాండిల్‌లో పోస్టుచేసాడు. సెంట్రల్ బెంగళూరునుంచి మణిపాల్ ఆసుపత్రికి రోజువెళతానని, ఈశాన్యబెంగళూరులో ఉన్న ఈ ఆసుపత్రికి వెళ్లాలంటే కొంత వ్యవధిపడుతుందని, శస్త్రచికిత్స ఉన్నందున సత్వరమే ఇంటినుంచి బయలు దేరానని, నాసర్జరీలోని బృందం కూడా తాను వెళ్లినవెంటనే శస్త్రచికిత్సచేసేందుకు అన్ని ఏర్పాట్లుసిద్ధంచేసారని తెలిపాడు. డ్రైవర్‌ను కారును అక్కడే వదిలేసి ఆసు పత్రికి వెళ్లేపరిస్థితి ఉన్నందున పరుగుతోనే ఆసుపత్రికి చేరుకున్నట్లు తెలిపాడు. వెను వెంటనే నందకుమార్ టీమ్ అనస్తీషియా ఇచ్చి ఆపరేషన్ థియేటర్‌కు తీసుకువచ్చారు. ఎలాంటి జాప్యం లేకుండా వైద్యుడు తన సర్జరీదుస్తులు ధరించి శస్త్రచికిత్సను పూర్తి చేసాడు. విజయవంతంగాపూర్తి చేయ డంతోపాటు రోగిని సకాలంలో డిశ్చార్జి చేసారు. బెంగళూరులోని భారీ వర్షాల కార ణంగా అనేకప్రాంతాల్లో వర్షపునీరు రోడ్లపైనే నిలిచిపోయి ట్రాఫిక్‌జామ్‌లకుకారణం అయింది. బెంగళూరు మైసూరు హైవేపై కూడా అనేక వాహనాలు వర్షపునీటిలోమునిగి వెళుతుండటంకనిపించింది. కొన్ని చోట్ల పడవల్లో నిర్వాసితులను ఒడ్డుకు తరలించిన సందర్భాలు కూడా లేకపోలేదు. ఈపరిస్థితిలో నందకుమార్ తీసుకున్న నిర్ణయం అటు వైద్యరంగంలోనే కాకుండా ప్రజాబాహుళ్యంలో కూడా ప్రశంసలకు నోచుకుంది.

## ఎల్‌ఎస్‌డి నివారణకు సత్వర చర్యలు
### అంతర్జాతీయ డెయిరీ సదస్సులో ప్రధానిమోడీ



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో పాడిపశువులకు సోకుతున్న లంపి చర్మవ్యాధిని కట్టడిచేసేందుకు తక్షణ చర్యలు చేపట్టామని ప్రధాని నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఎల్‌ఎస్డీగా పేర్కొంటున్న ఈ చర్మవ్యాధి అనేక రాష్ట్రాల్లోని పాడిపశువులకు సోకిందని తెలిపారు. ప్రత్యేకించి పాడిపరిశ్రమ రంగానికి విఘాతం కలిగిస్తున్నందున తక్షణమే కట్టడి కార్యాచరణచేపట్టాలని రాష్ట్రాలను ఆదేశించినట్లు తెలిపారు. మన శాస్త్రవేత్తలు కూడా ఇందుకోసం ఎల్‌ఎస్‌డి వ్యాక్సిన్‌ను దేశీయంగానే రూపొందించారని స్పష్టంచేసారు. అంతర్జాతీయ డైయిరీ సమాఖ్య ఆధ్వర్యంలోప్రపంచ డైయిరీ సదస్సులో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఇండియా ఎక్స్‌పోసెంటర్ అండ్ మార్ట్ నిర్వహణ ప్రాంగణంలో ఈ సదస్సు జరిగింది. అనేక రాష్ట్రాల్లో ఎల్‌ఎస్‌డి కారణంగా విలువైన పశుసంపదకు నష్టం వాటిల్లిందని ఆయన అన్నారు. పాడిపశువుల గణాంకాలపై భారత్ అతిపెద్ద డేటాబేస్ రూపొందిస్తోందని, డైయిరీ రంగానికి లింక్ అయి ఉన్న ప్రతి పాడిపశువు లెక్కలు కూడా ఇందుకు జతచేయడం జరుగుతుందని మోడీ అన్నారు. అంతేకాకుండా ఆధునిక టెక్నాలజీని ఉపయోగించి బయోమెట్రిక్ గుర్తింపు వ్యవస్థను కూడా పశుసంపదకు ప్రవేశపెడుతున్నామని, ఇందుకోసం యానిమల్‌బేస్(పశుసంపదబేస్)స్కీం కింద ఈ గణాంకాలుసేకరిస్తున్నట్లు తెలిపారు. పవు ఆధార్‌కింద డిజిటల్ గుర్తింపు అమలవుతోందని, దీనిద్వారా ఆపశువుల ఆరోగ్యం నిరంతరం పరిశీలించేందుకు వీలుకలుగుతుందన్నారు. అంతేకాకుండా డైయిరీ రంగాన్ని మరింత విస్తరించేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ప్రపంచంలోనే భారత్ అతిపెద్ద పాల ఉత్పత్తి దేశమని, సాలీనా 210 మిలియన్ టన్నులు ఉత్పత్తి అవుతున్నాయని ప్రధాని వివరించారు. ప్రపంచస్థాయిలో పాల ఉత్పత్తి వృద్ధి రెండుశాతం ఉంటే భారత్‌లో పాల ఉత్పత్తి వృద్ధిరేటు ఆరుశాతంగా ఉందన్నారు. ఎల్‌ఎస్‌డి అనేది ప్రమాదకరమైన వైరల్ వ్యాధిగా గుర్తించారని, దీనివల్ల పశువులకు జ్వరం రావడం, చర్మంపై దద్దుర్లు, పెద్ద మచ్చలు సోకుతాయని అన్నారు. దీనివల్ల తరచూ పశువులు చనిపోయే ప్రమాదం కూడా ఉందని తేలింది. దోమలు, ఈగలు, కందిరీగలు, పేలు కారణంగానే ఈ వైరస్ సోకుతుందని, అంతేకాకుండా కాలుష్య ఆహారం, కలుషిత నీరుసేవించడం వల్లకూడా సోకుతుందని పశుసంవర్ధకశాఖ ఉన్నతాధికారులు వెల్లడించారు. అంతర్జాతీయ సదస్సులో మత్స్యశాఖ, పశుసవర్ధకశాఖ, డెయిరీ మంత్రిత్వశాఖల మంత్రి పరషోత్తం రూపాలా, ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్, డైయిరీశాఖలమంత్రి సంజీవ్ బల్యాన్‌లు కూడా పాల్గొన్నారు.

## డ్రాగన్‌ఫ్రూట్ సాగుతో సిరులు కురిపిస్తున్న ఇంజినీర్



**షాజహాన్‌పూర్(యుపి), సెప్టెంబరు 12:** బీటలు వారిన బంజరుభూముల్లో ఇపుడు సిరులు పండించడమే కాకుండా రాష్ట్రంలోని పలువురు రైతులకు స్ఫూర్తిగా నిలిచాడో యువ ఇంజినీరు. డ్రాగన్‌ఫ్రూట్‌ను పండిస్తూ భారీ ఎత్తున దిగుబడులు తెస్తున్నాడు. ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్‌జిల్లాలో ఒక ఇంజనీరింగ్‌గ్రాడ్యుయేట్‌చేసిన అవిరళకృషికి ఇపుడు రాష్ట్రంలోని రైతులు ఫిదా అవుతున్నారు. చెన్నైలో కంప్యూటర్‌సైన్స్‌లో బిటెక్ పూర్తిచేసిన అతుల్‌మిశ్రాయుపిలోని షాజహాన్‌పూర్ జిల్లా చిలాహువా గ్రామానికి చెందిన యువకుడు వ్యవసాయంపై దృష్టిపెట్టాడు. తన చదువుపూర్తయిన తర్వాత కూడా తాను ఎక్కువ జీతం వచ్చే జాబ్ ఆఫర్లు ఉన్నా పోలేదని చెప్పాడు. తన సహగ్రామస్తులు కూడా తనను ముందు వ్యతిరేకించినా తన గ్రామాన్ని ఉన్నత స్థాయిలో నిలబెట్టాలన్న లక్ష్యంతో డ్రాగన్‌ఫ్రూట్ సేద్యంలోకి దిగినట్లు తెలిపాడు. ఇంటర్నెట్‌లో తనిఖీలుచేసిన తర్వాత డ్రాగన్‌ఫ్రూట్ సాగుచేయాలని లక్ష్యంగాపెట్టుకున్నానన్నాడు. మహారాష్ట్రలోని షోలాపూర్‌లో 2018లోనే కొన్ని శాంపిల్స్ తెచ్చాడు. వాటిని స్థానికభాషలో పితహయాగా పిలుస్తారు. తన కుటుంబానికి ఉన్న బంజరుభూమిలో వీటిని నాటాడు. విజయవంతం కావడంతో ఇపుడు ఐదెకరాల్లో డ్రాగన్‌ఫ్రూట్ పండిస్తున్నాడు. తన కుటుంబానికి మరో ఏడు ఎకరాలు భూమి ఉందని, వాటిలోకూడా ఈ పంటనే సాగుచేయనున్నట్లు తెలిపాడు. వచ్చే సీజన్‌నుంచి అక్కడకూడా డ్రాగన్‌ఫ్రూట్ పండిస్తానని చెప్పాడు. ముగ్గురు కూలీలు, ఒక మహిళను కూడా ఇందుకోసం నియమించుకున్నాడు. ముందు దిగుబడిలో ఉత్పత్తి వ్యయంకంటే కూడా దిగుబడి రాబడి తక్కువ వచ్చింది. గోమూత్రం, యూరిన్‌ను చల్లి మొక్కలకు ఫంగస్ రాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపాడు. పండ్లతోపాటే డ్రాగన్‌ఫ్రైట్ శాంపిల్స్‌ను కూడా విక్రయిస్తున్నాడు. ఇపుడు అనేక రాష్ట్రాలనుంచి రైతులు ఆతడి వద్దకు వస్తున్నారు. ఎక్కువగా బీహార్, మధ్యప్రదేశ్, హర్యానా ప్రాంతాలనుంచి వీరున్నారు. మొక్కలు కొనుగోలుచేసే రైతులకు తనకు చేతనైనంతగా సాగులో మెళుకువలు కూడా చెపుతున్నట్లు అతుల్‌మిశ్రా చెప్పాడు. మధ్య అమెరికాలోని మెక్సికో ప్రాంతంలోనే ఈ డ్రాగన్‌ఫ్రూట్ సీజనల్‌గా పండుతుంది. కివి, పీయ్స్ పండ్ల రుచితో ఉంటుంది. భారత్‌లో మహారాష్ట్రలోని అనేక ప్రాంతాల్లో సాగుచేస్తున్నారు. ఈ పంటను వియత్నాం, థాయిలాండ్, ఫిలిపైన్స్, ఇండోనేసియా దేశాల్లోకూడా విస్తృతంగా సాగుచేస్తున్నారు. మొక్కనాటిన ఏడాదికి పండ్లు దిగుబడికి వస్తాయి. మేనెలనుంచి పండ్ల దిగుబడిప్రారంభం అయి డిసెంబరువరకూ కొనసాగుతుందని, ఢిల్లీలోని ఆజాద్‌పూర్‌మండికి వీటిని అమ్మకానికి తరలిస్తున్నట్లు మిశ్రా చెప్పాడు. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్‌ను కలిసి అగ్రిటూరిజం అభివృద్ధికి రాష్ట్రంలో అనేక వనరులున్నాయని, ఆదిశగా అభివృద్ధిచేయాలని కోరనున్నట్లు తెలిపాడు. అంతేకాకుండా ముఖ్యమంత్రియోగికి ఒక ప్రతిపాదనను కూడా అందచేయాలనినిర్ణయించుకన్నట్లు తెలిపాడు. డ్రాగన్‌ఫ్రైట్ సాగుకు ఎంతో వ్యయం అవుతుందని, అయితే రాష్ట్రప్రభుత్వపరంగా ఎలాంటి సాయం అందడంలేదని తెలిపారు. ముఖ్య అభివృద్ధి అధికారి శ్యామ్ బహాదుర్‌సింగ్ సాయం అందిస్తామని తెలిపారు. డ్రాగన్‌ఫ్రూట్ సేవించడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయని ప్రభుత్వ వైద్యకళాశాల ప్రిన్సిపల్ డా.రాజేష్‌కుమార్ తెలిపారు. విటమిన్‌సి, మెగ్నిసియం, ప్రొటీన్, ఐరన్ వంటి పోషకాహార విలువలుంటాయని తెలిపారు. దీనివల్ల సేవించినవారిలో రోగనిరోధకశక్తి మరింతగాపెరుగుతుందని తెలిపారు.

## ఆప్ కార్యాలయంలో సోదాలు
### గుజరాత్ ప్రజల మద్దతు చూసి బిజెపికి మతిపోతోందన్న కేజ్రీవాల్



**అహ్మదాబాద్, సెప్టెంబరు 12:** గుజరాత్ పర్యటన నిమిత్తం ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ అహ్మదాబాద్ చేరుకున్నారు. అయితే ఆయన నగరానికి వచ్చిన కొద్ది గంటలకే అహ్మదాబాద్‌లోని ఆప్ కార్యాలయంలో పోలీసులు సోదాలు జరపడం వివాదాస్పదంగా మారింది. అహ్మదాబాద్‌లోని నవరంగ్‌పురా ప్రాంతంలో గల పార్టీ కార్యాలయంలో స్థానిక పోలీసులు సోదాలు జరిపారని ఆమ్‌ఆద్మీ పార్టీ ట్విటర్‌లో వెల్లడించింది. రెండు గంటలపాటు జరిగిన ఈ తనిఖీల్లో వారికి ఏం దొరకలేదని పేర్కొంది. కేజ్రీవాల్ అహ్మదాబాద్‌లో ల్యాండ్ అయిన కొద్ది గంటలకే ఈ సోదాలు జరిగాయి. దీంతో ఈ పరిణామాలపై ఢిల్లీ సియం ట్వీట్ చేస్తూ బిజెపిపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. గుజరాత్ ప్రజల నుంచి ఆమ్ ఆద్మీ పార్టీకి వస్తోన్న మద్దతును చూసి బిజెపికి మతిభ్రమిస్తోంది. ముందు ఢిల్లీలో తనిఖీలు చేశారు. ఇప్పుడు గుజరాత్‌లోనూ సోదాలు మొదలుపెట్టారు. ఢిల్లీ మాదిరిగానే ఇక్కడ కూడా వారికి ఏం దొరకదు. ఎందుకంటే మేం నిజాయతీ గల నాయకులం అని రాసుకొచ్చారు. అయితే ఈ సోదాలను గుజరాత్ పోలీసులు తోసిపుచ్చారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఆరోపణలపై నవరంగ్‌పురా పోలీసు ఇన్‌స్పెక్టర్ పికె పటేల మాట్లాడుతూ సోదాలపై ఆప్ నేతల ట్వీట్లు చూడగానే నేనే స్వయంగా పార్టీ కార్యాలయానికి వెళ్లి పరిశీలించాను. తనిఖీలు చేసేందుకు ఎవరు వచ్చారనే వివరాల గురించి అక్కడ ఉన్న నేతలను అడిగాను. కానీ ఆప్ నేతలు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు అని పేర్కొన్నారు. కేజ్రీవాల్ నిన్న సాయంత్రం అహ్మదాబాద్ చేరుకున్నారు. ఇందులో భాగంగా ఆటోరిక్షా డ్రైవర్లు, వ్యాపారవేత్తలు, లాయర్లు, పారిశుధ్య కార్మికులతో నేడు, రేపు ఆయన టౌన్‌హాల్ సమావేశాలు నిర్వహించనున్నారు. మరోవైపు ఢిల్లీలో ఆమ్ ఆద్మీ పార్టీ సర్కారు మరో సమస్యలో చిక్కుకుంది. ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ కొనుగోలు చేసిన లోఫ్లోర్ బస్సుల వ్యవహారంలో అవినీతి జరిగిందంటూ వచ్చిన ఫిర్యాదును సిబిఐకి పంపేందుకు లెఫ్టినెంట్ గవర్నర్ వి.కె.సక్సేనా ఆమోదం తెలిపినట్లు అధికార వర్గాలు తెలిపాయి. అయితే దీనిపైన ఆప్ నేతలు మండిపడ్డారు. బిజెపి కావాలనే తమ ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తోందని ఆప్ సర్కారు దుయ్యబట్టింది.

## దేశవ్యాప్త మద్యనిషేధం పిటిషన్ కొట్టివేసిన సుప్రీం



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** దేశవ్యాప్తంగా మద్యపాన నిషేధం విధించేలా ఆదేశాలు జారీచేయాలంటూ దాఖలయిన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయ స్థానం సుప్రీంకోర్టు విముఖత వ్యక్తంచేసింది. ఈ వ్యవహారం సుప్రీం కోర్టు పరిధిలోనికి రాదంటూ భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయులలిత్ నేతృత్వంలోని ధర్మాసనం తేల్చిచెప్పింది. ఈమేరకు తమ ముందుకువచ్చిన పిటిషన్‌ను సోమవారం జస్టిస్ లలిత్ బెంచ్ కొట్టివేసింది. జాతీయ స్థాయిలో మద్యపాన నిషేధం విధించేలా ఆదేశాలు జారీ చేయాలంటూ సుప్రీంకోర్టులో ఇటీవలే ఓ పిటిషన్ దాఖలయింది. దేశవ్యాప్తంగా మద్యపాన నిషేధంపై ఒక సమగ్ర విధానం రూపొం దించేలా ఆదేశాలు ఇవ్వాలని సదరుప పిటిషన్‌ను దాఖలుచేసినవ్యక్తి కోర్టును కోరారు. ఈ పిటిషన్ సోమవారం జస్టిస్ లలిత్‌ధర్మాసనం ముందుకురాగా ఇది సుప్రీంకోర్టు పరిధిలోనికి రాదని జస్టిస్ లలిత్ పిటి షన్‌ను కొట్టివేసారు.

## మళ్లీ విసురుతున్న వైరస్ పంజా
### ప్రపంచదేశాల్లో 61.39 కోట్లకు పెరిగిన కేసులు
### 65.16 లక్షలకు చేరుకున్న మృతులు



**జెనీవా, సెప్టెంబరు 12:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూ వస్తున్నాయి. ప్రతి పదిలక్షల జనాభాలో వైరస్‌సోకుతున్న కేసులు సగటున 79 వేలకు పెరిగాయి. అలాగే మరణాలు కూడా సగటున 836మంది చనిపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సోమవారం నాటికి మొత్తం 61.39 కోట్లమందికి కరోనాసోకి వారి లో 65.16 లక్షలమంది చనిపోయారు. మరో 41,536 మందిపరిస్థితి విష మంగా ఉంది. రికవరీలు 59.27 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.46కోట్ల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.34 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19.09 లక్షలమంది చనిపోయారు. మరో 9060మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 38.84 లక్షలమంది మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.52 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.29 లక్షలమంది చనిపోయారు. మరో 9వేలమందిపరిస్థితి సీరియస్‌గా ఉంది. రికవరీలు 10.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 43.31 లక్షలమంది ఇప్పటికీ కరోనాతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 18.65 కోట్లమందికి కరోనాసోకి వారిలో 14.73 లక్షలమంది చనిపోయారు. మరో 11,982 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 17.98 కోట్ల కుపైగా నమోదుకాగా మరో 53.16 లక్షలమంది మృత్యువుతో పోరాటం చేస్తు న్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.38 కోట్లకుపైగా కరోనా కేసులు నమోదుకాగా 13.27 లక్షలమంది చనిపోయారు. మరో 10,358 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.19కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 5,59 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.26 కోట్లమందికికరోనాసోకి వారిలో 2.57 లక్షలమంది చనిపోయారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,404,140 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఇక 19 ద్వీపకల్పదేశాల పరంగా చూస్తే 1.22 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20,053 మంది మృతిచెందారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,67,741 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఈ ద్వీపకల్పదేశాల్లో ఏ మూ డునాలుగుదేశాలోమినహా మిగిలిన అన్ని దేశాల్లోను ఐదు వేలనుంచి లక్షల్లో కేసులు నమోదయ్యాయి. ఈ దేశాలు వెంటనే అప్రమత్తం కావాలని ప్రపంచ ఆరోగ్యసంస్థ హెచ్చరికలు జారీచేసింది.

## సోనాలి ఫొగట్ హత్యకేసు సిబిఐకి



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** టిక్‌టాక్‌స్టార్, భారతీయ జనతాపార్టీ మహిళా నేత సోనాలి ఫొగట్ హత్యకేసును సిబిఐ దర్యాప్తునకు అప్పగించాలని గోవా ముఖ్యమంత్రి ప్రమోద్‌సావంత్ రాసిన లేఖను ఆధారంగా చేసుకుని కేంద్ర హోంశాఖ ఫొగట్ మృతికేసును సిబిఐ దర్యాప్తునకు అప్పగిస్తూ ఆదేశాలు జారీచేసింది. ఇందుకోసం హోంశాఖ వ్యక్తిత్వ వికాస శిక్షణ మంత్రిత్వ శాఖకు సిఫారసుచేస్తూ సిబిఐకి అప్పగించాలని సూచించింది. కేంద్ర దర్యాప్తు సంస్థ కేంద్ర వ్యక్తిత్వ వికాసం శిక్షణ పరిధిలో ఉంటుంది. హర్యానాలోని హిసార్ కు చెందిన బిజెపి మహిళా నేత సోనాలి ఫొగట్ గోవాలోని కర్లీస్ రెస్టారెంట్ నుంచి హోటల్‌గదికి వెళ్లినతర్వాత మృతిచెంది ఉన్నట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. గత ఆగస్టు 22,23 తేదీల్లో జరిగిన ఈకేసును హత్యకేసుగా నమోదు చేసారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్‌సావంత్ విలేకరులతో మాట్లాడుతూ గోవాపోలీసులు అత్యంత అద్భుతంగా దర్యాప్తుజరిపారని, కేసులో కీలకమైన క్లూలను సాధించగలిగారన్నారు. అయితే హర్యానా ప్రజల డిమాండ్, సోనాలి ఫొగట్ కుమార్తె విజ్ఞప్తుల మేరకు కేంద్ర హోంశాఖకు లేఖరాసి సిబిఐ దర్యాప్తుజరిపించాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈకేసులో ఇప్పటివరకూ గోవాపోలీసులు ఐదుగురిని అరెస్టుచేసారు.వీరిలో ఫొగట్ సన్నిహి తులు ఇద్దరు ఉన్నారు. హత్య కేసు అభియోగాలపైనే వీరిని అరెస్టుచేసినట్లు గోవా సిఎం సైతం వెల్లడించారు.

## మూసేవాలా హత్య కేసు నేపథ్యంలో..
### గ్యాంగ్‌స్టర్ల నివాసాలపై ఎన్ఐఎ దాడులు




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** గ్యాంగ్‌స్టర్ల ఆటకట్టించేందుకు జాతీయ దర్యాప్తు సంస్థ సోమవారం భారీ స్థాయిలో దాడులు చేపట్టింది. ఉత్తర భారత్‌లో దాదాపు 60 ప్రాంతాల్లో వీటిని నిర్వహించింది. హర్యానా, పంజాబ్, రాజస్థాన్, ఢిల్లీలోని స్థానిక పోలీసుల సహకారంతో పలువురు గ్యాంగ్‌స్టర్లకు చెందిన ప్రాంగణాల్లో ఈ సోదాలు జరిగాయి. లారెన్స్ బిష్ణోయ్, బంబిహా, నీరజ్ బవానా గ్యాంగ్‌లకు చెందిన 10 మందిపై చట్టవిరుద్ధ కార్యకలాపాల చట్టం కింద ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులను ఎన్ఐఎ విచారణ జరుపుతోంది. పంజాబ్ సింగర్ సిద్ధూ మూసేవాలా హత్య కేసులో అరెస్టయిన నిందితులకు, ఉగ్ర గ్రూపులకు మధ్య బలమైన సంబంధాలున్నాయని పంజాబ్ డిజిపి గౌరవ్ యాదవ్ ఇంతకు ముందే వెల్లడించారు. వీరి బంధాన్ని ఐఎస్ఐ ఉపయోగించుకుంటోందని చెప్పారు. ఈ క్రమంలోనే దేశీయంగా, అంతర్జాతీయంగా జైళ్లలో ఉండి కార్యకలాపాలు సాగిస్తోన్న వారిని కట్టడి చేసేందుకు ప్రస్తుతం ఎన్ఐఎ ఈ దాడులు నిర్వహిస్తోంది. ఎన్ఐఎ గురిలో గోల్డీ బ్రార్ కూడా ఉన్నాడు. అతడు కెనడా నుంచే మూసేవాలా హత్యకు ప్రణాళిక అమలు చేసిన సంగతి తెలిసిందే. అలాగే ఆయుధాలు స్మగ్లింగ్ చేసేవారిపై కూడా ఎన్ఐఎ దృష్టి సారించింది. ఎన్ఐఎ నివేదిక ప్రకారం నీరజ్ బవానా, అతడి గ్యాంగ్ ప్రముఖ వ్యక్తులే లక్ష్యంగా హత్యలకు పాల్పడుతోన్నట్లు, సోషల్‌మీడియా వేదికగా ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేస్తున్నట్లు పేర్కొంది. ప్రస్తుతం నీరజ్ గ్యాంగ్‌కు, లారెన్స్ బిష్ణోయ్‌కు మధ్య విభేదాలు ఉన్నాయని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మూసేవాలా హత్య జరిగిన కొన్ని గంటల్లోనే ఆయన మరణానికి లారెన్స్ గ్యాంగ్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని నీరజ్ బవానా ప్రకటించారు. లారెన్స్, గోల్డీ బ్రార్ సహా పలువురు గ్యాంగ్‌స్టర్లు దేశంలోని పలు జైళ్లతో పాటు, కెనడా, పాకిస్థాన్, దుబాయ్ వంటి దేశాల నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఢిల్లీ పోలీసులు ఎఫ్ఐఆర్‌లో పేర్కొన్నారు.

## జైలునుంచి తప్పించుకున్న
### ఖైదీలను కొట్టిచంపిన గ్రామస్తులు



**షిల్లాంగ్, సెప్టెంబరు 12:** మేఘాలయ జైలునుంచి ఆరుగురుఖైదీలు తప్పిం చుకు న్న సంఘటన సంచలనం సృష్టించింది. అయితే ఆఆరుగురిలో నలుగురు అండర్ ట్రయల్‌ఖైదీలను ఒక గ్రామంలోని ప్రజలు దాడిచేసి కొట్టిచంపేసారు. వివరాల్లోకి వెళితే ఈనెల 10వ తేదీ ఆరుగురు ఖైదీలు తలాంగ్,రెక్మెన్‌లాంగ్ లామారె,లోబెస్టార్‌తాంగ్, మార్స్‌ంకి తరియాంగ్, షిదోర్కి ధకార్, రమేష్‌ధకార్‌లు జైలుసిబ్బందిపై దాడిచేసి తప్పించుకుని పరారయ్యారు. వీరిలో ఐదు గురు ఆదివారం జైలుకు 70 కిలోమీటర్ల దూరంలోని షాంగ్‌పంగ్ గ్రామానికి చేరుకున్నారు.మధ్యాహ్నం మూడు గంటలసమయంలో ఖైదీల్లో ఒకరు సమీ పంలోని టీ దుకాణానికి ఆహారం కోసం వెళ్లారు. అయితే అప్పటికే ఆ గ్రామపెద్ద ఖైదీలగురించి అందరినీ అప్రమత్తంచేయడంతో వారిని గ్రామస్తులు వెంబడిం చారు. ఖైదీలు సమీప అడవిలోకి పారిపోతుండగా గ్రామస్తులు కర్రలు, ఇనుపరాడ్లతో తీవ్రంగా కొట్టడంతో నలుగురు మరణించారు. మరోఖైదీ పారిపోయి నట్లు పోలీసులు తెలిపారు. నలుగురు ఖైదీలపై గ్రామస్థులు మూకదాడికి పాల్ప డినట్లు జైలు ఐజి జెకె మరాక్ స్పష్టం చేసారు. ఐదో ఖైదీ తప్పించుకోగా మరో ఖైదీ జాడ తెలియలేదని చెప్పారు.

# విద్యుత్ సంస్కరణల బిల్లు, పర్యవసానాలపై లఘు చర్చ

## ఏడు సవరణ బిల్లులను శాసనసభలో ప్రవేశపెట్టిన మంత్రులు

**హైదరాబాద్, సెప్టెంబరు 12,ప్రభాతవార్త:** శాసనసభ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విద్యుత్ సంస్కరణ బిల్లు-పర్యవసానాలపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా సభ్యులు వాడీవేడీగా మాట్లాడారు. కేంద్ర అనుసరిస్తున్న విధానాలపై స్పందించారు. శాసనసభ సమావేశాలు సోమవారం ఉదయం ప్రారంభం అయ్యాయి. సమావేశం ప్రారంభం కాగానే మాజీ ఎమ్మెల్యే బి.భూపతిరావు మృతికి సభ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు. అనంతరం మంత్రులు ఏడు సవరణ బిల్లులను ప్రవేశపెట్టారు. సవరణ బిల్లుల తరువాత కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన విద్యుత్ సంస్కరణల బిల్లు-పర్యవసానాలపై లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా విద్యుత్ రంగంపై అనుసరిస్తున్న విధానాలపై సభ్యులు మాట్లాడారు.

**దేశాన్ని అర్థం చేసుకోవడంతో బిజెపి విఫలం: బాల్క సుమన్**



భారతదేశాన్ని అర్థం చేసుకోవడంతో బిజెపి విఫలమైందని ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. కొంతమందికి లబ్ది చేకూర్చేందుకు కేంద్రంలోని బిజెపి సర్కార్ కొన్ని బిల్లులు తీసుకుని వస్తుందన్నారు. కేంద్ర విద్యుత్ సంస్కరణ బిల్లు పర్యవసానాలపై శాసనసభలో లఘు చర్చను బాల్క సుమన్ ప్రారంభించారు. సమైక్య రాష్ట్రంలో కరెంటు ఎప్పుడు వస్తుందో, పోతుందో తెలియని పరిస్థితి ఉండేదన్నారు. కరెంటు సరిగా లేక వ్యవసాయం, పరిశ్రమలు తీవ్రంగా నష్టపోయాయన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన తప్పులను సిఎం కెసిఆర్ సరిదిద్దుతున్నారన్నారు. దేశంలోనే అన్ని రంగాలకు 24 గంటల కరెంటు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. వ్యవసాయంతోపాటు బలహీన వర్గాలకు ఉచిత కరెంటు ఇస్తున్నామన్నారు. మోదీ సర్కార్ కొద్దిమంది కోసమే విద్యుత్ సంస్కరణలు తీసుకొస్తుందన్నారు. కేంద్ర కుట్రలు ప్రజలకు తెలియాలన్నారు. ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడుతున్నారని తెలిపారు. తన కంఠంలో ప్రాణం ఉన్నంత వరకు రాష్ట్రంలో వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టనని చెప్పిన ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. మహారాష్ట్ర రైతులకు సైతం సాయం చేసిన గొప్ప మానవతావాది అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు దుర్మార్గంగా ఉన్నాయన్నారు. అన్ని రంగాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. వాళ్ల దోస్తులకు దోచిపెట్టడంలో బిజెపి బిజీగా ఉందన్నారు. అసాధ్యాన్ని సుసాధ్యం చేయడమే సిఎం కెసిఆర్ సంకల్పబలం అన్నారు. బిజెపిని దేశం నుంచి వెళ్లగొట్టే నాయకత్వాన్ని కెసిఆర్ చేపట్టాలని యావత్ దేశం కోరుకుంటుందన్నారు.

**మోటార్లకు మీటర్లు పెట్టాలని బిల్లులో లేదు:**

**బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు**



కేంద్ర విద్యుత్ సవరణ బిల్లులో మోటార్లకు మీటర్లు పెట్టాలని ఎక్కడా లేదని బిజెపి ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. అసెంబ్లీలో విద్యుత్ సంస్కరణల బిల్లుపై చర్చ సందర్భంగా మాట్లాడారు. ఈ బిల్లులో సెక్షన్ 65లో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ ఇవ్వవచ్చని కేంద్ర చెప్పిందన్నారు. మోటార్లకు మీటర్లు పెడతామని కేంద్రంపై నిందలు మోపుతున్నారని మండిపడ్డారు. తప్పుడు ప్రచారంచేసి కేంద్రాన్ని బదనాం చేయాలని చూస్తున్నారంటూ విమర్శించారు. కేంద్ర విద్యుత్ సంస్కరణల బిల్లుపై చర్చ అవసరం లేదన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ఈ బిల్లుపై తీర్మానంచేసి కేంద్రానికి పంపించిందన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఇవ్వొద్దని కేంద్రం బిల్లులో చెప్పలేదన్నారు. మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తరువాత దేశంలో కరెంట్ సరఫరా లేని 18వేల ఊర్లకు విద్యుత్ సరఫరా చేశారని వెల్లడించారు.

**కేంద్ర విద్యుత్ బిల్లు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం: భట్టి**



కేంద్రం ప్రవేశపెట్టిన విద్యుత్ బిల్లు ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని సిఎల్పి నేత భట్టి విక్రమార్క అన్నారు. అసెంబ్లీ సమావేశాల్లో భట్టి కేంద్ర విద్యుత్ బిల్లుపై మాట్లాడారు. ఉమ్మడి జాబితాలోని విద్యుత్‌పై కేంద్రంపై కేంద్ర ప్రభుత్వం ఇష్టమొచ్చినట్లుగా వ్యవహరిస్తున్నదన్నారు. అందులో భాగంగానే కొత్త విద్యుత్ బిల్లును తీసుకుని వచ్చిందన్నారు. కేంద్రం తెచ్చిన విద్యుత్ బిల్లుపై అభ్యంతరాలు ఉన్నాయన్నారు. కేంద్రం చట్టం తెచ్చి రాష్ట్రాలు అమలు చేయాలని చెప్పడం సరైంది కాదన్నారు. ఇది ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం అన్నారు. కేంద్ర ప్రభుత్వం జాతి సంపదను అమ్ముకుంటూ పోతుందని, సంపద సంతా ఇద్దరి చేతుల్లో పెడుతుందన్నారు. ఒక్కో రాష్ట్రానికి ఒక్కో సమస్య ఉంటుందన్నారు. కానీ కేంద్రం రైతుల మోటార్లకు మీటర్లు పెడతానని అనడం కరెక్టు కాదన్నారు. రైతులు ఇవ్వొద్దని కేంద్రం చెబుతుందని, కానీ ప్రజలకు ఇచ్చిన ఉచితాలతో పోల్చుకుంటే పారిశ్రామికవేత్తలకు ఇచ్చిన సబ్సిడీలు, రుణ మాఫీలు చాలా ఎక్కువ అంటూ అభిప్రాయపడ్డారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వస్తే బాగుపడుతుందని బిజెపి నాయకులు చెబుతున్నారన్నారు. సింగిల్ ఇంజిన్‌తో ప్రజలకు అభివృద్ధి చేయలేమా అంటూ ప్రశ్నించారు. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు నిధులివ్వకుండా డబుల్ ఇంజిన్ పేరుతో డ్రామాలు ఆడుతున్నారంటూ బిజెపి నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్టపరంగా రాష్ట్రాలకు రావాల్సిన వాటాలను అడ్డుకుంటూ కక్ష సాధింపు చర్యలకు మోదీ పాల్పడుతున్నారని ఆరోపించారు. ఆ కోవలోనే రకరకాల చట్టాలు తెస్తూ రాష్ట్రా అధికారాలకు కత్తెర వేస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం తట్టెడు మట్టి పోసిందా అన్నారు. మోదీ ఫోటోలు పెట్టలేదని బిజెపి మంత్రులు ఏకంగా ఒక కలెక్టర్‌నే బెదిరించడం సిగ్గుచేటు అన్నారు. అంతకుముందు పోలీసు రిక్రూట్‌మెంట్ సమస్యలపై మాట్లాడదానికి ప్రయత్నించడంతో మంత్రి ప్రశాంత్‌రెడ్డి అడ్డుకున్నారు. విద్యుత్‌కు సంబంధించిన అంశంపైనే మాట్లాడాలని, వీటిని రికార్డుల నుంచి తొలగించాలన్నారు. దీనిపై భట్టి విక్రమార్క అభ్యంతరం వ్యక్తం చేశారు. ప్రజాసమస్యలపై మాట్లాడేందుకు సమయం కేటాయించాలన్నారు. గురుకులాల్లో విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం అందివ్వాలన్నారు.




# పాఠశాల విద్యార్థుల కోసం ప్రత్యేక క్రికెట్ బోర్డు

**వెంగ్‌సర్కార్ మార్గనిర్దేశంలో ఐఎస్‌బిసి ప్రకటన**

**హైదరాబాద్, సెప్టెంబరు 12,ప్రభాతవార్త:** దేశంలో క్రికెట్ ఆడే పాఠశాల విద్యార్థులను గుర్తించి ,తీర్చిదిద్దడం కోసం జాతీయ స్థాయిలో క్రికెట్‌బోర్డు ఏర్పాటైంది. దిగ్గజ క్రికెట్, మాజీ ఛీఫ్ సెలక్షన్ దిలీప్ వెంగ్‌సర్కార్ పర్యవేక్షణలో ఇండియన్ స్కూల్ బోర్డు ఆఫ్ క్రికెట్ (ఐఎస్‌బిసి)ను ఏర్పాటు చేసినట్లు వ్యవస్థాపకులు కె.సునీల్‌బాబు ప్రకటించారు. ఈమేరకు సోమవారం హైదరాబాద్‌లో క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశానికి వెంగ్ సర్కార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తనతోపాటు సునీల్‌గవాస్కర్, సచిన్‌టెండుల్కర్ నుంచి సూర్యకుమార్, యశస్వి జైస్వాల్ వరకు పాఠశాలస్థాయి క్రికెట్ టోర్నీ ద్వారానే వెలుగులోకి వచ్చారని వెంగ్‌సర్కార్ చెప్పారు. ముంబైలో లెవల్ క్రికెట్ బలంగా ఉందని, అందుకే అక్కడి నుంచి ఎంతోమంది ఆటగాళ్ళు జాతీయ జట్టులోకి వస్తున్నారన్నారని చెప్పారు. దేశంలోని మిగతా రాష్ట్రాలు, జిల్లా స్థాయి స్కూల్ క్రికెట్‌ను ప్రోత్సహిస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయన్నారు. ఇందుకోసం ఐఎస్‌బిసిని ఏర్పాటు చేసిన సునీల్‌బాబును అభినందించారు. క్రికెటర్, అడ్మినిస్ట్రేటర్‌గా తన అనుభవాన్ని ముఖ్యసలహాదారుగా ఐఎస్‌బిసి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కాగా ఐఎస్‌బిసికి ఎంపి, బిజెపి జాతీయ మోర్చా అధ్యక్షులు లక్ష్మణ్ ఛీఫ్ మెంటర్‌గా వ్యవహరిస్తుండగా.. తెలంగాణకు చెందిన అభిషేక్ అవల చైర్మన్‌గా , రాజస్థాన్‌కు చెందిన అంకేశ్ రాథోడ్ అధ్యక్షుడిగా ఎంపికయ్యారు.

# పార్లమెంట్‌కు అంబేద్కర్ పేరు పెట్టాలన్న సిఎం ప్రకటనను స్వాగతిస్తున్నాం: గద్దర్




**హైదరాబాద్, సెప్టెంబరు 12,ప్రభాతవార్త:** పార్లమెంట్ భవనానికి అంబేద్కర్ పేరు పెట్టాలని సిఎం కెసిఆర్ చేసిన ప్రకటనను తాము స్వాగతిస్తున్నామని ప్రజాగాయకుడు గద్దర్ అన్నారు. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సాక్షిగా కొత్తపార్లమెంట్ భవనానికి డా.బిఆర్ అంబేద్కర్ పేరు పట్టాలని ప్రకటించిన సిఎం కెసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అసెంబ్లీలో అంబేద్కర్ గురించి సిఎం అద్భుతంగా వివరించారని.. ఈమధ్య కాలంలో తనకు ఇద్దరి ప్రసంగాలు వినాలనిపిస్తుందని ఒక ప్రధాని మోదీ కాగా రెండు సిఎం కెసిఆర్ అన్నారు. అందుకే ప్రధాని ఉపన్యాసం స్వయంగా హైదరాబాద్ మీటింగ్‌లో పాల్గొని విన్నానన్నారు. సిఎం కెసిఆర్ చేసే తీర్మానంతో తమకు ఒకదారి దొరకుతుందని ఈఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే విధంగా గైడ్ చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆల్‌ఇండియా కాన్ఫరడేషన్ ఆఫ్ ఎస్సీ,ఎస్టీ అధ్యక్షులు మహేశ్వర్‌రాజ్ మాట్లాడుతూ తాము ఎంతో మంది ముఖ్యమంత్రులను కలిసినా సిఎం కెసిఆర్ తీర్మాణం చేస్తామని చెప్పి ప్రకటనించడం హర్షనీయమన్నారు.

# సింగరేణి జెఎ ఫలితాల్లో గందరగోళం

**అభ్యర్థులకు బదులు రాష్ట్రాల, డిగ్రీల పేర్లు**

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** సింగరేణి కాలరీస్‌లో జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు జరిగిన రాత పరీక్ష ఫలితాల్లో గందరగోళం నెలకొంది. అర్హత సాధించిన అభ్యర్థులకు సంబంధించిన పేర్లను సింగరేణ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. అయితే ఆ జాబితాలో కొన్ని చోట్ల అభ్యర్థుల పేర్లకు బదులుగా రాష్ట్రం, డిగ్రీ వంటి వాటిని పొందుపరచారు. దీంతో దీని వెనుక ఏమైనా అక్రమాలు జరిగాయా అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్ పోస్టులకు ఇటీవల రాత పరీక్ష నిర్వహించి వాటికి సంబంధించిన ఫలితాలను విడుదల చేశారు. పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థుల వివరాలను సింగరేణి వెబ్ సైట్‌లో అందుబాటులో ఉంచారు. మొత్తం 177 పోస్టులకు గాను 77,898 మంది అభ్యర్థులు రాత పరీక్షకు రాయగా, వీరిలో 49,328 మంది అభ్యర్థులు కనీస అర్హత మార్కులు సాధించారు. ఒకటికి రెండు సార్లు ఓఎంఆర్ షీట్లను అత్యంత పగడ్బందీగా చెక్ చేసుకున్న అనంతరం రాత పరీక్షలో మెరిట్ సాధించిన వారి వివరాలను విడుదల చేశారు. అయితే ఈ ఫలితాల్లో అర్హత సాధించిన అభ్యర్థుల పేర్లకు బదులుగా రాష్ట్రాల పేర్లు, విద్యార్హతలను పొందుపరచడంతో అసలు సమస్య ప్రారంభమైంది. పేర్లకు బదులుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, డిగ్రీ వంటి వాటిని ఉంచడంతో దీని వెనుక ఉన్న మతలబు ఏమిటనేది అభ్యర్థుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అయితే పొరపాటున ఈ తప్పు దొర్లిందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. పేరు తప్పుగా ఉన్నా రోల్ నెంబర్ చూసి అర్హత సాధించిన విషయాన్ని సంబంధిత అభ్యర్థి గుర్తిస్తారని, ఇందులో ఎటువంటి అక్రమాలు, అవకతవకలు జరగ లేదని స్పష్టం చేశారు.

# భారత్ జోడో యాత్రలో ప్రజలను భాగస్వామ్యం చేస్తా

**సంగారెడ్డి ఎమ్మెల్యే జగ్గారెడ్డి**

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** కాంగ్రెస్ అగ్రతనేత చేపట్టిన భారత్ జోడో యాత్ర సంగారెడ్డి నియోజకవర్గంలో 30 కిలోమీటర్ల ఉంటుందని ఎమ్మెల్యే జగ్గారెడ్డి తెలిపారు. సంగారెడ్డిలో ప్రారంభమై, ముగింపు వరకు ప్రధా నంగా ప్రజలను భాగస్వామ్యం చేస్తానన్నారు. అన్ని కులాలు, అన్ని మతాల ప్రజలను భాగస్వామ్యం చేస్తానన్నారు. రాహుల్‌గాంధీ అన్ని వర్గాల ప్రజల సమస్యలు తెలుసుకునేలా ప్లాన్ చేస్తాం అన్నారు. లోకల్ పార్టీ నేతలతో చర్చించి వర్క్‌వుట్ చేస్తామన్నారు. తన నియోజకవర్గంలో పాదయాత్ర ఉంటుందని సోషల్ మీడియా ద్వారా తెలిసిందన్నారు. ఓఆర్‌ఆర్ మీదుగా జరిగే పాదయాత్రపై పిసిసిలో చర్చిస్తానన్నారు. శంషాబాద్, రాజేంద్రనగర్, మెహదిపట్నం, గచ్చిబౌలి, లింగంపల్లి, సంగారెడ్డి మీదుగా రాహుల్ పాదయాత్ర ఉండేలా చూడాలని కోరుతున్నానన్నారు. బిజెపి దిగజారుడు రాజకీయాలు చేస్తుందన్నారు. రాహుల్‌గాంధీని ఏం విమర్శించాలో అర్థం కాక టి షర్ట్‌లను విమర్శిస్తున్నారన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు, ప్రభుత్వ సంస్థల అమ్మకాల గురించి రాహుల్‌గాంధీ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా టి షర్ట్‌ల రాజకీయం చేస్తుందన్నారు. ప్రధాని మోడి పూటకో డ్రెస్ మారుస్తున్నాడన్నారు. మూడు పూటలకు రూ.60లక్షల ఖరీదు డ్రెస్‌లు వేసే మోడి గురించి బిజెపి ఎందుకు మాట్లాడటం లేదన్నారు. మోడి ధరించే రూ.60లక్షల డ్రెస్ ఎక్కడ, రాహుల్‌గాంధీ ధరించే రూ.40వేల టి షర్ట్ ఎక్కువ అన్నారు.

# కక్షతో వివక్షపూరితంగా వ్యవహరిస్తోన్న కేంద్రం

**కేంద్ర విద్యుత్ బిల్లు రైతులపాలిట శాపం.. రాష్ట్రాలకు నష్టం**

**శాసనమండలి లఘు చర్చలో మంత్రి జగదీశ్‌రెడ్డి సమాధానం**

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రం పట్ల కక్షతో వివక్ష పూరితంగా వ్యవహరిస్తోందని విద్యుత్ శాఖ మంత్రి జి జగదీష్‌రెడ్డి అన్నారు. కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ బిల్లు రైతుల పాలిట శాపం గానూ.. రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనంగా ఉందన్నారు. కేంద్ర విద్యుత్ బిల్లు- పర్యవసానాలు అంశంపై శాసన మండలిలో సోమవారం లఘు చర్చ జరిగింది. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులందరూ రాజకీయ పార్టీలకతీతంగా కేంద్ర విద్యుత్ బిల్లును వ్యతిరేకించారు. కేంద్ర ప్రభుత్వం విద్యుత్ బిల్లును ఉపసంహారించుకోవాలని డిమాండ్ చేశారు. శాసనమండలి సమావేశాలు సోమవారం ఉదయం 10 గంటలకు ప్రారంభం కాగానే సభలో కేంద్ర విద్యుత్ బిల్లు- పర్యవసనాలు అనే అంశంపై లఘు చర్చకు అనుమతిస్తున్నట్టు మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి ప్రకటించారు. చర్చలో భాగంగా ముందుగా మధుసూదనాచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం విద్యుత్ రంగంలో సంస్కరణలను తీసుకురావడంలో భాగంగా విద్యుత్ బిల్లులను తీసుకొచ్చిందని.. దీంతో రైతుల విద్యుత్ మోటర్లకు మీటర్ల ఏర్పాటు చేయడమే కాకుండా.. రాష్ట్ర ప్రభుత్వాలపై పెత్తనం చేసేలా ఉందన్నారు. ఎంఐఎం పక్ష నాయకులు జాఫ్రీ మాట్లాడుతూ కేంద్రం తీసు కొచ్చిన విద్యు త్ బిల్లు మూలంగా రైతులకు ఇచ్చే సబ్సిడీ రద్దు అవు తుంద న్నారు. విద్యు త్ బిల్లు ప్రజలపై భారం మోపేదిగా ఉంద న్నారు. జీవన్‌రెడ్డి మాట్లా డుతూ ఎన్‌టీపీసీలో 4వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి జరిగేలా చర్యలు తీసు కోవాలని.. తాము కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ బిల్లును వ్యతిరేకి స్తున్నట్టు తెలిపారు. కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ బిల్లు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. రాష్ట్రాలపై పెత్తనం చేసేలాగా ఉందని విమర్శించారు. బిల్లును ఉపసంహ రించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లఘు చర్చకు విద్యుత్ శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి వివరిస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 5 నెలల్లోనే రాష్ట్రంలో వ్యవసాయానికి మినహా గృహోపకరణానికి 24 గంటలపాటు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రశేఖర రావుదేనన్నారు. కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ బిల్లు మూలంగా ఈఆర్‌సీతో అనుమతి లేకుండా డిస్కల అనుమతి లేకుండా ప్రైవేటు వ్యక్తులు తమ విద్యుత్‌ను సరఫరా చేసుకోవడానికి రూపాయి ఖర్చు లేకుండా.. ఎటువంటి అనుమతులు లేకుండా అవకాశం ఇచ్చేలాగా ఉందన్నారు. ప్రైవేటు వ్యక్తులకు పైసా ఖర్చు లేకుండా ఇప్పటికే ఉన్న విద్యుత్ లైన్లలను ఉపయో గించుకునే అవకాశం కేంద్రం తీసుకొచ్చిన బిల్లు ద్వారా ఇచ్చారని చెప్పారు. చట్టం చేయకుండానే.. నియం త్రణ కోసం మార్గదర్శకాలను జారీ చేసి వాటిని సర్క్యూలర్ రూపంలో జారీ చేసి రాష్ట్రా లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని మంత్రి అన్నారు.



తెలంగాణ రాష్ట్రంలో చీకట్లు కమ్మేలా అటువంటి ప్రయ త్నం ప్రధాన మంత్రి కార్యా లయం అనుమతితో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి కార్యాలయ అధికారులు చేశారని మంత్రి జగదీష్ రెడ్డి శాసన మండలిలో చెప్పారు. విదేశీ బొగ్గును తప్పని సరిగా తీసుకో వాలని విద్యుత్ చట్టంలో ఉంద న్నారు. అలాగే ఇకపై రైతుల మోటార్లకు మీటర్లను బిగించాలని చట్టంలో చెప్పారని అన్నారు. సీఎం కేసీఆర్ తాను బ్రతికున్నంత వరకు రైతుల మోటార్లకు మీటర్లను పెట్టనిచ్చే ప్రసక్తే లేదని స్పష్టం చేశారని చెప్పారు. కేంద్రం కక్ష పూర్తిగా వ్యవహరిస్తోందని.. పార్టీలకతీతంగా కేంద్రం తీసుకొచ్చిన విద్యుత్ బిల్లును వ్యతిరేకించాలని శాసనమండలి సభ్యులకు మంత్రి జగదీష్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

# మతమార్పిడి నిరోధక చట్టాన్ని తీసుకురావాలి

**విహెచ్‌పి అంతర్జాతీయ ఉపప్రధాన కార్యదర్శి సురేంద్రజైన్**

**హైదరాబాద్, సెప్టెంబరు 12,ప్రభాతవార్త:** లవ్ జీహాద్, చట్టవిరుద్ధమైన మతమార్పిడి నిరోధక చట్టాన్ని అతి త్వరలో తీసుకురావాలని విశ్వహిందూ పరిషత్ భారత ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈమేరకు సోమవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో విహెచ్‌పి ప్రచార ప్రముఖ్ పగడాకుల బాలస్వామి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి సురేంద్రజైన్ ముఖ్యఅథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిని, సమాజం పట్ల తమ బాధ్యతను కూడా ప్రభుత్వం అర్థం చేసుకోవాలని హిందూ పండుగలపై రకరకాల ఆంక్షలు విధిస్తూ హిందేతర పండగలకు మాత్రం అన్ని రకాల మినహాయింపులు ఇస్తున్నారన్నారు. దురదృష్టవశాత్తు తెలంగాణ ప్రభుత్వానికి హిందూ వ్యతిరేక మనస్తత్వం ఒంటబట్టిందన్నారు. సమాజంలో అన్ని వర్గాలను ప్రభుత్వం సమానంగా చూడాలని హిందువుల అనిచివేత, ముస్లింల బుజ్జగింపులు విధానాలు రెండూ రాష్ట్ర ప్రయోజనాలకు గానీ ప్రభుత్వ ప్రయోజనాలకు గానీ అనుకులమైనవి కావన్నారు. తెలంగాణ ప్రభుత్వం హిందూ వ్యతిరేక ఆలోచనా ధోరణి మార్చుకోకుంటే విహెచ్‌పై బలమైన ఉద్యమాన్ని చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# జయజయహే తెలంగాణ అధికార గీతంగా ప్రకటించాలి

- మత విద్వేషాలను రెచ్చగొడుతున్న బిజెపి
- సెప్టెంబరు 17పై పిసిసి కీలక ప్రతిపాదనలు
- పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సెప్టెంబరు 17 అంశంతో మతవిద్వేషాలను రెచ్చగొట్టి బిజెపి రాజకీయ ప్రయోజనాలను పొందాలని చూస్తున్నదని పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. సోమవారం ఇందిరా భవన్‌లో రేవంత్‌రెడ్డి అధ్యక్షతన విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంపి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్ కుమాం గౌడ్, అంజన్ కుమార్‌యాదవ్, గీతారెడ్డి, సీనియర్ నాయకులు పొన్నాల లక్ష్మయ్య, ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, ఆర్. దామోదర్‌రెడ్డి, షబ్బీర్ అలీ, దామోదర రాజనర్సింహ, నాగం జనార్ధన్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ సెప్టెంబరు 17కు సంబంధించి మూడు కీలక అంశాలను ప్రతిపాదించారు. టిఆర్‌ఎస్‌కు పర్యాయపదంగా వాహనాల రిజిస్ట్రేషన్ కోసం కెసిఆర్ టిఎస్ అని తీసుకొచ్చాడన్నారు. కాంగ్రెస్ అధికా రంలోకి వచ్చాక దీన్ని సవరించి టిజి పెట్టుకోవాలని సమావేశంలో ప్రతిపా దించారు. ఉద్యమ సమయంలో అందెశ్రీ రాసిన జయజయహే తెలంగాణ పాటను తెలంగాణ రాష్ట్రగీతంగా ప్రకటించాల్సిన అవసరం ఉందన్నారు. అదే విధంగా సబ్బండ వర్గాలను ప్రతిబింబించే తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సెప్టెంబరు 17 నుంచి వచ్చే యేడాది సెప్టెంబరు 17వ తేదీ వరకు విలీన వజ్రోత్సవాలు నిర్వహించేందుకు సూచనలు చేయాల్సిందిగా పార్టీ నేతలను రేవంత్ కోరారు. సెప్టెంబరు 17తో ఎలాంటి సంబంధం లేని బిజెపి, మత విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయ ప్రయోజనాలను పొందాలని చూస్తుందన్నారు. కాంగ్రెస్ పెటెంట్‌ను బిజెపి, టిఆర్‌ఎస్ హైజాక్ చేస్తున్నాయన్నారు. ఈ రెండు పార్టీలు తెలంగాణ సమా జాన్ని నిట్టనిలువునా చీల్చేందుకు ప్రయత్నిస్తున్నాయన్నారు. ఈ కుట్రలను తిప్పికొట్టాల్సిన బాధ్యత కాంగ్రెస్‌పై ఉందన్నారు. చరిత్రను కను మరుగు చేసి కెసిఆర్ తనకు అనుకూలంగా కొత్త చరిత్ర రాసుకుంటున్నాడని మండిపడ్డారు. వాస్తవ చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. మునుగోడు ఉప ఎన్నికల్లో క్షేత్రస్థాయిలో పనిచేయడానికి ఎనిమిది యూనిట్లుగా విభజించి నాయకులను బాధ్యతలు నిర్ణయించామని రేవంత్‌రెడ్డి తెలిపారు. బూత్‌కు ఇద్దరు చొప్పున 300 బూత్‌లకు 150 మందిని నియమించాలని పార్టీ భావిస్తుందన్నారు. చిన్న, పెద్దా తేడా లేకుండా సెప్టెంబరు 18 నుంచి అందరూ చిత్తశుద్ధితో కలిసి చేయాల్సిందేనని అన్నారు. క్షేత్రస్థాయిలో టిఆర్‌ఎస్, బిజెపిలను ఓడించాల్సిన అవసరాన్ని ప్రజలకు వివరించి



కాంగ్రెస్ గెలుపుకోసం కృషి చేయాలన్నారు. భారత్ జోడో యాత్ర దేశంలో ప్రకంపనలు సృష్టిస్తుందని రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ యాత్రకు వస్తున్న ఆదరణ చూడలేక బిజెపి చిల్లర ప్రచారానికి దిగుతుందన్నారు. అక్టోబరు 24న రాహుల్ యాత్ర తెలంగాణాకు రాబోతుందన్నారు. 15 రోజులుపాటు తెలంగాణలో భారత్ జోడో యాత్ర కొనసాగుతుందన్నారు. మక్తల్ నుంచి మద్నూర్ వరకు 350 కిలోమీటర్లు కొనసాగుతుందన్నారు. యాత్రంలో భాగంగా మూడు భారీ సభలు నిర్వహించాలని భావిస్తున్నామని తెలిపారు. ప్రతిపాదనలపై తగిన సూచనలు ఇవ్వాలన్నారు.

# హాస్టల్ భోజనంలో గాజుల పెంకులు!

**సబితమ్మా ఇవి కూడా సిల్లీరీజన్లే అవుతాయా?**

**ట్విట్టర్‌లో మాజీ ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి**

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** హాస్టల్‌లో తమకు వడ్డించిన చికెన్ కర్రీలో గాజు పెంకులు రావడంతో ఉస్మానియా వర్సిటీ విద్యార్థినులు చేపట్టిన ఆందోళనపై బిజెపి నేత, మాజీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి స్పందించారు. హాస్టల్‌లో భోజనం, తాగునీటి సదుపాయం సరిగా ఉండటం లేదని ఎన్నిసార్లు ఉన్నతాధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేసిన వీడియోను ట్వీట్టర్లలో షేర్ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సబితా ఇంద్రారెడ్డికి పలు ప్రశ్నలు సందించారు. అన్నం గడ్డలుగా, గాజు పెంకులు వచ్చిన భోజనం! ఏమమ్మా సబితమ్మా ఇవి కూడా సిల్లీ రీజన్లే అవుతాయా? మీ సిఎం మనుమడు తినే భోజనమే ఈ పిల్లలకు కూడా పెడుతున్నారా? అంటూ ట్విట్టర్‌లోన ప్రశ్నించారు. తన ట్వీట్‌ను మంత్రి సబితా ఇంద్రారెడ్డి, తెలంగాణ సిఎంఒకు ట్యాగ్ చేశారు.

# అటవీ శాఖలో భారీగా అధికారుల బదలీలు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** తెలంగాణ అటవీ శాఖలో భారీగా అధికారుల బదిలీలు జరిగాయి. 17 మంది ఐఎఫ్ఎస్‌లు, 8 మంది డిఎఫ్‌వోల బదిలీలు, పోస్టింగ్‌లు జరిగాయి. ఇందులో భాగంగా పలువురు జిల్లా అటవీ అధికారులు బదిలీ అయ్యారు. నిర్మల్ జిల్లా అటవీ అధికారిగా సునీల్ హీరేమత్, పంచాయతీరాజ్ శాఖ జాయింట్ కమిషనర్ (డిసిఎఫ్) ప్రదీప్ కుమార్ షెట్టి, ఫారెస్ట్ అకాడమీలో డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్‌గా ప్రవీణ, సిద్దిపేట డిఎఫ్‌వోగా కె.శ్రీనివాస్, హన్మకొండ, జనగామ డిఎఫ్‌వోగా జె.వసంత, ములుగు డీఎఫ్‌వోగా కిష్టాగౌడ్, యాదాద్రి భువనగిరి డిఎఫ్‌వోగా పద్మజా రాణి, నిజామాబాద్ డిఎఫ్‌వోగా వికాస్ మీనా, రంగారెడ్డి డిఎఫ్‌వోగా జాదవ్ రాహుల్ కిషన్, నాగర్‌కర్నూలు డిఎఫ్‌వోగా జీ.రోహిత్, మంచిర్యాల డిఎఫ్‌వోగా శివ్ అశీష్ సింగ్, ఖమ్మం డిఎఫ్‌వోగా సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, సంగారెడ్డి డిఎఫ్‌వోగా సి.శ్రీధర్ రావు, చార్మినార్ సర్కిల్ ఫ్లయింగ్ స్క్వాడ్ డిఎఫ్‌వోగా వి.వెంకటేశ్వరరావు, మున్సిపల్ శాఖ అడిషనల్ డైరెక్టర్‌గా ఎం.అశోక్ కుమార్, ఆమనగల్ ఫారెస్ట్ డివిజనల్ అధికారిగా వేణుమాధవ రావు. వికారాబాద్ డిఎఫ్‌వోగా డీవీ రెడ్డి, సూర్యాపేట డిఎప్‌వోగా సతీష్ కుమార్ నియమితులయ్యారు. అలాగే, అరణ్య భవన్ డీసీఎప్‌వోగా శ్రీలక్ష్మి నియమితులయ్యారు.

# సిడిపిఒ పోస్టులకు నేటి నుంచి దరఖాస్తులు

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని మహిళా, శిశు సంక్షేమ శాఖలోని ఛైల్డ్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టు ఆఫీసర్(సీడీపీవో) పోస్టుల భర్తీకి సంబం ధించి నేటి(మంగళవారం) నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నట్టు తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్‌సీ) కార్యదర్శి అనిత రామచంద్రన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 23 సీడీపీవో పోస్టుల భర్తీ కోసం టీఎస్‌పీఎస్‌సీ ఈ నెల 5న నోటిఫికేషన్ నంబర్ 13-2022ను జారీ చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఈ నోటిఫికేషన్‌కు సంబం ధించిన దరఖాస్తులను నేటి నుంచి అక్టోబర్ 10 వరకు ఆన్‌లైన్‌లో స్వీకరించ నున్నట్టు తెలిపారు. పూర్తి వివరాలను కమిషన్ వెబ్‌సైట్‌లో పొందుపర్చినట్టు కార్యదర్శి తెలిపారు. అభ్యర్థులు కమిషన్ వెబ్‌సైట్‌ను చూసి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో సమర్పించాని సూచించారు.

# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సమ్మెను విరమింపచేయాలి

**ముఖ్యమంత్రికి సిపిఎం కార్యదర్శి తమ్మినేని లేఖ**

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. కార్మికుల సమస్యలను పరిష్కరించి వారి సమ్మెను విరమింప చేసేలా చర్యలు తీసుకోవాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు సోమవారం లేఖ రాశారు. సింగరేణిలోని అన్ని విభాగాల్లో సుమారు 25వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని.. బొగ్గు ఉత్పత్తితోపాటు.. సింగరేణి లాభాలు గడించడంలో వారి పాత్ర ప్రధానమైందన్నారు. వీరి సమస్యలపై సింగోణి యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం చేస్తోందని.. దీంతో ఈ ఏడాది ఫిబ్రవరిలో సమ్మెకు సిద్ధమవ్వగా ఫిబ్రవరి 9న జీవో 60 ప్రకారం వేతనాలు పెంపుదల, ఇతర సమస్యల పరిష్కారానికి తాము సిద్ధమని సెంట్రల్ లేబర్ అధికారులతో జరిగిన చర్చల్లో సింగరేణి యాజమాన్యం హామీ ఇచ్చిందని సీఎంకి రాసిన లేఖలో తమ్మినేని గుర్తు చేశారు. ముఖ్యమంత్రిగా ఈ సమస్యపై స్పందించి యాజమాన్యం జోక్యం చేసుకొని వెంటనే సమస్యను పరిష్కరించి సమ్మె విరమించేలా చర్యలు తీసుకోవాలని తమ్మినేని వీరభద్రం లేఖలో కోరారు.

**వేతనాలపై సిఎంకు సిపిఐ కార్యదర్శి కూనంనేని లేఖ**

సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి కె చంద్రశేఖరరావుకు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు సోమవారం లేఖ రాశారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9 నుంచి నరవధిక సమ్మెను ప్రారంభించారని కూనంనేని సీఎంకు రాసిన లేఖలో పేర్కొన్నారు. ఈ అంశంపై సానుకూలంగా స్పందించి సింగరేణి అధికారులకు తగిన ఆదేశాలు జారీచేసి కాంట్రాక్ట్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాల పెంపుకు చొరవ చూపాలని లేఖలో కూనంనేని సాంబశివరావు కోరారు.

# మేడ్చల్‌లో రోడ్డు ప్రమాదం
# ముగ్గురు దుర్మరణం
## బైక్ ఢీకొని ఒకరు, లారీ ఢీకొని ఇద్దరు మృతి




రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన సాయిరాజ్, సారిక (ఫైల్), రోడ్డు దాటుతున్న వ్యక్తి నవీన్‌రెడ్డి మృతదేహం

**మేడ్చల్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** మేడ్చల్‌లో 44వ జాతీయ రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ముగ్గురు దుర్మరణం చెందారు. నడుచుకుంటూ రోడ్డు దాటుతున్న వ్యక్తిని బైక్ ఢీకొట్టికింద పడిపోయిన వాహనదారులపై లారీ దూసుకెళ్లిన ప్రమాదంలో వారి ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి. వివరాల ప్రకారం మెదక్ జిల్లా రామాయంపేట్‌కు చెందిన చకిలం సాయిరాజ్ (25), భార్య సారిక (24)లు నగరంలో నివాసముంటూ సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వినాయక నిమజ్జనం సందర్భంగా వరుసగా మూడు రోజుల సెలవులు రావడంతో శుక్రవారం దంపతులిద్దరు స్వంత గ్రామమైన రామాయంపేట్‌కు వెళ్లారు. వారు ఊరిలో జరిగిన గణేష్ ఉత్స వాలు, నిమజ్జన కార్యక్రమంలో పాల్గొని కుటుంబీకులతో సంతోషంగా గడిపారు. విధుల్లో చేరేందుకు సోమవారం తెల్లవారు జామున నగరానికి బైక్‌పై వారు తిరుగు ప్రయాణమయ్యారు. ఈ క్రమంలో వారు మేడ్చల్ పట్టణంలోని బస్‌డిపో వద్దకు రాగానే తెల్లవారు జామున 5.45 గంటల సమయంలో 44వ జాతీయ రహదారిపై మెల్లగా రోడ్డు దాటుతున్న వక్తిని వీరి బైక్ ఢీకొట్టి ముందుకు వెళ్లి రోడ్డుపై పడిపోయారు. అదే సమయంలో వెనుక నుంచి ఐరన్ లోడ్‌తో వస్తున్న లారి వీరిపై నుంచి దూసుకెళ్లి డివైడర్‌పైకి వెళ్లి ఆగిపోయింది. ఈ ప్రమాదంలో దంపతలిద్దరు నుజ్జునుజ్జయి అక్కడికక్కడే మృతి చెందారు. ద్విచక్ర వాహనం ఢీకొట్టిన పాదచారుడు కూడ రోడ్డుకు మరోపక్క పడి అక్కడిక్కడికక్కడే మృతి చెందాడు. కాగ మృతి చెందిన సాయిరాజ్, సారికకు 7 నెలల క్రితమే వివాహం జరిగింది. వివాహం జరిగిన కొద్ది రోజులకే నవదంపతులు ప్రమాదంలో అకస్మికంగా మృతి చెందడంతో కుటుంబీకులు, బంధుమిత్రులు శోకసముద్రంలో మునిగిపోయారు.

కాగా రోడ్డు దాటుతున్న వ్యక్తిది సిద్దిపేట జిల్లా కొండపాక మండలం రాంపల్లి గ్రామానికి చెందిన నవీన్‌రెడ్డి(34)గా గుర్తించారు. ఇతను మేడ్చల్‌లో ఉంటూ గుండ్లపోచంపల్లిలో ఉద్యోగం చేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. మేడ్చల్ పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# వర్సిటీల్లో నియామకాలకు కామన్ బోర్డు

- సోమవారం శాసనసభలో బిల్లును ప్రవేశ పెట్టిన మంత్రి సబితా ఇంద్రారెడ్డి
- నేడు బిల్లుపై చర్చ
- ఛైర్మన్‌గా తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్
- విద్యా శాఖ, ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శులు సభ్యులు
- కళాశాల విద్య కమిషనర్ మెంబర్ కన్వీనర్
- హెల్త్ యూనివర్సిటీ మినహా 15 వర్సిటీల్లో నియామకాల భర్తీ

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 15 యూనివర్సిటీల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులతోపాటు.. బోధనేతర సిబ్బంది పోస్టుల నియామకాల కోసం కామన్ బోర్డును ఏర్పాటు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జూన్ 23న కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేస్తున్నట్లు ఉత్తర్వులిచ్చిన సంగతి తెలిసిందే. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డును ఏర్పాటు చేయడం కోసం చట్టం చేయడానికి సోమవారం రాష్ట్ర శాసన సభలో విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి బిల్లును ప్రవేశ పెట్టారు. బిల్లుపై నేడు(మంగళవారం) చర్చ జరిగిన అనంతరం బిల్లు కాస్త చట్టం కానుంది. కామన్ ఏర్పాటుకు చట్టం వచ్చినట్టయితే ఇప్పటి వరకు యూనివర్సిటీలకు ఉన్న చట్టాల సవరణ జరగనుంది. కామన్ రిక్రూటమెంట్ బోర్డు ద్వారా యూనవర్సిటీల్లోని బోధన, బోధనేతర సిబ్బంది నియామకాలతోపాటు..



యూనివర్సిటీలకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ కాలేజీల్లోనూ నియామకాలను చేపట్టడానికి అవకాశం ఏర్పడనుంది. కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డులో ఛైర్మన్‌తోపాటు నలుగురు సభ్యులుంటారు. కామన్ బోర్డు ఛైర్మన్‌గా తెలంగాణ ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ కొనసాగుతారు. సభ్యులుగా విద్యా శాఖ కార్యదర్శి, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సభ్యులుగా ఉంటారు. కళాశాల విద్య కమిషనర్ మెంబర్ కన్వీనర్‌గా కొనసాగుతారు. రాష్ట్రంలోని హెల్త్ యూనివర్సిటీ మినహా మిగిలిన 15 రాష్ట్ర యూనివర్సిటీల్లోని బోధన, బోధనేతర సిబ్బంది నియామకం కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా జరపనున్నారు. నియామకాల సమయంలో అవసరమైన ఎక్స్‌ఫర్ట్ మెంబర్స్‌ను నియమించుకునే అవకాశం బోర్డుకు ఉంటుంది. యూనివర్సిటీల వైస్ ఛాన్స్‌లర్లను, అలాగే విద్యారంగ నిపుణులను కూడా కామన్ రిక్రూట్‌మెంట్ బోర్డు మీటింగ్‌లకు ఆహ్వానించే అధికారం కూడా బోర్డుకు ఉంటుందని.. దానికి సంబంధించిన నిబంధనలను కూడా బిల్లులో పొందుపర్చారు. కామన్ బోర్డుకు సంబంధించి నిర్వహణ కోసం ప్రత్యేకంగా కార్యదర్శిని నియమించాల్సి ఉంటుంది. కామన్ బోర్డుకు సంబంధించిన ఫంక్షనింగ్, ఇతర మార్గదర్శకాలను తరువాత ప్రత్యేకంగా జారీ చేయనున్నారు. రాష్ట్రంలోని 15 యూనివర్సిటీలు వేర్వేరుగా నియామకాలు చేపట్టకుండా కామన్ బోర్డు ద్వారా నియామకాలను చేపట్టనున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం, కాకతీయ విశ్వవిద్యాలయం, పాలమూరు, తెలంగాణ, శాతవాహన, మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం, శ్రీపొట్టిశ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం, జవహర్‌లాల్ నెహ్రూ ఫైన్ ఆర్ట్స్ అండ్ ఆర్కిటెక్చర్ యూనివర్సిటీ, ఆర్‌జీయుకేటీ, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయ, హార్టీకల్చర్ యూనివర్సిటీ, వెటర్నరీ యూనివర్సిటీ, ఫారెస్ట్ యూనివర్సిటీ, తెలంగాణమహిళా విశ్వవిద్యాలయం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ వర్సిటీలు ఉన్నాయి.

# మీటర్ల మోసం సహించం

≫ వాడుకుని కూడా అద్భుతంగా విద్యుత్ యారు చేయొచ్చు, యాదాద్రి పవర్‌ప్లాంట్ పూర్తయితే మనకూ విద్యుత్ చౌకగా లభిస్తుందని సిఎం కెసిఆర్ అన్నారు.

**ఏపీ సిఎం చేతిలో కీలుబొమ్మగా ప్రధాని:** పునర్విభజన చట్టం హామీల అమల్లో తెలంగాణకు అన్యాయం చేశారు. విద్యుత్ కేటాయింపుల్లో రాష్ట్రానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని కోరాం. ఇరు రాష్ట్రాల కేటాయింపుల్లో భాగంగా లోయర్ సీలేరు విద్యుత్ ప్రాజెక్టను తెలంగాణకు అప్పగించారు. సింగరేణి కాలరీస్‌పై హక్కుతెలంగాణకే ఉంటుందని మనకి కేటాయించారు. 2014లో ఏపీ సిఎం చేతిలో ప్రధాని కీలుబొమ్మగా మారారు. అప్రజాస్వామికంగా ఏడు మండలాలపై ఆర్డినెన్స్ తెచ్చారు. శాసనసభకు ప్రతిపాదించకుండానే కర్కశంగా 7 మండలాలను ఏపీకి అప్పగించారు. సీలేరు విద్యుత్ ప్రాజెక్టనూ వారికే కేటాయించారు.

**అన్నీ అమ్మేస్తున్నారు:** మన దేశంలో రైళ్లు,ఎల్ఐసి సహా అన్ని రంగాలనూ అమ్మేస్తున్నారు.ఇంకా ఆమ్మేందుకు వ్యవసాయ,విద్యుత్ రంగాలే మిగిలాయి. సంస్కరణల పేరుతో వాటినీ అప్పగించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. రైతుల భూములను కబళించేందుకు కుట్రలు చేస్తున్నారు. కేంద్రం మాటలు వింటే సొంత పొలంలోనే రైతులు కూలీలుగా మారతారు. ధాన్యం కొనాలని కోరితే కేంద్ర మంత్రులు ఎగతాళి చేస్తున్నారు. వైద్య కళాశాల,నవోదయ విద్యాలయం ఇవ్వాలని కోరితే ఒక్కటీ ఇవ్వలేదు.వ్యవసాయ రంగంపై కేంద్రానికి స్పష్టమైన ప్రణాళిక లేదు. నూకలు కూడా ఎగుమతి చేయకుండా నిషేధం విధించారు. కేంద్రం అసమర్థ విధానాలు,దూరదృష్టి లేకపోవడం వల్లే సాగు రంగం సమస్యలో ఉందన్నారు.

**మేకిన్ ఇండియా పూర్తిగా అబద్ధపు ప్రచారం:** బిజెపికి ఎప్పుడూ 50శాతం ఓట్లు రాలేదు. ప్రజాస్వామ్యవాదులు, లౌకికవాదులు ఎంతో బాధపడుతున్నారు. ఇప్పటి వరకు 11 రాష్ట్రాలను కూలగొట్టారు, రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నారు. తెలంగాణలో 3 తోకలున్నాయి. మమ్మల్ని పడగొడతామని అంటున్నారు. మేకిన్ ఇండియా పూర్తిగా అబద్ధపు ప్రచారం, మంజా, జెండాలు, టపాసులు అన్నీ చైనా నుంచే వస్తున్నాయి. అధికార మదం నెత్తికెక్కి ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఒక్క మంచిపైనా చేసిందా? యువత గుండెల్లో రగిలే మంటలు ఆపగలరా? ప్రధాని,కేంద్రమంత్రుల ఆవివేక చర్యలతో దేశం ప్రమాదంలో పడింది. సమయం వచ్చినప్పుడు ప్రజలు తమ బలమేంటో చెబుతారు.

**మరి ఆ బకాయిలు ఇప్పించండి:** ఏపీకి రూ.3వేల కోట్ల విద్యుత్ బకాయిలు, మరో రూ.3వేల కోట్ల వడ్డీ కట్టాలని తెలంగాణకు కేంద్రం చెప్పింది, నెలలో కట్టకపోతే చర్యలుతీసుకుంటామన్నారు. మరి ఏపీ నుంచి తెలంగాణకు రూ.17వేలకోట్లు రావాలి. కృష్ణపట్నం సహా అనేకరంగాల్లో తెలంగాణ వాటా ఉంది. మీరు చెబుతున్న రూ.6వేల కోట్లు మినహాయించుకుని మిగతా మొత్తాన్ని కేంద్రం ఇప్పించాలి.

**'రైతుబంధు' నిజమైన ఉద్దీపన:** గతంలో 20 ఎకరాలున్న రైతు కూడా నగరాలకు వచ్చి కూలిపనులు చేసుకునే పరిస్థితి ఉండేది. టిఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న చర్యలతో రైతుల బాధలు ఇప్పుడే తీరుతున్నాయి. 66 లక్షల మందికి మేం ఇచ్చే రైతుబంధు నిజమైన ఉద్దీపన కార్యక్రమం,రాష్ట్రంలో ప్రస్తుతం 65లక్షల ఎకరాల్లో వరినాట్లు పడ్డాయి. 1.30కోట్ల ఎకరాల్లో సాగు జరుగుతోంది. ఏం చేసైనా సరే తెలంగాణలో ఉచిత విద్యుత్ బంద్ చేయాలని చూస్తున్నారు.

**ఆ బిల్లులు వెనక్కి తీసుకోవాలి:** కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి ఇప్పుడు తెలంగాణపై పడ్డారు. రాష్ట్రానికి రావాల్సి న ఆర్ఈసీ రుణాలు ఆపేందుకు కుట్రలు చేస్తున్నారు. ఉదయ్ పథకంలో చేరాక అనేక ఇబ్బందులు పెడుతున్నారు. ఇది పోరాటాలు,పౌరుషాల గడ్డ, ఇక్కడ మీ పిట్ట బెదిరింపులు పని చేయవు. విద్యుత్ విషయంలో కేంద్రం బండారం బయట పెడతాం, మనం ఇచ్చే పింఛన్లు,రైతుబంధు గురించి కేంద్ర మంత్రికి ఎందుకు అని ప్రశ్నించారు. శీతాకాల సమావేశాలు 20రోజులు జరిపి కేంద్రాన్ని ఎండగడతాం. 10శాతం విదేశీబొగ్గు విధిగాకొనాలని విశ్వగురు చెబుతున్నారని ప్రధాని నరేంద్రమోడీని తప్పుపట్టారు. రూ.4వేలకు వచ్చే సింగరేణి బొగ్గు వదిలి రూ.30వేలకు వచ్చే బొగ్గు కొనాలా?కేంద్రం ప్రవేశపెట్టిన విద్యుత్ విధానం వల్ల అంధకారంలోకి వెళ్తున్నాం,అనేక బిల్లులు తెచ్చారు. జనం ఉద్యమించడంతో వెనక్కి తీసుకున్నారు.విద్యుత్ విధానాన్నివెంటనే ఉపసంహరించుకోవాలని కేంద్రాన్ని కోరుతున్నాం, ఆ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

# విభజన అంశాలపై 26,27 తేదీలలో ఢిల్లీలో మీటింగ్
## తెలుగు రాష్ట్రాల సిఎస్‌లకు కేంద్ర హోమ్‌శాఖ లేఖలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు12:** ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలోని అంశాలపై కేంద్ర హోమ్ శాఖ ఈనెల 26,27 తేదీలలో సమావేశం నిర్వహించనుంది. ఈ మేరకు తెలుగు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు సమీర్‌శర్మ, సోమేశ్‌కు మార్‌లకు కేంద్రహోంమంత్రిత్వ శాఖ సోమవారం లేఖలు రాసింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో పేర్కొన్న అంశాలు,వాటి అమలు,ఇంకాఅమలుకు నోచుకోని అంశాలఅమలు, తదితర అంశాలపై కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ ఇరు రాష్ట్రాలతో చర్చలు జరుపుతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో రాష్ట్ర విభజన చట్టంలోని ఇంకాఅమలు కాని అంశాలపై చర్చకు కేంద్ర హోమ్‌శాఖ సిద్ధమైంది. ఈ దిశగా ఈనెల 26, 27 తేదీలలో ఇరురాష్ట్రాలతో సమావేశంకావాలని కేంద్ర హోమ్ శాఖ కార్యదర్శి నిర్ణయించారు. ఈ మేరకు ఇరు రాష్ట్రాల సిఎస్‌లకు లేఖలు రాశారు. విభజన చట్టంలోని పెండింగ్ అంశాలపైనే ఈసమావేశంలో చర్చ జరగనున్నట్లు సమాచారం. ఈ నెల 3న జరిగిన దక్షిణాది రాష్ట్రాలకు చెందిన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశానికి సిఎం కెసిఆర్ హాజరుకాలేదు.తన బదులు రాష్ట్ర మంత్రిని,సిఎస్ సోమేశ్‌కుమార్, ఇతర ఉన్నతాధికారులను పంపారు. గతేడాది నవంబర్ 14న ఏపీలోని తిరుపతిలో జరిగిన సదరన్‌జోనల్ కౌన్సిలింగ్ సమావేశానికి కూడా సిఎం కెసిఆర్ హాజరుకాలేదు. ఈ నేపథ్యంలో ఈనెల 26,27 తేదీలలో ఏపీ విభజన చట్టంలోని అంశాలపై కేంద్ర హోమ్‌శాఖ నిర్వహిస్తున్న సమావేశం ప్రాధాన్యాన్ని సంతరించుకుంది.మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విభజన చట్టంలోని హామీల అమలుగురించి ప్రతిసమావేశం లోనూ కేంద్రాన్ని నిలదీస్తోంది. తెలంగాణ నుంచి రావాల్సి న బకాయిల గురించి, 9,10 షెడ్యూల్‌లోని ఇంకా పూర్తి కాని సంస్థల విభజన అంశాన్ని లేవనెత్తుతోంది.

# గణేష్ మండపాల వద్ద మహిళలతో అనుచిత ప్రవర్తన
# 240 మంది ఆకతాయిలకు జైలు శిక్ష, జరిమానా

**హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త:** జంట నగరాలలో ఇటీవల ముగిసిన గణేష్ నవరాత్రుల సందర్భంగా నగర వ్యాప్తంగా ఆయా ప్రాంతాలలో మండపాలకు వచ్చిన మహిళా భక్తులతో అనుచితంగా ప్రవర్తించిన 240 మంది ఆకతాయిలను షీ బృందాలు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని, కోర్టులో హాజరు పరచగా ఈ కేసుల తీవ్రతను విచారించిన ఎర్రమంజిల్ కోర్టు వీరికి రెండు రోజుల నుంచి పది రోజుల వరకు జైలు శిక్షతోపాటు తలా 250 రూపాయల జరిమానా విధించింది. గణేష్ నవరాత్రుల సందర్భంగా మహిళల రక్షణ కోసం ఆయా ప్రాంతాలలో షీ బృందాల పోలీసులు మఫ్టీలో కాపుకాయగా అనేకచోట్ల మహిళలతో అనుచితంగా ప్రవరిస్తూ 240 మంది ఆ కతాయిలు దొరికిపోయారు. ఈ సందర్భంగా వీరిని పట్టుకున్న షీ బృందాల పోలీసులు పక్కా సాక్ష్యాలతో కేసులు నమోదు చేశారు. అనంతరం ఆకతాయిల కుటుంబాల కు సమాచారం అందించి వీరందరిని సోమవారం ఎర్రమంజిల్‌లోని కోర్టుకు తరలించారు. ఈ కేసును విచారించిన కోర్టు ఆకతాయిలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు 240 మందికి రెండు రోజుల నుంచి పది రోజుల జైలు శిక్షతో పాటు తలా 250 రూపాయల జరిమానాను విధించింది. 240 మంది ఆకతాయిలకు ఒకేసారి జైలు శిక్ష పడిన ఘటన సిటీ పోలీసు విభాగంలో ఇదేతొలిసారి కావడంతో దీనిపై కొత్వాల్ ఆనంద్ స్పందిస్తూ షీ బృందాలను అభినందించారు. ఆకతాయిలను పట్టు కోవడంలో విశేషంగా కృషిచేసిన పోలీసు బృందాలను ఆయన అభినందించారు. ఈసందర్భంగా అదనపు పోలీసు కమిషనర్ (సిట్ అండ్ క్రైం) ఏ.ఆర్ శ్రీనివాస్, షీ బృందాలకు నాయకత్వం వహిస్తున్న అదనపు డిసిపి శిరీష రాఘవేంద్రలను కొత్వాల్ ప్రత్యేకంగా కొనియాడారు. భవిష్యత్తులోనూ షీ బృందాలు ఇలాంటి పనితీరు కనబర చాలని ఆయన ఆకాంక్షించారు.




## డిఎఫ్ఇ ఫార్మా సెంటర్‌ను ప్రారంభించిన మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,సెప్టెంబరు12:** అంతర్జాతీయ ఫార్మాదిగ్గజం డిఎఫ్ఇ ఫార్మాకు చెందిన కొత్త కేంద్రాన్ని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సోమవారం ప్రారంభించారు. నగరంలోని జీనోమ్ వ్యాలీలో ఏర్పాటైన ఈ సెంటర్‌తో ఫార్మా సంస్థలకు లెక్కలేనని ప్రయోజనాలు దక్కనున్నాయి. ఫార్మా రంగంలో నగరానికి చెందిన ఫార్మా కంపెనీలు ఫస్ట్ టైమ్ రైట్ ఔషధాలను ఉత్పత్తి చేయడం, వాటిపై పేటెంట్లు పొందడం వంటి విషయాల్లో డిఎఫ్ఈ ఫార్మా నూతన కేంద్ర తోడ్పాటును అందించనుంది. క్లోజర్ టూ దఫార్ములేషన్ ప్రాతిపదికగా ఈ కేంద్రం పని చేయనుంది.

తెలంగాణలో తన కేంద్రాన్ని ఏర్పాటు చేసే దిశగా ఇటీవలి కెటిఆర్ విదేశీ పర్యట నలో డిఫ్ఈ ఫార్మా ఒప్పందం కుదుర్చుకుంది.

# జిహెచ్ఎంసి మినహా మున్సిపాలిటీలలో.. కో ఆప్షన్ సభ్యుల సంఖ్య ఐదు నుంచి పదికి పెంపు

### ఆజామాబాద్ నివాసితులందరికి శాశ్వత హక్కులు
### ఏడు బిల్లులకు సభ ఆమోదం

**హైదరాబాద్, సెప్టెంబరు 12 ప్రభాతవార్త:** అసెంబ్లీ వర్షాకాల సమావేశంలో భాగంగా రెండవరోజు శాసనసభలో ఏడు బిల్లులను ప్రవేశపెట్టారు. సమావేశం కాగానే మాజీ ఎమ్మెల్యే భూపతిరావు మృతికి సంతాపాన్ని ప్రకటించిన అనంతరం ప్రభుత్వం బిల్లులను ప్రవేశపెట్టింది. తెలంగాణ వస్తువుల, సేవల పన్ను బిల్లు ముఖ్యమంత్రి కెసిఆర్ తరుపున మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రవేశపెట్టారు. అదేవిధంగా ఆజామాబాద్ పారిశ్రామిక ప్రాంతం లీజుల సమాప్తి, క్రమబద్ధీకరణకు సంబందించి బిల్లులకు సంబంధించి సవరణ కోరుతూ మంత్రి కెటిఆర్ ప్రవేశపెట్టారు. అదేవిధంగా తెలంగాణ పురపాలక సవరణ బిల్లును సైతం మంత్రి ప్రవేశపెట్టారు.

తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ వయస్సుకు సంబంధించి బిల్లును మంత్రి హరీశ్‌రావు ప్రవేశపెట్టారు. తెలంగాణ అటవీ శాస్త్ర విశ్వవిద్యాలయ బిల్లును అటవీశాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, తెలంగాణ విశ్వవిద్యాలయాల ఉమ్మడి నియామక బోర్డు బిల్లును మంత్రి సబితా ఇంద్రారెడ్డి, తెలంగాణ మోటార్ వాహనాలపై పన్ను సవరణకు సంబంధించిన బిల్లును మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌లు ప్రవేశపెట్టారు. కాగా ఈ బిల్లులకు సభ ఆమోదం తెలిపింది.

రాష్ట్ర వ్యాప్తంగా జిహెచ్ఎంసి మినహాయించి రాష్ట్రంలోని అన్ని పురపాలక కార్పొరేషన్ విషయంలో, ప్రస్తుతం ఉన్న కో ఆప్షన్ సభ్యుల సంఖ్యను ఐద నుంచి పదికి పెంచడం కోసం తెలంగాణ పురపాలిక చట్టాన్ని సవరించారు. 2019లోని 5(4),5(5)లను సవరణలు చేపట్టనున్నారు. అదేవిధంగా 2019 లోని 11వ చట్టంలో ఉన్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, లోకసభ సభ్యులు, రాజ్యాసభ సభ్యులు పదవి రీత్యా సభ్యుల్యగా ఉండనున్నారు. తెలంగాణ పురపాలక చట్టం 2019 20(1) ఛైర్‌పర్సన్‌లు, మేయరు, వైఎస్ ఛైర్మన్, డిప్యూటీ మేయర్‌ల ఎన్నికల్లో రాజ్యసభ్యుడిని చేర్చలేదని, అందుకే ప్రస్తుతం సవరిస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వం నుంచి లీజుకు తీసుకున్న భూమితో హైదరాబాద్ జిల్లా ఆజామాబాద్ పారిశ్రామిక ప్రాంతంలో ఉన్నవారికి శాశ్వత హక్కులు కల్పించనుంది. దీనికి సంబంధించి సవరణ బిల్లును మంత్రి కెటిఆర్ ప్రవేశపెట్టారు. 1992 చట్టంలోని 15వ చట్టం కింద హక్కులను కల్పిస్తుంది. కౌలు ముగింపు, చుట్టు పక్కల ప్రాంతాలలో పెద్దో సంఖ్యలో నివాసరం సముదాయాలు వచ్చాయి. చాలా యూనిట్లు వాటి నిర్వహణ నిలిపివేయగా, కొత్త యూనిట్ల సేవలు చేస్తున్నారు. నివాసం ఉంటున్న వ్యక్తులందరి ప్రయోజనాలను కాపాడుకునేందుకు విలువైన భూమిని ద్రవ్యంగా మార్చుకోవడం అవసరం భావించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అజామాబాద్ పారిశ్రామిక ప్రాంతంలోని నివాసితులందరికి శాశ్వతపు కమతపు హక్కులను ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. దీని కోసం 1992 శాసనం ద్వారా సవరణ చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు.

# తిరుపతి శివార్లలో అదుపుతప్పిన మినీ బస్సు
## హైదరాబాద్ వాసులకు గాయాలు

**తిరుపతి,సెప్టెంబర్ 12ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రాల సందర్శనకు వాహనంలో వచ్చిన తెలంగాణా హైదరాబాద్ వాసుల వాహనం సోమవారం సాయంత్రం తిరుపతి నగరశివార్లలో అదుపుతప్పి బోల్తా పడింది. తిరుపతి శివార్లలోని బాలాజీపాలడైరీ సమీపంలో జరిగిన ఈ సంఘటనలో హైదరాబాద్ వాసులు క్షతగాత్రులయ్యారు. హైదరాబాద్ వాసులు పద్మ, రాము, కుమార్, మంజుల, ప్రమీల, నీల, హైందవి, విష్ణుశ్రీ,వెంకటేశ్వర్లు, కల్పన, నికిత,గీత, లింభాలేశ్వరి తదితరులతో వాహనంలో తిరుమలకు వచ్చారు. ముందుగా కాణిపాకం వినాయకుని దర్శించుకున్నారు. తిరుపతికి వస్తుండగా బాలాజీడైరీ వద్ద వాహనం అదుపుతప్పి బోల్తాపడటంతో స్వల్పగాయాలకు గురయ్యారు. క్షతగాత్రులను పోలీసులు రుయాకు తరలించారు.


**PUBLIC NOTICE**

The General public is hereby informed that our client Shriram City Union Finance Limited, Direct Channel, Himayathnagar Hyderabad, is dealing with financing business in the course of business **SMT.SAKUBAI BHAGWAT SAGARE W/O SRI BHAGWAT SAGARE** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e., **SCHEDULE OF THE PROPERTY** All that part and parcel of the open Plot Bearing No.171/ Southpart admeasuring an area of 240 square Yards or equivalent ro 200.64 Square Meters in Survey Nos. 739, 740/A, 726/L /3, 737/A/5, 726/L1/A, 726/AHA/1, 737/A/5 741/A/2, 726/DHA/1, 726/2/RU/14/A, 726/SHA/4, 726/RU15, 726/RU14/2, 726/U2, 726/C/11, 726/G2/3/3, 741/A/1, 726/G2/3/2, 737/A6, 727/B1, 726/N, 742/C, 743/A, 726/2/G/21/B, 726/M2, 741/B2, 742/B, 743/C Approval Layout vide T.L.P.No. 08/2021/H by the Director of Town and Country Planning Government of Telangana, Hyderabad situtaed at "SPECTRA GALAXY", Yadadri" Masaipet Village, Yadagirigutta Mandal, Yadadri-Bhuvanagiri District and bounded by : North : Plot No. 171/Northpart. South : 33'-0" Wide Road. East : Plot No.170. West: 33'-0" Wide Road. towards security for the loan availed by him, If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**K. NAGA SRI VALLI**
Advocate,
HIG II Block No..8, Flat no. 5
Baghlingampally,
Hyderabad500044
Email:Nagasri valli@yahoo.co.in
Mobile: 9395375845


# రైళ్లలో చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు
## రూ.4.53 లక్షల విలువగల సొత్తు స్వాధీనం

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 12 ప్రభాతవార్త** గుంతకల్లు రైల్వే పోలీసు జిల్లా పరిధిలోని, ఆధోని రైల్వే స్టేషన్‌లో ఆదివారం సాయంత్రం రైల్వేపరిసరాలు చోరీలకు పాల్పడుతున్న ఎన్. రామాంజి అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని నుంచి రూ.4.53 లక్షల విలువగల బంగారు ఆభరణాలను, మొబైల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నట్లు ఐఆర్‌పి బివి నగేష్‌బాబు తెలిపారు. రైల్వే ఎస్పీ అజితా వేజెండ్ల, డిఎస్ఆర్‌పి షేక్ అబ్దుల్ అజీజ్, ఐఆర్‌పి బివినాగేష్ బాబుల ప్రత్యేక పర్యవేక్షణలో, అనంతపురం పట్టణం విద్యరణ్యనగర్‌కు చెందిన రామాంజీ, చెడు వ్యసనాలకు బానిస అయి దొంగతనాలు చేయడం మొదలు పెట్టాడు. ప్రస్తుతం రూ.3లక్షల, 93వేల, 750ల విలువ గల 75 గ్రాముల బంగారు గొలుసులను,మొత్తం రూ.4లక్షల, 53వేల, 750ల విలువగల సొత్తును స్వాధీనం చేసుకున్నామన్నారు.

# రాత్రి 10 తర్వాత 'సౌండ్'లు బంద్
## పబ్బులకు హైకోర్టు ఆదేశం
### బడులున్నచోట పబ్‌లకు అనుమతేమిటంటూ అబ్కారీశాఖకు తాఖీదులు

హైదరాబాద్, సెప్టెంబరు 12, ప్రభాతవార్త: జంట నగరాలు, శివార్లలో వున్న పబ్‌ల వల్ల ఆయా ప్రాంతాలలో చోటుచేసుకుంటున్న న్యూసెన్స్‌పై హైకోర్టు తీవ్రంగా స్ప oదించింది. ఈ విషయమై దాఖలైన పిటిషన్లను ఇప్పటివరకు విచారించిన న్యాయస్థానం సోమవారం మరోమారు విచారించి దీనిపై ఘాటుగా వ్యాఖ్యలు చేసింది. జనావాసాలు, పాఠశాలలు వున్న చోట పబ్‌లకు ఎలా అనుమతులు ఇచ్చారని అబ్కారీ శాఖను ప్రశ్నించింది. అబ్కారీ శాఖ నిబంధనలకు ఇది విరుద్ధం కాదా అని ఈ సం దర్భంగా ధర్మాసనం ప్రశ్నించింది. అనేక పబ్‌లు నిబంధనలను అతిక్రమిస్తూ తెల్లవార్లూ నడవడం వల్ల ఆయా ప్రాంతాలలో తలెత్తుతున్న ఇబ్బందులు, అక్కడి ప్రజలు పడుతున్న అవస్థలపై మీ సమాధానం ఏమిటనీ హైకోర్టు అబ్కారీ, పోలీసు శాఖలను ప్రశ్నించింది. నిబంధనలు ఉల్లంఘించిన పబ్‌లపై ఇప్పటి వరకు నమోదు చేసిన కేసుల గురించి ధర్మాసనం ఆరా తీసింది. జనావాసాల మధ్య పబ్‌లకు అనుమతులు ఇవ్వడం సరైంది కాదని, ఇటువంటి పబ్‌లలో అనేకసార్లు అసాంఘీక కార్యకలా పాలు వెలుగు చూస్తున్నాయని, నిత్యం హోరెత్తించే డ్యాన్స్‌లతో పాటు పెద్ద పెద్ద శబ్దాలతో డిజెలు నిర్వహిస్తుండడం వల్ల తమకు తీవ్ర అసౌకర్యం కలుగుతుందని, ఇక పబ్‌లు మూతపడ్డ తరువాత ఇందులోకి వచ్చిన జంటలు, మద్యం మత్తులో తూలుతూ సమీప కాలనీలలోని ప్రజలకు అసౌకర్యం కలిగిస్తున్నారని దాఖలైన పిటిషన్ల పైనా హైకోర్టు విచారించింది. పబ్‌లలో మద్యం, ఆహార పదార్థాల సరఫరాకు మాత్రమే అనుమతి వుందని, అయితే ఎలాంటి అనుమతులు లేకున్నా అర్ధరాత్రి వరకు డిజెలు నిర్వహిస్తుండడం, యువతీ యువకులు



అసభ్యకరంగా డ్యాన్స్‌లు చేస్తుండడం వల్ల ఇతరులకు ఇబ్బందిగా వుందని పిటిషన్లు దాఖలు కాగా వీటిపై హైకోర్టు వి చారించి కీలక ఆదేశాలు జారీచేస్తూ రాత్రి పది గంటల తరువాత ఏ పబ్‌లో కూడా ఎలాంటి శబ్దం వినిపించకూడదని, కేవలం మద్యం సరఫరా మాత్రమే జరగాలని ఆదేశించింది. అసలు ఎన్ని పబ్‌లకు అనుమతులు ఇచ్చారు...? ఇందులో నిబంధనలతో పనిచేస్తున్నవి ఎన్ని...? తరచూ నిబంధనలను ఉల్లంఘిస్తున్నవవి ఎన్ని...? అనే దానిపై పూర్తి వివరాలతో కూడిన నివేదిక ఇవ్వాలని అబ్కారీ శాఖను న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ విషయమై పోలీసులు కూడా సమగ్ర నివేదిక ఇవ్వాలని పే ర్కొంది. హైదరాబాద్, సైబరా బాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్లకు దీనిపై తాఖీదులను హైకోర్టు జారీ చేసింది. ధ్వని నియంత్రణకు సంబంధించి సమయ పరిమితి, ఇతర నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో...? పూర్తి నివేదికలు ఇవ్వాలని ట్రై కమిషనరేట్లను హైకోర్టు ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను ఈ నెల 26వ తేదీకి వాయిదా వేసింది.


**తెలంగాణ ప్రభుత్వం**
**ప్రాథమిక ప్రకటన**

నెం. 43/2022 తేది: 30.08.2022
నెం. జి/745/2022 తేది: 30.08.2022

(భూసేకరణ చట్టం-రూల్ 19 మరియు విభాగము 11(1) సబ్ రూల్ (1) యందు భూసేకరణ, పునరుపాధి, మరియు పునరావాసంలో హేతు బద్ధమైన మరియు పారదర్శక పరిహారాన్ని పొందే హక్కు చట్టము 2013)

తెలంగాణ ప్రభుత్వానికి/మహాత్మాగాంధీ కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ పథకం MAJOR-06 on D-8 కెనాల్ కొరకు భూమి ఎకరములు 7-18 గుంటలు వనపర్తి జిల్లాలో పాన్‌గల్ మండలంలో గల పాన్‌గల్ గ్రామము పరిమితిలో అవసర నిమిత్తం సేకరించనైనది. భూసేకరణ పునరుపాధి పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టం నెం. 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతుబద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీ చేయనైనది.

పైన పేర్కొన్న ప్రాజెక్టు కోసం వనపర్తి జిల్లా పాన్‌గల్ మండలంలో గల పాన్‌గల్ గ్రామముల మరియు ప్రామాణిక కొలత కంటే తక్కువ (ఎకరములు 7-18 గుంటలు) కొలిచే డివిజన్ భూమి, దీని వివరాల వివరణ ఈ క్రింది సముపార్జన కోసం ప్రతిపాదించబడినట్లు తెలియజేయబడింది.

**షెడ్యూల్**

| క్ర. సం. | సర్వే నెం. | పట్టా వర్గీకరణం | భూ వర్గీకరణం | భూసేకరణ క్రింద తీసుకోబడిన విస్తీర్ణం | పట్టాదారు పేరు/ అనుభవదారు పేరు | సరిహద్దులు ఉ | ద | తూ | ప |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 |
| 1 | 143 | పట్టా | మెట్ట | 3-16 | పి.లక్ష్మీకాంతరెడ్డి తండ్రి : చంద్రారెడ్డి | 140 | 142, 144 | VB | 142 |
| 2 | 142 | పట్టా | మెట్ట | 0-28 | పి.చంద్రకళ భర్త: పి.లక్ష్మీకాంతరెడ్డి | 143 | 144, 145 | 144 | 124 |
| 3 | 140 | పట్టా | మెట్ట | 1-27 | పి.నారాయణరెడ్డి తండ్రి : మాణిక్యరెడ్డి | 139 | 143 | 137 | 126 |
| 4 | 137 | పట్టా | మెట్ట | 1-27 | పి.నారాయణరెడ్డి తండ్రి : మాణిక్యరెడ్డి | VB | 140 | VB | 138, 139, 140 |
| | | | మొత్తం | 7-18 | | | | | |

| చెట్లు | | | నిర్మాణములు | | |
|---|---|---|---|---|---|
| సర్వే నెం. | చెట్ల వివరములు | చెట్ల సంఖ్య | సర్వే నెంబర్లు | వర్గము | విస్తీర్ణం |
| 140 | మామిడి చెట్లు | 35 | - | - | - |
| 143 | మామిడి చెట్లు | 45 | | | |

భూసేకరణ, పునరావాస, పునఃస్థాపనలో పారదర్శకత మరియు సముచిత నష్టపరిహారం హక్కు చట్టము 2013 (చట్టం 30/20 సెక్షన్ 11(1) మరియు తెలంగాణ రాష్ట్ర భూసేకరణ, పునరావాస, పునస్థాపన, పారదర్శకత మరియు సముచిత నష్టపరిహారం నియమావళి 2014 రూల్ 19(1)ని అనుసరించి సంబంధిత వ్యక్తులందరి దృష్టికి ఇట్టి విషయాన్ని తెస్తూ ఈ ప్రకటన జారీ చేయడమైనది.

సదరు చట్టములోని సెక్షన్ 12లో గల అధికారాలను అనుసరించి జిల్లా కలెక్టర్, వనపర్తిగారు, ప్రత్యేక ఉప కలెక్టర్, ఆర్.ఎల్.ఐ.యస్.పి. యూనిట్-2, పెబ్బేరు మరియు వారి సిబ్బందికి సదరు భూమిలో ప్రవేశించి సర్వే మరియు ఇతర పనులు చేపట్టుటకు అధికార మివ్వనైనది. ఇట్టి భూసేకరణకు అవసరమైన భూముల యొక్క నక్షా సదరు కార్యాలయము నందు కార్యాలయపు పనివేళలలో పరిశీలించవచ్చు.

సదరు చట్టములోని 11(4) అనుసరించి కలెక్టర్‌గారు అనుమతి లేకుండా షెడ్యూల్‌లో ప్రకటించిన భూములకు సంబంధించి క్రయ విక్రయాలు లేదా ఏ విధమైన లావాదేవీలు జరుపరాదని తెలియజేయడమైనది.

సదరు చట్టములోని సెక్షన్ 15 ననుసరించి ప్రతిపాదిత భూసేకరణ పై ఏమైన అభ్యంతరములుగాని, ఆక్షేపణలుగాని ఉన్న యెడల సంబంధిత వ్యక్తులు ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 60 (అరువై) దినములలోగా ప్రత్యేక ఉప కలెక్టర్, ఆర్.ఎల్.ఐ.యస్.పి. యూనిట్-2, పెబ్బేరు, H.Q.at వనపర్తి గారి ఎదుట అభ్యర్థనలు దాఖలు చేసుకొనవచ్చును.

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ భూసేకరణ ఆర్.ఎల్.ఐ.ఎస్.పి., యూనిట్-2, పెబ్బేరు
సం/-అదనపు కలెక్టర్, వనపర్తి
సం/-జిల్లా కలెక్టరు వనపర్తి

DIPR R.O.NO: 629/LA/PP/Advt/Pub/2022-23



**తెలంగాణ ప్రభుత్వం**
**జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ విభాగము ఖమ్మం**
**55/2022–23 to 59/2022-23 (3rd Call) of DPRE, PIU Khammam**

ఈ దిగువసంతకందారుచే GPGF పథకము క్రింద ఖమ్మంజిల్లా పరిధిలో 05 అభివృద్ధి పనులకు అంచనా విలువ రూ. 29.10 లక్షలుగాను రిజిస్టర్డ్ కాంట్రాక్టర్ల నుండి ఆన్‌లైన్ టెండర్లు ఈ దిగువ సంతకందారుచే పిలువబడుచున్నవి. ECV, EMD ఇతర వివరములు, https://tender.telangana.gov.in/ నందు తేది: 12.09.2022 నుండి లభించును. భవిష్యత్తులోఏవైనా సవరణలు, నిబంధనలలో మార్పులువున్నచోపై వెబ్‌సైట్ నందు మాత్రమే ప్రచురించబడును. సంప్రదించవల్సి న ఫోన్ నెంబర్: 8897138411.

సం/-. జిల్లా పి.ఆర్. ఇంజనీర్, PIU డివిజన్, ఖమ్మం.

DIPR.No.1544-DP/CL/Advt/1/2022-23 తేదీ: 12.09.2022










# కృష్ణంరాజుకు కన్నీటి వీడ్కోలు



సీనియర్ నటుడు, రెబల్‌స్టార్ కృష్ణంరాజు అంత్యక్రియలు సోమవారం అభిమానులు, కుటుంబ సభ్యులు, ఫిల్మ్‌ఇండస్ట్రీ ప్రముఖుల కన్నీటి వీడ్కోలు మధ్య జరిగాయి.. సోమవారం మధ్యాహ్నం వరకు కృష్ణంరాజుభౌతిక కాయాన్ని అభిమానుల సందర్శనార్థం ఆయన ఇంటి వద్దనే ఉంచారు. సాయంత్రం ప్రభుత్వ లాంఛనాలతో కృష్ణంరాజు అంత్యక్రియలు జరిగాయి.. మెయినా బాద్, కనకమామిడి ఫామ్‌హౌస్‌లో ఆయన పార్ధివదేహానికి ప్రభాస్ సోదరుడు ప్రబోధ్ అంత్యక్రియలు







నిర్వహించారు.. అధికారిక లాంఛనాల్లో భాగంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి, కృష్ణంరాజుకు గన్ సెల్యూట్ చేశారు. కాగా అభిమాన నటుడి పార్ధివదేహాన్నికడసారి చూసేందుకు ఫామ్‌హౌస్‌కు భారీగా తరలివచ్చారు. సినిమా ప్రముఖులు, అభిమానులు, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.. భద్రతా కారణాల దృష్ట్యా అభిమానులను, ఇతరులను అంత్యక్రియలు జరుగుతున్న ఫామ్‌హౌస్‌లోకి పోలీసులు అనుమతించలేదు.







కృష్ణంరాజుకు 'మెగా 154' టీం ఘననివాళి

## సూపర్‌స్టార్ మాసీ రగ్డ్ అవతార్‌లో..

సూపర్‌స్టార్ మహేష్‌బాబు, ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ ఎస్ఎస్ఎంబి 28 చిత్రం కోసం కలిశారు.. తాత్కాలికంగా ఎస్ఎస్ఎంబి 28 అని టైటిల్ పెట్టారు. కాగా ఈచిత్రంలో మహేష్ సరసన హీరోయిన్‌గా పూజాహెగ్డే నటిస్తోంది.. తాజా సమాచారం ప్రకారం.. సోమవారం హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో ఈసినిమా ప్రిన్సిపల్ ఫొటోగ్రఫీ అధికారికంగా ప్రారం



భించారు.. ఈమేరకు నిర్మాత నాగవంశీ తన సోషల్‌మీడియా ద్వారా ఒక ఫొటోను షేర్‌చేశారు. ఎపిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ సోమవారం ప్రారంభమైందని అన్నారు. మాసీ, రగ్డ్ అవతార్‌లో సూపర్‌స్టార్ మహేష్‌బాబు ఉన్నట్టు తెలిపారు. అంతేకాదు ఇంకా ఇలాంటి సర్‌ప్రైజ్‌ల కోసం వేచిఉండండి అంటూ పేర్కొన్నారు.. మరిన్ని వివరాలు త్వరలో తెలియజేస్తామని అన్నారు. హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌పై ఈచిత్రం రూపొందుతోంది.. థమన్ సంగీతం అందిస్తున్నారు.

## 'గాడ్‌ఫాదర్' నుంచి సత్యదేవ్ లుక్



మెగాస్టార్ చిరంజీవి క్రేజీ ప్రాజెక్టు గాడ్‌ఫాదర్‌కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు. బాలీవుడ్ స్టార్‌హీరో సల్మాన్‌ఖాన్ ఈ మూవీలో పవర్‌ఫుల్ రోల్‌లో కన్పించనున్నారు. చిరంజీవి పాత్రను పరిచయం చేస్తూ ఇటీవల విడుదలైన గ్లింప్స్, టీజర్‌నకు మంచి స్పందన వచ్చిన సంగతి తెలిసిందే.. సోమవారం ఈసినిమాలో సత్యదేవ్ పాత్ర లుక్‌ను విడుదల చేశారు.. ఇందులో సత్యదేవ్, జేదేవ్ పాత్రను పోషిస్తున్నారు.. ఫస్ట్‌లుక్‌లో రాజకీయ నేతగా చాలా హుందాగా కన్పించారు. ఈచిత్రంలో నయనతార, పూరిజగన్నాధ్, ఇతర ముఖ్యపాత్రలు పోషిస్తు న్నారు.. మోహన్‌రాజా దర్శకత్వం వహిస్తున్న ఈచిత్రాన్ని ఆర్‌బి చౌదరి, ఎన్వీ ప్రసాద్ నిర్మిస్తున్నారు.. కొణిదెల సురేఖ సమర్పిస్తున్నారు.. భారీస్థాయిలో ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబర్ 5న దసరా కానుకగా ఈచిత్రం విడుదల కానుంది.

## ప్రీరిలీజ్ ఈవెంట్‌కు రంగం సిద్ధం

విలక్షణ చిత్రాల తర్వాత హీరో సుధీర్‌బాబు ప్రముఖ దర్శకుడు ఇంద్రగంటి మోహనకృష్ణతో చేస్తున్న చిత్రం 'అ అమ్మాయిగురించి మీకు చెప్పాలి'... సెప్టెంబర్ 16న ఈచిత్రం విడుదల కానుంది.. ఈచిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటించింది.. రిలీజ్ డేట్ దగ్గర పడటంతో ప్రీరిలీజ్





ఈవెంట్‌కు మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం 6గంటలకు హైదరాబాద్‌లోని జెఆర్‌సి కన్వెన్షన్స్‌లో ఈ కార్యక్రమం జరగనుంది.. ముఖ్యఅతిథిగా ఎవరనేదానిపై క్లారిటీ రావాల్సి ఉంది.. రొమాంటిక్ డ్రామాలో రూపొందుతోంది. మైత్రీ మూవీ మేకర్స్‌తో కలిసి బెంచ్‌మార్క్ స్టూడియోస్ బ్యానర్‌పై ఈసినిమాను నిర్మిస్తున్నారు.. వివేక్ సాగర్ సంగీతం అందిస్తున్నారు.

## చాలా బాగుంది.. సాంగ్ రిలీజ్

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం వరుస సినిమాలతో దూసుకుపోతున్నారు. రాజావారు రాణిగారు. ఎస్ఆర్ కల్యాణ మండపం , సమ్మతే చిత్రాలతో అలరించిన ఆయన హీరోగా ఇపుడు 'నేను మీకు బాగా కావాల్సిన వాడిని' అనే చిత్రం విడుదలకు సిద్ధమవుతోంది. కోడి రామకృష్ణ కుమార్తె కోడి దివ్యదీప్తి నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.. ఈసినిమాకు శ్రీధర్ గాదే దర్శకత్వం వహిస్తున్నారు. ఈమూవీకి మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈసినిమా



పాటలకు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈచిత్రం నుంచి చాలా బాగుంది.. అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.. ఈ పాట వింటుంటే ఇది మెలోడీ సాంగ్ అని అర్థమవుతోంది.. అలాగే ఈ ట్రైలర్‌కు కూడ మంచి స్పందన వచ్చింది.. కిరణ్ ఈసినిమాలో క్యాబ్ డ్రైవర్‌గా కన్పించనున్నారు. ప్రముఖ దర్శకుడు, నటుడు ఎస్వీకృష్ణారెడ్డి ఈసినిమాలో కన్పిస్తున్నారు. కిరణ్ అబ్బవరంతోపాటు కొరియోగ్రాఫర్ బాబా భాస్కర్ కూడ కన్పించనున్నారు. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈచిత్రంలో కిరణ్‌కు జోడీగా సంజనా ఆనంద్ హీరోయిన్‌గా నటించింది.. కమర్షియల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం ఈనెల 16న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

## 'నేను స్టూడెంట్ సార్'



స్వాతిముత్యం సినిమాతో అరంగేట్రం చేస్తున్న యంగ్ హీరో బెల్లంకొండ గణేష్ తన రెండో సినిమాను ఎస్వీ2 ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌లో చేస్తున్నారు.. బ్యానర్ నుంచి ప్రొడక్షన్ నెంబర్2గా వస్తున్న చిత్రమిది.. తొలిచిత్రం నాంది విమర్శకుల ప్రశంసలు అందుకోవటంతోపాటు కమర్షియల్‌గా విజయవం తమైంది.. నాంది సతీష్ వర్మ మరో డిఫరెంట్ యాక్షన్ థ్రిల్లర్‌గా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. దర్శకుడు సాయితేజ శిష్యుడు రాఖీ ఉప్పలపాటి ఈసినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. దర్శకుడు కృష్ణ చైతన్య కథను అందించారు. ఈచిత్రానికి సంబంధించిన టైటిల్, ఫస్ట్‌లుక్‌ను నిర్మాతలు విడుదల చేశారు. ఈచిత్రానికి నేను స్టూడెంట్‌సార్.. అనే టైటిల్‌ను ఫిక్స్‌చేశారు.. ఫస్ట్‌లుక్ పోస్టర్‌లో గాయపడిన గణేష్ తన స్టూడెంట్ ఐడెంటిటీ కార్డ్‌ను చూపుతుండగా, అతనిచుట్టూ తుపాకులు గురిపెట్టటం ఇంట్రెస్టింగ్‌గా ఉంది.. సముద్రఖని, సునీల్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. మహతిస్వరసాగర్ సంగీతం అందిస్తున్నారు. సినిమా షూటిం గ్ మొత్తం పూర్తయింది.. ప్రస్తుతం ఈచిత్రం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు జరుపుకుంటోంది..

## 'నెక్స్ట్ లెవల్' టైటిల్‌కు తగ్గట్టుగానే...




తాహిర్, పల్లవి హీరోహీరోయిన్లుగా బత్తిని ఫిల్మ్స్ బ్యానర్‌పై నిర్మాత బి.నరేష్‌కుమార్‌రెడ్డి నిర్మించిన చిత్రం నెక్స్ట్‌లెవల్. ఈచిత్రంతో గోపీ చేవెళ్ల దర్శకుడిగా పరిచయం అవుతుండగా, శ్రీనివాస్ వంగపల్లి సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ని ప్రముఖ నిర్మాత విఎన్ ఆదిత్య విడుదల చేశారు.. అనంతరం ఆదిత్య మీడియాతో మాట్లాడారు. ఈసినిమా విజయం సాధించి టైటిల్‌కు తగ్గట్టుగా ఆయన కూడ నెక్స్ట్‌లెవ్ ప్రొడ్యూసర్‌గా ఎదగాలని అందుకు ఈసినిమా పునాది కావాలన్నారు. చిత్ర నిర్మాత నరేష్‌కుమార్‌రెడ్డి, చిత్ర దర్శఖుడు గోపీ దేవెళ్ల, కోప్రొడ్యూసర్ శ్రీనివాస్ వంగపల్లి , హీరో తాహిర్, హీరోయిన్ పల్లవి తదితరులు పాల్గొన్నారు.

## కొడైకెనాల్‌లో ఉత్కంఠ సన్నివేశాల షూటింగ్



ప్రముఖ తమిళ దర్శకుడు వెట్రిమారన్ దర్శకత్వంలో విలక్షణ నటుడు విజయ్ సేతు పతి, సూరి నటిస్తున్న చిత్రం విడుతలై... ఆర్ఎస్ ఇన్ఫోటైన్మెంట్ , రెడ్ జియంట్ మూవీ స్ పతాకంపై ఎల్రెడ్ కుమార్, ఉదయ నిధి స్టాలిన్ ఈచిత్రాన్ని భారీ బడ్జెట్‌తో రెండు భాగాలుగా నిర్మిస్తున్న సంగతి తెలిసిందే.. తాజాగా ఈచిత్రంలో ఉత్కంఠభరిత సన్ని వేశాలను కొడైకెనాల్‌లోని పూంబరైలో చిత్రీ కరిస్తున్నారు. ఇందులో విజయ్‌సేతుపతి , సూరి ఇతర ఫైటర్లు కన్పించనుండగా, పీటర్ హెయిన్ భారీస్థాయిలో యాక్షన్‌కొరియోగ్రఫీ చేస్తున్నారు. బల్లేరియా నుంచి వచ్చిన కెమెరా సిబ్బంది దీన్ని ఉన్నత స్థాయిలో చిత్రీకరించ నున్నారు. తమిళ పరిశ్రమలోనే భారీ బడ్జెట్ చిత్రాల్లో మునుపెన్నడూ లేని విధంగా తెర కెక్కుతున్న విడుతలై.. చిత్రంపై ఆరంభం నుంచి అంచనాలు ఉన్నాయి.. ప్రముఖ నటులు, ప్రఖ్యాత నిర్మాణ సంస్థలు ఇందులో భాగం కావటంతోపాటు ఫస్ట్‌లుక్‌కు అనూహ్య స్పందన వస్తోంది. విజయ్ సేతుపతి, సూరితో ఆపటు భవాని శ్రీ, ప్రకాష్‌రాజ్, గౌతమ్ వాసుదేవ్ మీనన్, రాజీవ్ మీనన్, చేతన్, ఇతర అగ్రతారలు ముఖ్యపాత్రలు చేస్తున్నారు.. ఈచిత్రానికి సంబంధించిన పాటలు, ట్రైలర్, ప్రపంచ వ్యాప్త విడుదల తేదీలను త్వరలో ప్రకటిస్తామని నిర్మాతలు తెలిపారు.



# పిల్లలు రాయడమే కొలమానం!



**పిల్లలు ఎంత బాగా చదివారన్నది కాదు. పరీక్షల్లో ఎంత బాగా రాశారన్నదే కొలమానం. ఈ మాటంటే, బాగా చదవనిదే బాగా రాయలేదు కదా! అనొచ్చు. అదీ నిజమే కానీ, బాగా చదివిన వాళ్లంతా బాగా రాయగలగుతారన్న గ్యారంటీ లేదు కదా!**

కొంత మంది పిల్లలు విరామం లేకుండా చదువుతారు. కానీ ప్రశ్నా పత్రం చేతిలోకి తీసుకుని ఆన్సర్ రాయబోతే పెన్ను ముందుకు కదలదు. కొందరేమో రాసినట్టే రాసి, పదేపదే కొట్టేస్తూ, తిరిగి రాయడం మొదలెడతారు. తీరాచూస్తే పేజీలో కొట్టివేసే తలే ఎక్కువగా ఉంటాయి. మరికొందరు ఎడతెరిపి లేకుండా రాస్తూనేపోతారు. కానీ అందులో ఎం చెప్పాలనుకుంటున్నారో ఎగ్జామినర్‌కు ఏమీ అర్థం కాదు. ఎవరైతే చదివిన విషయాన్ని పూర్తిగా ఆకళింపు చేసుకుని అను కున్న రీతిలో ప్రెజెంట్ చేయగుతారో వాళ్లే మంచిమార్కులు, ర్యాంకులు సాధిస్తారు. అందువల్ల పిల్లలకు బాగా చదవడం పట్లనే కాదు. బాగా రాయగలిగే నైపుణ్యాలు కూడా నేర్పించాలి. రాసే నైపుణ్యం తెలియకపోవడం కూడా పిల్లలు పరీక్షల్లో బాగా రాయలేకపోవడానికి ఒక కారణంగా గుర్తించాలి. రైటింగ్ స్కిల్స్ నేర్చుకోవడానికి సాధనను మించిన మార్గం లేదు. అందుకుగాను రోజుకు ఒకటి రెండు గంటలు రాసేలా నియమం పెట్టాలి. పిల్లలకు అక్షరాల్ని స్థిరంగా, నిలకడగా రాసేలా చేతిరాతలో తర్ఫీదు ఇవ్వాలి. అది వారికి అన్ని విధాలా మేలు చేస్తుంది. ❐

# బుద్ధిమాంద్యం పసిపిల్లల కోసం..

**పెద్దల నుంచి ఆస్తుల్ని కాకుండా.. వ్యక్తిత్వాన్ని వారసత్వంగా అందుకోవాలని ఎంతమంది అనుకుంటారు? శర్వాణి మాత్రం ఇలానే ఆలోచించింది. అందుకే తెలుగు నేల మీద బుద్ధిమాంద్యంతో బాధపడుతున్న పసిపిల్లల కోసం అమెరికాలో 'హోప్ 4 స్పందన' ట్రస్టుని స్థాపించింది. తన సేవా యజ్ఞంలో ఐదువందల మందిని భాగస్వాములుగా చేసి.. కోట్ల విరాళాలు సేకరించి అందిస్తోన్న కోట శర్వాణి గూర్చి తెలుసుకుందాం..**



బుద్ధిమాంద్యంతో బాదపడుతున్న చిన్నారులని అక్కున చేర్చుకున్న హోమ్ అది. పేరు స్పందన. అమెరికా నుంచి తాతగారి ఊరైన అనంతపురం వచ్చినప్పుడు శర్వాణి ఆ పిల్లలని చూసి చలించిపోయింది. 'వాళ్లకు సాయం చేస్తా!' అంది. అమ్మానాన్న సరే అన్నారు. అప్పుడు ఆ అమ్మాయి ఎనిమిదో తరగతి చదువుతోంది. అయినా ఆ తల్లితండ్రులు ఆమెకిచ్చిన మాట నిలబెట్టుకున్నారు. ఆ అమ్మానాన్నలు అమెరికాలో స్థిరపడిన హైదరాబాద్ వాసులు కోట లక్ష్మీ నర్సింహ, మాధురిలు. ఇండియా నుంచి తిరిగి వెళ్లగానే తన అనుభవాన్ని స్నేహితురాలు అంజలితో పంచుకుంది శర్వాణి. ఆ అమ్మాయీ కదిలిపోయి, చెయ్యి కలిపింది. తర్వాత మరో ఇద్దరు తోడయ్యారు. 'హోప్ 4 స్పందన' పేరుతో ట్రస్ట్ ఏర్పాటుచేసి విరాళాలు సేకరించాలనుకున్నారు. వారుండేది న్యూజెర్సీలో. అక్కడ ఓ గుడిలో చాలమంది దాతలు ముందుకొచ్చారు. వారంలోనే 15 మంది వాలంటీర్లూ చేరారు. వీరంతా చదువుకునే పిల్లలే. అందరూ ఉత్సాహంగా ట్రస్టు గురించి ప్రచారం చేశారు. కమ్యూనిటీ సెంటర్లూ, సీనియర్ జిటిజెన్ కేంద్రాలకు వెళ్లి వీణ, డ్యాన్స్, పాటలు పాడటం వంటివి చేస్తూ, మాల్స్‌లో ఫ్లాష్‌మాబ్‌లు నిర్వహిస్తూ విరాళాలు సేకరించారు. స్పందన స్కూల్ అవసరాలు తెలుసుకుంటూ వాటికి అనుగుణంగా విరాళాలు అందించే వారు. మంచి దుస్తులూ, ఆహార ధాన్యాలూ, ఫిజియోథెరపీ సామాగ్రి, సిబ్బంది, మందులు.. ఇలా వీటికి అవసరమైన మొత్తాన్ని ఏటా అందిస్తూ వచ్చారు. ఈ స్కూల్ ఓ అద్దె భవనంలో ఉండేది. దాంతో వసతులు పెంచడానికీ, మరింత మందిని చేర్చుకోవడానికీ ఇబ్బంది అయ్యేది.

ఈ విషయాన్ని గ్రహించి రూ.50 లక్ష్యలతో ఒక భవనాన్ని కొనిచ్చారు. ప్రస్తుతం అక్కడ 70 మంది పిల్లలు ఆశ్రయం పొందుతున్నారు. 'హోప్ 4 స్పందన ప్రారంభించి పదేళ్లైంది. ఇప్పుడు నేను మెడిసిన్ చేస్తున్నా. చదువుకీ ప్రాధాన్యం ఇవ్వాలి కదా. పైగా పనులన్నీ నేను మాత్రమే చేయకుండా సేవాభావం ఉన్న వారిని సభ్యులుగా చేర్చుకుంటూ వచ్చా. మాకిప్పుడు అమెరికాతోపాటు ఇంగ్లాండ్, ఆస్ట్రేలియాల్లోనూ విభాగాలు ఉన్నాయి. అమెరికాలో 100 కాలేజీలూ, పాఠశాలల్లో ట్రస్టుకోసం పనిచేస్తున్న 500 మంది వాలంటీర్లు ఉన్నారు. ట్రస్టు కోసం అందరూ స్వచ్ఛందంగా పనిచేస్తారు. నెలకు 5-7 వేల డాలర్లు ఇచ్చే దాతలూ ఉన్నారు. వీళ్లలో చాలా మంది గత పదేళ్లుగా మాతో కలిసి నడుస్తున్నారు. ప్రతి డబ్బు ఎక్కడ ఖర్చు చేస్తున్నామన్న విషయాన్ని వెబ్‌సైట్‌లో పెడతాం' అని వివరించింది శర్వాణి. తనే ఈ ట్రస్టుకు వ్యవస్థాపకురాలు, అధ్యక్షురాలు. చెల్లి సాత్విక మానస కూడా చేదోడుగా ఉంటోంది. 2019లో మానసిక వికలాంగుల కోసం




పనిచేసే మరో మూడు స్కూళ్లకూ ఆర్థిక సాయాన్ని విస్తరించారు. వాటిలో రెండు అనంతపురంలో, ఒకటి తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో ఉన్నాయి.

**ఎందరికో ఆపన్న హస్తం...** ఈ నాలుగింటికీ నిధులు అందిస్తూనే తెలుగు రాష్ట్రాల్లో మరింత మందికి సేవలు అందించే ప్రయత్నం చేస్తోంది శర్వాణి. ఈ సంస్థ సభ్యులు కొవిడ్ సమయంలో తెలుగు రాష్ట్రాల్లో అంబులెన్స్ సేవలు అందించారు. 80 గ్రామాల్లో 10వేల మంది పేదలకు వివిధ పరీక్షలు చేశారు. పలు ప్రాంతాల్లో వైద్య సిబ్బందికి 5 వేల మందుల కిట్లు, 15వేల పిపిఇ కిట్లు ఇచ్చారు. వెయ్యి పేద కుటుంబాలకు నిత్యావసరాలూ అందించారు. భారత్‌తో అనుబంధాన్ని కోరుకునే ఎందరో ప్రవాసులు వీరికి ఆర్థికంగా అండగా నిలవడంతో తెలుగు రాష్ట్రాల్లో ఫ్లోరైడ్ బాధితులూ, వికలాంగులూ, రైతులూ.. ఇలా తమ దృష్టికి వచ్చిన అవసరార్థులకు సాయం చేస్తూ వస్తున్నారు. వ్యవసాయ పనులకు ఇబ్బంది పడటం చూసి 15 మంది పేద రైతులకి ఎద్దుల కొనుగోలుకు ఆర్థిక సాయం చేశారు. 30 మంది ఫ్లోరోసిస్ బాధితులకు ఎలక్ట్రిక్ వీల్ ఛైర్లు అందించారు. వెన్నెముక దెబ్బతిని మంచానికే పరిమితమైన 50 మందికి అవసరమైన కిట్లను ప్రతి నెలా అందిస్తున్నారు. వికలాంగులు కుటుంబానికి ఆర్థికంగా భారం కాకూడదని వాళ్ల కిరాణా, ఫ్యాన్సీ స్టోర్లు నిర్వహించుకునేందుకు సాయపడుతున్నారు. రూ.1.2 లక్షలు చొప్పున ఆర్థిక సహకారం అందించి సుమారు 50 మందికి ఇలా తోడ్పడ్డారు. ఈ కార్యక్రమాల్ని సంస్థ కో ఆర్డినేటర్ అరికపూడి రఘు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. వైద్యవిద్య చదువుతుండటం వల్ల శర్వాణి తరచూ రాలేకపోతోంది. వాళ్ల నాన్న మాత్రం ఏడాదిలో రెండు సార్లు వచ్చి పర్యవేక్షిస్తుంటారు. అమ్మానాన్నల నుంచి నలుగురికీ సాయపడే లక్షణం వచ్చింది ఎప్పుడూ వాళ్లనుంచి అభ్యంతరం రాలేదు. ఆస్తులు కాదు, మంచి వ్యక్తిత్వమే అసలైన వారసత్వం అంటారు. వాళ్లు. నేను వైద్య రంగంలోకి రావడానికి ఒక రకంగా ఈ సేవా కార్యక్రమాలే కారణం. ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకూ రూ.2 కోట్లకుపైనే వివరాళాలు సేకరించి సాయం అందించాం. అమాయక పిల్లలూ, నిరుపేదల పెదాలపై చిరునవ్వు చూస్తున్నకొద్దీ ఈ సేవల్ని మరింత విస్తరించాలని పిస్తోంది. ❐

# ఎక్కువ సమయం నిలుచోవడం..

**అదే పనిగా కూర్చోవడం శరీరానికి మంచిది కాదని మనం చాలాసార్లు వింటూఉంటాం.** ఎక్కువ సమయం నిలుచోవడం మంచిది కాదని కూడా అంటున్నారు నిపుణులు. ప్రపంచంలోని సగం మందికి పైగా తమ పనిదినాలలో ఎక్కువ సేపు నిలుచునే పనిచేస్తున్నారని ఒక అంచనా. ఒకప్పుడు మహిళలు ఏదైనా వండాలంటే కింద కూర్చుని పొయ్యి మీద చేసేవారు. ఇప్పుడు కూరగాయలు తరగడం, చపాతీలు చేయడం, కూరలు వండటం అన్నీ నిలుచునే చేస్తున్నారు. దీనికి గ్యాస్ పొయ్యి, సిలిండర్ కంటే తక్కువ ఎత్తులో ఉంచకూడదనే రక్షణ చర్యలు, మాడ్యులర్ కిచెన్‌ల



ఏర్పాటు వంటివెన్నో తోడవుతున్నాయి. వంటింట్లోనే మహిళలు కనీసం గంటర్నర సమయం కేటాయిస్తారు. ఉద్యోగినులు బస్సులు, రైళ్లలో నిలుచునే ప్రయాణించాలి. దినచర్యలో భాగంగా కనీసం అయిదారు గంటలు గంటలైనా నిలుచోవాల్సిన పరిస్థితి. ఇలా ఎక్కవ సేపు నిలుచుని పనిచేయడం వల్ల మహిళల్లో డిహైడ్రేషన్, వెరికోజ్‌వెయిన్స్, కాళ్లవాపులు, నడుమునొప్పి.. లాంటివి ఎదురవుతాయి. వెన్ను, పాదాలు, మడమల నొప్పులు బాధిస్తాయి. అరగంటకన్నా ఎక్కువ సేపు నిలబడితే శరీర భారమంతా కాళ్లపై పడుతుంది. ముఖ్యంగా లావుగా ఉన్నవారికి కాళ్లవాపులు త్వరగా వస్తాయి. నిలబడి పనిచేయాల్సి వచ్చినపుడు ప్రతి అరగంటకోసారి భంగిమ మార్చుకోవడం మంచిది. నిటారుగా నిల్చోవాలి. నిలబడి పనిచేసేటప్పుడు రెండు కాళ్లను భుజాలకు సమాంతరంగా ఉంచాలి. మోకాళ్ల నొప్పులు రావు. రోజులో ఎక్కువ సేపు కదలకంఉడా కూర్చోవడమూ మంచిదికాదు. అదేపనిగా కూర్చుంటే పలు శారీరక, మానసిక అనారోగ్యాలు ఎదువుతాయంటున్నారు వైద్యులు. ఉద్యోగినులు కనీసం ఏడు గంటలు కూర్చున్న చోట కదలకుండా పనిచేస్తారు. గృహిణులు టివిలకు అతుక్కుపోతారు. దీనివల్ల బరువు పెరగడం ఒకటే సమస్య అనుకుంటారు కానీ దాంతో అనేక అనారోగ్య సమస్యలు ఉన్నాయి. గుండె సంబంధ వ్యాధులు, అండాశయ, గర్భాశయ క్యాన్సర్లు వచ్చే ప్రమాదమూ లేకపోలేదు. శరీరంలో చెడు కొలెస్ట్రాల్ నిల్వలు పెరిగి రక్తపోటు అధికం కావచ్చు. ఎక్కువ గంటలు అదేపనిగా కూర్చుంటే భారమంతా వెన్నుపై పడుతుంది. మధు మేహం బారిన పడవచ్చు. మానసిక సమస్యలు చుట్టుముడతాయి. ఆఫీసులో ఎక్కువ గంటలు పనిచేసేవారు వెన్ను నిటారుగా ఉంచి కూర్చోవాలి. పాదాలు నేలకు తగిలేలా చూసుకోవాలి. ప్రతి గంట కోసారైనా లేచి కాసుపు నడవడం తప్పనిసరి. సోఫాల్లో కూర్చుని గంటలు గంటలు ఫోన్లు, టివిలు చూసే అలవాటు మాను కోవాలి. శరీరాన్ని చురుగ్గా ఉంచుకోవాలి. రోజూ కనీసం ఒక గంటైనా వ్యాయామం చేయాలి. ❐

# చిన్నారుల్లో డిప్రెషన్..

**పిల్లలంటే ఆడుతూ పాడుతూ హాయిగా ఉంటారు... అంతేగానీ పెద్దవాళ్లకు ఉండే సాధారణ బాధలూ, వాటి కారణంగా కుంగుబాటు వంటి సమస్యలు వాళ్లకు ఉండవని చాలా మంది అనుకుంటారు. కానీ.. చిన్న**

పిల్లలకూ డిప్రెషన్ రావచ్చు. అందరు పిల్లలూ ఒకేలా ఉండరు. కొంతమంది సున్నితమైన మనస్తత్వం కలిగి ఉంటారు. వాల్లు త్వరగా డిప్రెషన్‌కి లోనవుతారు. పిల్లల ఒంటరిగా ఉండటం, స్నేహితులు బాధ పెట్టినప్పుడు ఏడ్వటం వంటి లోపాలతోనే పిల్లలు డిప్రెషన్‌కు లోనయ్యారని అనుకోకూడదు. చదువుల పైనా, ఆట పాటల పై శ్రద్ధ చూపకుండా, ప్రతి దానికీ నిరుత్సాగా, ఎప్పుడూ నిరాశ తోనే ఉంటే అది డిప్రెషన్ కావచ్చేమోనని అనుమానించారు.



డిప్రెషన్‌కు లోనైన పిల్లలందరూ ఏడుస్తూ ఉండరు. తన బాధను కోపం, చిరాకు రూపంలో వ్యక్త పరుస్తాయి. ఇలాంటి పిల్లల త్వరగా నీరసపడతారు. తీవ్రంగా ఆకలి ఉండటం లేదా అస్సలు ఆకలి లేకపోవడం, చాలా ఎక్కువగా నిద్రపోవడం లేక తీవ్రమైన నిద్రలేమి వంటి లక్షణాలు ఉంటే అది చిన్నపిల్లల్లో డిప్రెషన్‌కు సూచన కావచ్చు. అందుకే డిప్రెషన్‌తో బాధపడే పిల్లల్లో ఒబేసిటీ లేదా తక్కువ బరువు ఉండటం వంటి బాధలు వస్తాయి. డిప్రెషన్‌తో బాధపడే పిల్లలు తమకు రకరకాల శారీరక సమస్యలు ఉన్నాయం టూనో లేదా దేహంలో అనేక చోట్ల నొప్పిగా ఉందనో మాటిమాటికీ ఫిర్యాదు చేస్తారు. యుక్తవయసులోకి వచ్చే సమయంలో హార్మోన్ల హెచ్చుతగ్గుల వల్ల కూడా మూడ్స్‌లో మార్పు (మూడ్ స్వింగ్స్) వచ్చి వాళ్లలో భావోద్వేగాలు త్వరత్వరగా మారిపోతూనే అవి తీవ్రంగా చెలరేగిపోత ఎన్నట్లుగా వ్యక్త మయ్యే అవకాశాలూ ఉంటాయి. ఇలాంటి ప్లిలను ఒంటరిగా వదిలేయకుండా జాగ్రత్తగా చూసుకోవాలి. పిల్లలో రెండు మూడు వారాలకు పైగా డిప్రె షన్ లక్షణాలు స్పష్టంగా కనిపిస్తుంటే వైద్యుల సలహామేరకు చిక్సిత చేయించాల్సి ఉంటుంది. చికిత్సతో పాటు తల్లిదండ్రులు పిల్లలకు తగిన ప్రోత్సాహాన్ని ఇస్తూ కుటుంబంలో వారికి అనువైన వాతావరణం కల్పించాలి. బైపోలార్ డిజార్డర్, అటన్షన్ డిఫిసిట్ హై రాక్టివ్ డిజార్డర్, అటిజమ్, డిసోసియేటివ్ ఐడెంటిటీ డిజార్డర్, యాంగ్జైటీ వంటి మానసిక సమస్యలు ఉన్న పిల్లల్లో వాటితో పాటు డిప్రెషన్ లక్షణాలు కలిసిపోయి కనిపిస్తాయి. టీనేజ్‌లో ఉన్న పిల్లల ఎదుగుదల సమ యంలో పేరెంట్స్ తగిన శ్రద్ధ తీసుకోవాలి. వాళ్ల భవిష్యత్తులో ఎదుర్కొనే అనారోగ్య సమస్యలను, మానసిక సమస్యలను నివారిం చాలంటే వారికి తగిన సమయంలో ఆప్యాయతతో కూడిన కౌన్సెలింగ్, మంచి చికిత్స ఇప్పించాలి. ❐

## చెలి చిట్కా


ఈ కాలంలో అసలే చీమల బెడద ఎక్కువ. తేనె కనిసిస్తే దానిలోకే చేరిపోతుంటాయి. ఈ సీసాలో నాలుగైదు మిరియాలు వేసి చూడండి. ❐

# 'కిడ్నీ స్టోన్స్' బాధ పోవాలంటే..

శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్, ఉప్పు, కాల్షియంను కిడ్నీలు వడబోసి బయటకు పంపిస్తాయి. కాల్షియం, మినరల్స్, యూరిక్‌ఆసిడ్ వంటి వాటి కలయిక వల్ల కిడ్నీలో రాళ్ల ఏర్పడుతుంటాయి. కిడ్నీలో రాళ్ల చిన్నసైజులో ఉంటే అవి మూత్రం ద్వారా బయటపడిపోతాయి. అయితే పెద్ద సైజులో ఉండే రాళ్ల కిడ్నీలోనే ఉండి భరించలేని నొప్పిని కలగజేస్తాయి. అయితే జీవనశైలిలో మార్పులు చేసుకోడం ద్వారా కిడ్నీలో రాళ్ల ఏర్పడకుండా చూసుకోవచ్చు. 'కిడ్నీ స్టోన్స్' నుంచి తప్పించుకోవాలంటే....

**కిడ్నీ బీన్స్ :** వీటిని క్రమం తప్పకుండా తీసుకుంటే కిడ్నీలో రాళ్ల పొడి కావాల్సిందే కిడ్నీ బీన్స్‌ను నానబెట్టి తరువాత ఉడికించుకుని ఇంగువ కలిపి తీసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. వీటిలో ఉండే ఫైబర్ కిడ్నీ స్టోన్స్‌ను మూత్రం ద్వారా బయటకు విసర్జించేలా చేస్తుంది.

**ఆపిల్ సిడార్ వెనిగర్ :** ఇది కాల్షియం ఆక్సలేట్, ఇతర మినరల్స్ వల్ల ఏర్పడిన రాళ్లను ముక్కలు చేస్తుంది. భోజనానికి ముందు ఒక టేబుల్‌స్పూన్ ఆపిల్ సిడార్ వెనిగర్ తీసుకుంటే కిడ్నీలో ఏర్పడిన రాళ్ల ముక్కలు మారి మూత్రం ద్వారా బయటకు పోతాయి.



**తులసి ఆకులు :** ఎండిన తులసి ఆకులను నీళ్లలో వేసి మరిగించి, ఆ నీటిని తాగినా ఫలితం ఉంటుంది. రోజూ మూడుసార్లు ఈ నీరు తాగితే రాళ్ల ఇట్టే కరిగిపోతాయి.

**దానిమ్మరసం :** రోజూ దానిమ్మ, నిమ్మరసం తాగినా ఫలితం ఉంటుంది. ❐

# వీటితో కేన్సర్ దూరం







ఉల్లిగడ్డలు, అరటి, వెల్లుల్లి వంటి ప్రీబయాటిక్స్‌తో కేన్సర్ పెరుగుదలను నిరోధించవచ్చని తాజా అధ్యయనం వెల్లడించింది. ఎలుకలపై చేసిన ప్రయోగంలో పై పదార్థాల కారణంగా ప్రీబయాటిక్స్ వల్ల వ్యాధి నిరోధక వ్యవస్థను బలోపేతం అయిన విషయాన్ని పరిశోధకులు గుర్తించారు. శరీరంలోని కేన్సర్ కణాల పురోగతిని ఇవి నియంత్రించినట్టు కనుగొన్నారు. కణితి నిరోధక ఇమ్యూనిటీని పెంచడం ద్వారా ప్రీబయాటిక్స్ క్యాన్సర్ వృద్ధిని అడ్డుకుంటాయని తొలిసారిగా పై పదార్థాలను చేర్చుకోవడం వల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతతందని వారు అంటున్నారు. ఇక ప్రీబయాటిక్స్ నీర్ణవ్యవస్థలో మంచి బాక్టీరియాకు దోహదకారిగా ఉంటాయని ఎముకలు బలం పుంజుకునేందుకు అవసరమైన కాల్షియమ్‌ను శరీరం సంగ్రహించేందుకు అనుకూలంగానూ పనిచే స్తాయని కూడా వారంటున్నారు. ❐

# గోంగూర చికెన్

**కావలసినవి**

చికెన్-అరకిలో, పసుపు-అరటేబుల్ స్పూన్‌ఉప్పు- రుచికి సరిపడా, కారం- రెండు టేబు ల్‌స్పూన్లువెల్లుల్లి- పది, అల్లం- అంగుళం ముక్కనూనె-3 టేబుల్‌స్పూన్లు, లవంగాలు-నాలుగు, యాలకులు-నాలుగుపలావు ఆకులు-రెండు, దాల్చిన చెక్క-ఒకటి (అంగుళం ముక్క)గోంగూర కట్టల-నాలుగు (సన్నని)ఉల్లిపాయ-ఒకటి (పెద్దది)కరివేపాకు-రెండు రెబ్బలు, గరంమసాలా-అరటేబుల్‌స్పూన్‌కొత్తిమీర తురుము-కొద్దిగా**తయారుచేసే విధానం:** అల్లం, వెల్లుల్లి ముద్దలా చేయాలి. చికెన్ ముక్కలకు ఉప్పు, కారం, పసుపు, సగం అల్లంవెల్లుల్లి పట్టించి కుక్కర్‌లో ఉడికించి పక్కన ఉంచాలి. బాణలిలో నూనె వేసి మసాలా దినుసులన్నీ వేయాలి. వేగాక కరివేపాకు, మిగిలిన అల్లంవెల్లుల్లి కూడా వేసి వేయించాలి. తరువాత ఉల్లిముక్కలు వేసి వేగాక గోంగూర ఆకులు వేసి కలపాలి. అవి పూర్తిగా మగ్గిన తరువాత చికెన్ ముక్కలు వేసి వేయించాలి. తరువాత కొద్దిగా నీళ్లుపోసి ఉడికించాలి. చివరగా గరంమసాలా వేసి కలిపి కొత్తిమీర చల్లి దించాలి. ❐



# కర్మల ఫలితాలే సుఖదుఃఖాలు

ఆధ్యాత్మికం

సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్థిల్లాలని ఆ దేవ దేవుళ్లను కొలుస్తుంటారు. శతకోటి మొక్కులు మొక్కుకుంటారు. ఆ మొక్కులు కూడా వారు కోరుకున్న కోరికలు తీరగానే దేవాలయాలకు వెళ్లి తీర్చుకుంటారు. లేకుంటే యింకా ఏమయినా ఆరిష్టం జరుగుతుందేమోననే భయం కూడా ఉంటుంది. ఒకప్పుడు పుణ్యపురుషులు అంటే ఋషులు, మునీశ్వరులు, సాధువులు, మహర్షులు సంవత్సరాల తరబడి దైవ ప్రసన్నంకోసం, ఆ సృష్టికర్త కర్త భాగ్యంకోసం యోగముద్రలో, ధ్యానంలో ఉండేవారు. అలా ఆ సృష్టికర్త దర్శనమిచ్చేంతవరకు కూడా వారి కార్యదీక్ష భగ్నం చేసుకునేవారుకాదు. వారియొక్క పూర్వ జన్మ సుకృతయో, కర్మ ఫలమో ఫలించి ఆ భగవంతుడె దర్శనమయితే చాలనుకునేవారు. ఆ దర్శనంతోనే వారిజన్మ ధన్యమైపోయేది. ఇక ఆ ప్రాణానికి ఏమయినా ఫర్వాలేదునుకునేవారు. అయితే అది రానురాను దేవుళ్లను కోలువడం, సేవచేయడం కాలంగమనంలో మనిషికి ఆలోచ నలు ఎక్కువైపోయాయి. ఆ ఆలోచనలకు కోరిక లు తోడయ్యాయి. దైవ పూజలు చేస్తూనే తమ తమ కోరికలు ఆ దేవుడి ముందు ఏ కరువు పెడుతున్నారు. దేవుడికి సేవ చేయాలి కానీ కోకలు కోరడం సరికాదు. సేవ చేసినట్లయితే అన్నీ ఆయనే చూసుకుంటాడు. ఎందుకంటే మనిషి తలరాతను రాసుది ఆయనే కదా! అయితే ఆ విధంగా కోరుకున్న కోరికలు తీరుతాయా అంటే ఖచ్చితంగా చెప్పలేం. ఎందుంటే మనిషి యొక్క భూత, భవిష్యత్, వర్తమానాలన్నింటినీ ఆ సృష్టికర్త ఆ మనిషి నొసట ముందుగానే రాసే ఈ భూమిపై పడేస్తాడు. ఒకరకంగా బ్రహ్మదేవుడు రాసిన రాతను తిరిగి మారి రాయడం వీలుకాదు అది అసాధ్యమే. ఏది జరగాలనుందో అదే జరుగుతుంది. అలాంటి పాప, పుణ్యాలన్నీ కూడా గతజన్మలోని కర్మల ఫలితాలగానే భావించాలి. అంతేకానీ దేవుడా! నాకు ఫలానా పని జరిగితే నీకు ఇన్ని కొబ్బరికాయలు కొడతాను, అన్నదానాలు, వస్త్రదానాలు చేస్తాను. ఇంకొందరయితే నిలువుదోపిడీ ఇస్తామని మొక్కుకుంటారు.

అందరూ వారివారి ఇండ్లలో నిత్యం పూజలు చేస్తూనే ఉంటారు. పండగలు, వేడుకలు ఉన్న రోజుల్లో హోమాలు యజ్ఞాలు, వ్రతాలు చేస్తుంటారు. దాని అర్థం పాపదోసాలు తొలగిపోయి కుటుంబమంతా

# టి20 ప్రపంచకప్‌కు భారత్‌జట్టు ఇదే



**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియా వేదికగా అక్టోబరునుంచి జరగనున్న టి20 ప్రపంచకప్ బరిలోకి దిగే భారత జట్టును బిసిసిఐ ప్రకటించింది. 15 మంది జట్టు వివరాలను చేతన్‌శర్మ నేతృత్వంలోని సెలక్షన్‌కమిటీ సోమవారం వెల్లడించింది. గాయాలతో జట్టుకు దూరం అయిన జస్‌ప్రీత్‌బుమ్రా, హర్షల్‌పటేల్‌లు జట్టులోకి వచ్చారు. ఆసియాకప్‌లో విఫలం అయిన ఆవేశ్‌ఖాన్‌పై వేటుపడింది. టీమ్ కాంబినేషన్ పరంగా యువ స్పిన్నర్ రవిబిష్ణోయ్‌ను కూడా టీమ్‌మేనేజ్‌మెంట్ పక్కనపెట్టి స్టాండ్‌బై ప్లేయర్‌గా ఎంపికచేసింది. మహ్మద్‌షమీ జట్టులోకి వస్తాడని అనుకున్నా బుమ్రా బ్యాకప్‌గా మాత్రమే ఉంచారు. ఆతనితోపాటు దీపక్‌చాహర్, రవిబిష్ణోయ్, శ్రేయస్ అయ్యర్‌లను స్టాండ్‌బై ప్లేయర్లుగా ఎంపికచేసారు. ఆసియా కప్‌బరిలోకి దిగిన జట్టులో కేవలం మూడు మార్పులుమాత్రమే చేసారు. గాయంతో దూరమైన రవీంద్రజడేజాస్థానంలో అక్షర్‌పటేల్‌ను తీసుకున్నారు.

రిషబ్‌పంత్‌ను పక్కనపెడతారని ప్రచారం జరిగినా లెఫ్ట్‌రైట్ కాంబినేషన్ నేపథ్యంలో దినేశ్‌కార్తీక్‌తో పాటు కొనసాగించారు. బౌలింగ్ విభాగంలో రెండు మార్పులుమినహా జట్టులో తీవ్రస్థాయిలో మార్పులు లేవు. ఇక బ్యాటింగ్ విబాగంలో కెప్టెన్‌శర్మతోపాటు కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ సూర్యకుమార్ యాదవ్, దీపక్‌హుడా, హార్ధిక్‌పాండ్యాలు తమస్థానాలు కొనసాగించారు. వాస్తవానికి జట్టును ప్రకటించేందుకు చివరి తేదీ ఈనెల 16వతేదీ అయినా ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా సిరీస్‌ల నేపథ్యంలో ముందుగానే సెలెక్టర్లుజట్టును ప్రకటించారు. గాయాలతో ఆసియాకప్‌కు దూరమైన హర్షల్‌పటేల్, జస్‌ప్రీత్‌బుమ్రా గాయాల అప్‌డేట్ కోసం ఇన్నాళ్లు వేచిచూసిన సెలక్టర్లుశనివారం ఫిట్‌నెస్ టెస్ట్ క్లియర్‌చేయడంతో సోమవారం హటాత్తుగా సమావేశం అయి జట్టును క్లియర్‌చేసారు.

టి20 ప్రపంచకప్‌కుముందు ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాలతో జరిగే టోర్నీలకు కూడా బిసిసిఐ జట్లనుప్రకటించింది. ఈ రెండుసిరీస్‌లలో మహ్మద్ షమీ, దీపక్ చాహర్‌లకు తదుజట్టులో అవకాశం దక్కింది. టి20 ప్రపంచకప్ 2022 టోర్నీకి ఎంపికైన భువనేశ్వర్‌కుమార్, హార్ధిక్ పాండ్యా, దక్షిణాఫ్రికాతో టి20 సిరీస్‌కి దూరంగా ఉంటారు. ఇదేసమయంలో అర్ష్‌దీప్‌సింగ్, ఆస్ట్రేలియాతో సిరీస్‌కి దూరంగా ఉంటాడు.

మహ్మద్‌షమీ దీపక్‌చాహర్‌లు ఈరెండుసిరీస్‌లలో పాల్గొంటారు. టి20 ప్రపంచకప్‌జట్టులో కెప్టెన్‌గా రోహిత్‌శర్మ, కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ, సూర్య కుమార్ యాదవ్, దీపక్‌హుడా, రిషబ్‌పంత్(కీపర్), దినేశ్ కార్తీక్(కీపర్)హార్ధిక్ పాండ్యా, అశ్విన్, యుజ్వేంద్ర చాహల్, అక్షర్‌పటేల్, జస్‌ప్రీత్‌బుమ్రా, భువనేశ్వర్ కుమార్, హర్షల్‌పటేల్, అర్షదీప్‌సింగ్‌లు ఉంటారు. స్టాండ్‌బైప్లేయర్లుగా మహ్మద్‌షమీ, శ్రేయస్ అయ్యర్, రవిబిష్ణోయ్, దీపక్‌చాహర్‌లను ఉంచారు.

## ధోనీ స్ఫూర్తితోనే ఆసియాకప్‌లో విజయం



### శ్రీలంక కెప్టెన్ దసున్‌షనక

**దుబాయ్:** టీమిండియా మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్‌ధోనీ స్ఫూర్తితోనే ఆసియాకప్ 2022 టైటిల్ గెలిచామని శ్రీలంక కెప్టెన్ దసున్‌షనక తెలిపాడు. ఆదివారం పాకిస్థాన్‌తోజరిగిన ఫైనల్‌లో శ్రీలంక 23 పరుగులతేడాతో విజయం సాధించింది. ఏమాత్రం అంచనాలు లేకుండా బరిలోకి దిగిన లంక అసాధారణ ప్రతిభతో టైటిల్‌గెలిచి యావత్‌క్రికెట్‌ప్రపంచాన్ని విస్తుపోయేలాచేసింది. దుబాయ్‌మైదానంలోని టాస్ సెంటిమెంట్‌ను లంక జయించింది. కీలకఫైనల్‌లో టాస్ ఓడినా అద్భుత ఆటతీరుతో విజేతగా నిలిచింది. ఐపిఎల్‌ఫ్రాంచైజీ చెన్నై సూపర్‌కింగ్స్‌ను స్ఫూర్తిగా తీసుకుని విజయం సాధించామని దసున్ షనక తెలిపారు. విజయం తర్వాత మాట్లాడుతూ ఐపిఎల్ 2022 సీజన్‌ఫైనల్‌లో ఇదే మైదానం వేదికగా కోల్‌కత్తా నైట్‌రైడర్స్‌తోజరిగిన ఫైనల్‌లో చెన్నై తొలుత బ్యాటింగ్‌చేసి విజయం సాధించిందన్నాడు. పాక్‌తోమ్యాచ్‌కుముందు ఇదే విషయం తన మదిలోకి వచ్చిందని చెన్నై టాస్‌ఓడి గెలిచిన తీరును తమ ఆటగాళ్లతో చర్చించాననిచెప్పాడు. ఆసియాకప్2022 టోర్నీఫైనల్‌కు ముందుజరిగిన 11 మ్యాచ్‌ల్లో మూడుసార్లుమాత్రమే తొలుత బ్యాటింగ్‌చేసిన జట్లు గెలిచాయి. స్కాట్లాండ్, హాంకాంగ్, ఆఫ్ఘన్ వంటి చిన్న జట్లపైనే విజయాలు దక్కాయి. ఇతర మ్యాచ్‌ల్లో తొలుత బ్యాటింగ్‌చేసిన జట్టుఓటమి పాలైంది. రోమిత్‌శర్మ వరుసగామూడు మ్యాచ్‌ల్లో టాస్‌ఓడినవైనం జట్టుపై తీవ్ర ప్రభావంచూపించింది. హాంకాంగ్‌తో మ్యాచ్‌లో విజయం అందుకున్న టీమిండియా తర్వాత పాకిస్థాన్, శ్రీలంక మ్యాచ్‌ల్లో ఓడిపోయింది. టాస్‌వల్లే ఆసియాకప్‌టోర్నీలో ఓడిపోయామని స్వయంగా టీమిండియా కెప్టెన్ ఆవేదన వ్యక్తంచేసాడు. పాక్‌శ్రీలంకమధ్య సూపర్‌ఫోర్ మ్యాచ్‌లోనూ టాస్‌ప్రభావం కనిపించింది. పాకిస్థాన్‌ని స్వల్పస్కోరుకే పరిమితంచేసిన శ్రీలంక ఆ లక్ష్యాన్ని 17 ఓవర్లలోఊదేసింది. ఫైనల్‌మ్యాచ్‌లో పాకిస్థాన్ టాస్ గెలవడంతో వాళ్లదే టైటిల్ అనుకున్నారు. అయితేలంకజట్టు అద్భుతంగా విక్టరీ సాధించింది. మ్యాచ్ అనంతరం టాస్‌పరంగా మాట్లాడుతూ షనక ధోనీ స్ఫూర్తితోనే విజయం అందుకున్నామన్నాడు. టాస్ ఓడిపోవడంతో పాకిస్థాన్‌కు ఎక్కువ అవకాశాలున్నాయని తెలుసు. అయితే ఐపిఎల్ 2021 ఫైనల్‌లో ఇక్కడే సిఎస్కే, కెకెఆర్‌ని డిఫెండ్‌చేస్తూ విజయంసాధించింది. టాస్‌ఓడిన తర్వాతనేను టీమ్‌ప్లేయర్లతో ఇదే చెప్పా, సిఎస్కేచేసిందే మనమూ చేయాలని చెప్పానని, అదేచేయడం ఆనందంగా ఉందని షనక వెల్లడించాడు.

## శ్రీలంకపతాకంతో పోజులిచ్చిన గౌతమ్‌గంభీర్



**న్యూఢిల్లీ:** ఆసియాకప్ ఫైనల్‌లో పాక్‌పై విజయం సాధించిన ఎలంక జట్టుకు ఓ భారత మాజీ స్టార్ క్రికెటర్‌నుంచి అభినందనలు వెల్లువెత్తాయి. ఢిలీన లెంపి కూడా అయిన ఈ గౌతమ్ గంభీర్ శ్రీలంక జాతీయ పతాకం పట్టుకుని మైదానంలోకి వెళ్లి ఫోజులిచ్చాడు. ఈ వివరాలను గంభీర్ స్వయంగా ట్వీట్‌చేసాడు.సూపర్‌స్టార్ టీమ్ నిజంగా అర్హులు. కాంగ్రాట్స్ శ్రీలంక అనే శీర్షికను జతచేసాడు. ఫైనల్‌మ్యాచ్‌లో శ్రీలంక అన్ని విభాగాల్లో రాణించి కప్‌ను దక్కించుకుంది. ఈ మ్యాచ్‌అనంతరం గంభీర్ మైదానంలోకివెళ్లి శ్రీలంక పతాకం పట్టుకుని శనక బృందానికి అభినందనలు తెలిపాడు.

## భారత జర్నలిస్టుపై పిసిబి ఛైర్మన్ అసహనం



**దుబాయి:** ఆసియాకప్ ఫైనల్‌లో శ్రీలంకచేతిలో పాక్ ఓటమి చెందిన తర్వాత పిసిబి ఛైర్మన్ రమీజ్‌రాజా ఒక భారత జర్నలిస్టుపట్ల అసహనం వ్యక్తంచేసాడు. ఆగ్రహం వ్యక్తంచేసాడు. స్టేడియం వెలుపల భారత జర్నలిస్టు ఒకరు ఓటమి వల్ల పాకిస్థాన్‌ప్రజలు విచారంగా ఉన్నారు. మీరు వారిక ఏం సందేశం ఇస్తారు అని ప్రశ్నించాడు. దీనిపై స్పందించిన రమీజ్‌రాజా ఆప్ ఇండియాసే హోంగే, ఆప్‌తో బడే ఖుష్‌హోంగే అంటూ అసహనం ప్రదర్శించాడు. మీరు ఇండియా జర్నలిస్టుకదా మీరుమాత్రంఖుష్ అయి ఉంటారులే అన్నట్లు ఎద్దేవాచేస్తూ మాట్లాడాడు. ఆతర్వాత ఆ జర్నలిస్టు మొబైల్‌ఫోన్‌ను కూడా రజా లాక్కున్నాడు. వెంటనే దాన్ని మళ్లీ ఇచ్చాడు. ఇకపోతే ఈ ఘటనకు సంబంధించిన విడియోను సదరు జర్నలిస్టు ట్వీట్‌చేసాడు. తన ప్రశ్నలో తప్పు ఏమైనా ఉందా అంటూ ప్రశ్నించాడు. క్రికెట్‌బోర్డుకు అధ్యక్షుడుగా ఉన్న రజా లాంటి వ్యక్తి అలాఫోన్ లాక్కోవడం సబబా అని అన్నాడు. ఆసియాకప్ ఫైనల్‌లో 23 పరుగులతేడాతో శ్రీలంకపై పాకిస్థాన్‌జట్టు ఓటమి పాలయిన సంగతి తెలిసిందే. భానుకరాజపక్సే బ్యాటింగ్‌పరంగాను, వనిందు హసరంగ ఆల్‌రౌండ్‌ప్రదర్శనతో పాకిస్థాన్‌పై శ్రీలంక విజయం సాధించింది. ఓటమి అనంతరం బ్యాటింగ్, పీల్డింగ్‌లలో తమ జట్టు ప్రదర్శనను బాబర్ ఆజమ్ తప్పుపట్టినసంగతి తెలిసిందే.


## యుఎస్ ఓపెన్ సింగిల్స్ విజేత అల్కరాజ్



**న్యూయార్క్:** యుఎస్ ఓపెన్‌లో స్పానిష్ యువ టెన్నిస్‌స్టార్ 19 ఏళ్ల కార్లోస్ అల్కరాజ్ కొత్త చరిత్ర సృష్టించాడు. న్యూయార్క్ వేదికగా ఆదివారం అర్థరాత్రిజరిగిన యుఎస్ ఓపెన్ పురుషుల సింగిల్స్ ఫైనల్‌లో నార్వేజియన్ కాస్పర్ రూడ్‌ను ఓడించి తొలిగ్రాండ్‌స్లామ్‌టైటిల్‌ను అల్కరాజ్ కైవసంచేసుకున్నాడు.

2.20 గంటల పాటు హోరాహోరీగాసాగిన ఈమ్యాచ్‌లో అల్కరాజ్ 6:4, 2:6, 7:6, 6:3 తేడాతో విజయం సాధించాడు. దీనితో ప్రపంచ నంబర్ వన్ స్థానం సొంతంచేసుకున్నాడు. తద్వారా రాఫెల్‌నాదల్ తర్వాత 19 ఏళ్లకే తొలిగ్రాండ్‌స్లామన టైటిల్‌ను సాధించిన అత్యంత పిన్నవయస్కుడిగా అల్కరాజ్‌నిలిచాడు. 2005లో రఫెల్‌నాదల్‌ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్‌ను సొంతంచేసుకుని ఈ ఘనత సాధించాడు.

## పెళ్లిపీటలెక్కుతున్న బ్యాడ్మింటన్ స్టార్



**తిరువనంతపురం:** బారత బ్యాడ్మింటన్‌స్టార్ హెచ్‌ఎస్ ప్రణయ్ పెళ్లిపీటలెక్కుతున్నాడు. తన గర్ల్‌ఫ్రెండ్ శ్వేతా గోమ్స్‌ని వివాహం చేసుకుంటున్నట్లు ట్విట్టర్ వేదికగా వెల్లడిం చిన సంగతి తెలిసిందే. ఫ్రణయ్ తన ట్వీట్‌లో ఫియాన్సీ శ్వేతా గోమ్స్‌తో దిగిన ప్రీ వెడ్డింగ్ ఫోటోలను షేర్‌చేసాడు. ఈ ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతు న్నాయి. 30 ఏళ్లప్రణయ్ ఈ ఏడాది భీకర ఫామ్‌లో కొనసాగుతున్నాడు. మేనెలలో జరిగిన థామస్ కప్‌లో భారత్ స్వర్ణం సాధించడంలో ప్రణయ్‌కీలక పాత్రపో షించాడు. అలాగే ఇటీవలే జరిగిన బిడబ్ల్యుఎఫ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్స్,జపాన్ ఓపెన్‌లోనూ ప్రణయ్ సత్తాచాటాడు. ప్రణయ్ హైదరాబాద్‌లోని పుల్లెల గోపీచంద్ అకాడమీలో శిక్షణ తీసుకున్నాడు. ప్రణయ్‌స్వస్థలం కేరళలోని తిరువనంతపురం.

## ఎయిర్ ఇండియా నుంచి మరో 30 సర్వీసులు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** ప్రముఖ విమానాయన సంస్థ, టాటా గ్రూప్ యాజమాన్యంలోని ఎయిర్ ఇండియా దేశీయ, అంతర్జాతీయ విమానయాన సేవలను మరింత విస్తరించనుంది. దీనికోసం ఈ యేడాది డిసెంబర్ నుంచి మొదలు కొత్తగా 30 విమానాలను సేవల్లోకి తీసుకురానున్నట్లు సోమవారం ఓ ప్రకటనలో తెలిపింది. తద్వారా రాబోయే 15నెలల కాలంలో 5 బోయింగ్ విమానాలతో పాటు 25 ఎయిర్‌బస్ విమానాలను అందుబాటులో ఉంచనున్నట్లు పేర్కొంది. దీనికి సంబంధించి ఇప్పటికే విమానాల తయారీ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయని, కొత్త విమానాల రాకతో ఎయిర్ ఇండియాలో మొత్తం విమానాల సంఖ్య అదనంగా మరో 25 శాతం పెరుగుతాయని కంపెనీ అభిప్రాయపడింది. ఈ చర్య ఈ యేడాది ప్రారంభంలో టాటా గ్రూప్ ప్రభుత్వం నుంచి ఎయిర్ ఇండియాను కొనుగోలు తర్వాత జరిగిన అతిపెద్ద విస్తరణ ప్రక్రియ అని కంపెనీ తెలిపింది. సంస్థ లీజుకు తీసుకున్న విమానాల్లో 21 ఎయిర్‌బస్ ఏ320 నియోస్, ఐదు బోయింగ్ బీ777-200 ఎల్‌ఆర్, 4 ఎయిర్‌బస్ ఏ321 విమానాలు ఉంటాయని, వీటిని ఈ యేడాది డిసెంబర్ నుంచి 2023 మార్చి మధ్య కాలంలో సేవల్లోకి చేర్చనున్నట్లు స్పష్టం చేసింది. కొత్త విమానాలను దేశంలోని మెట్రో నగరాల నుంచి అమెరికా సహా అంతర్జాతీయ మార్గాల్లో నడపనున్నట్లు కంపెనీ వెల్లడించింది.



## అదానీపై కోర్టుకెళ్లిన అంబానీ

**ముంబై, సెప్టెంబరు 12:** ఒక పక్క ముఖేష్ అంబానీ కొత్త వ్యాపారాలను కొనుగోలు చేస్తూ విస్తరణను వేగవంతం చేయగా సోదరుడు మెల్లగా పుంజుకుంటున్నట్లు కనిపిస్తోంది. ఆస్తులు కోల్పోయిన



అనిల్ అంబానీని ఆర్థిక సమస్యల నుంచి ఊరట లభిస్తున్నట్లు పరిస్థితులు చెబుతున్నాయి. తాజాగా అనిల్ అంబానీ కంపెనీ అదానీ కంపెనీ ఒప్పందాన్ని ఉల్లంఘించిందంటూ కోర్టుకు వెళ్లడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అనిల్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్, అదానీ ట్రాన్స్‌మిషన్ లిమిటెడ్‌పై 1.7 బిలియన్ డాలర్లు అంటే రూ.13,400 కోట్ల మధ్యవర్తిత్వ దావాను వేసింది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తన ముంబై విద్యుత్ పంపిణీ వ్యాపారాన్ని విక్రయించడానికి అదానీ ట్రాన్స్‌మిషన్ ఒప్పందంలో నిబంధనలను ఉల్లంఘించినందుకు నష్టపరిహారం కోరుతూ ఆరోపించింది. రిలయన్స్ ఫిర్యాదులో డిసెంబర్ 2017 నాటి ఒప్పందంలోని నిబంధనల ఉల్లంఘనలను ఉదహరించింది. ముంబై సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ ముందు అనిల్ అంబానీ కంపెనీ అదానీని చుట్టుముట్టింది. అయితే దీనికి సంబంధించి కంపెనీ ఎలాంటి వివరణాత్మక సమాచారం ఇవ్వలేదు. ఈ విషయంలో ఇప్పటి వరకు అదానీ వైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. రిలయన్స్ ఇన్‌ఫ్రా కూడా ఎలాంటి ప్రకటనా చేయలేదు. అసలు ఈ మొత్తం డీల్ విలువ అప్పట్లో రూ.18,800 కోట్లుగా ఉంది. ప్రస్తుతం అదానీ ట్రాన్స్‌మిషన్ షేరు ధర రూ.3,980గా ఉంది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ టర్నోవర్ దాదాపు రూ.4,45,000 కోట్లుగా ఉంది. ఈ ఒక్కరోజే షేర్ రూ.55 వరకు పెరిగింది. రిలయన్స్ ఇన్‌ఫ్రా షేరు మార్కెట్ ముగిసే సమయానికి 7శాతం పెరిగి రూ.173.80 వద్ద ఉంది.

### వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | | (Rs. Per Kg) |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 125 |
| డ్రెస్డ్ | (Dressed) | 147 |
| విత్ స్కిన్ | (with skin) | 213 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 243 |

## రాబడుల్లో రైల్వే జోష్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** భారతీయ రైల్వే ఆదాయంలో అదరగొట్టింది. ఈ యేడాది ఆగస్టు చివరికి రూ.95,487 కోట్లుగా ఉంది. అంతకుముందు యేడాది ఇదే కాలంలోని గణాంకాలతో పోలిస్తే 26,271 కోట్ల రూపాయలు అధికంగా నమోదైంది. ఈ మేరకు రైల్వే శాఖ ప్రకటన విడుదల చేసింది. ప్రయాణికుల రూపంలో వచ్చిన ఆదాయం క్రితం యేడాది ఇదే కాలానికి 13,574 కోట్ల రూపాయలు రాగా, 116 శాతం వృద్ధితో ఈ యేడాది రూ.25,277 కోట్లకు చేరింది. రిజర్వ్డ్, అన్ రిజర్వ్డ్ విభాగాల్లోనూ వృద్ధి నెలకొంది. బొగ్గు రవాణాతోపాటు ఆహార ధాన్యాలు, ఎరువులు, సిమెంట్, మినరల్ ఆయిల్, కంటైనర్ ట్రాఫిక్, బ్యాలెన్స్ ఇతర వస్తువుల విభాగాలు ఈ వృద్ధికి ముఖ్యంగా దోహదపడ్డాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. సరుకు రవాణా రూపంలో ఆదాయం 20శాతం వృద్ధితో 65,505 కోట్ల రూపాయలకు చేరింది. 2021-22 పూర్తి ఆర్థిక సంవత్సరానికి రైల్వే ఆదాయం 1,91,278 కోట్ల రూపాయలుగా ఉండడం విశేషం.



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, సెప్టెంబరు 12:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం ఆద్యంతం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని సానుకూల సంకేతాలు మార్కెట్లకు అండగా నిలిచాయి. మరోవైపు దేశీయంగా స్థూల ఆర్థిక గణాంకాలు సానుకూలంగా ఉండడం కూడా సూచీలను ముందుకు నడిపించాయి. సెన్సెక్స్ చివరికి 321.99 పాయింట్లు పెరిగి 60,115.13 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 103 పాయింట్లు పెరిగి 17,936.35 వద్ద స్థిరపడింది. ఈ నెల ఆరంభం నుంచి బ్రెంట్ చమురు బ్యారెల్ ధర 13శాతం దిగొచ్చింది. టెక్ మహీంద్రా, టైటాన్ కంపెనీ, యాక్సిస్ బ్యాంకు, టాటా స్టీల్, ఇన్ఫోసిస్, బజాజ్ ఫైనాన్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, రిలయన్స్, విప్రో, ఎల్‌అండ్‌టి, టిసిఎస్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. సన్ ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, మారుతి సుజుకి, కోటక్ మహీంద్రా బ్యాంకు వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి.



రామకృష్ణ ఫోర్జింగ్స్ షేరు ధర సోమవారం 2.14శాతం పెరిగి రూ.207.75 వద్ద నిలిచింది. ఈ కంపెనీ రూ.205 వద్ద 4.6మిలియన్ల కన్వర్టబుల్ వారెంట్స్‌ను జారీచేయనున్నట్లు ప్రకటించింది. అదానీపోర్ట్స్ సెజ్‌షేర్లు సోమవారం 3శాతానికిపైగా పెరిగి రూ.934 వద్ద కొత్త గరిష్టానికి చేరాయి. గత వారం రోజుల్లో షేరు ధర 10శాతం, గత నెల వ్యవధిలో 19శాతం పుంజుకుంది. జూన్ త్రైమాసికంలో బలమైన ఆర్థిక ఫలితాలు, భవిష్యత్తులో బలమైన వ్యాపార వృద్ధి అంచనాలే షేరు రాణించడానికి కారణం.

## ఎలక్ట్రిక్ హైవేలు వచ్చేస్తున్నాయ్: గడ్కరీ

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** విద్యుత్ వాహనాలను మరింత ప్రోత్సహించే దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. సోలార్ ఎనర్జీ సాయంతో రహదారులపై ట్రక్కులు, బస్సులు పరుగులు పెట్టేందుకు వీలుగా ఎలక్ట్రిక్ హైవేలు అభివృద్ధి చేయబోతున్నట్లు కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వెల్లడించారు. దీనిపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందని చెప్పారు. ఇండో-అమెరికన్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడారు. ఎలక్ట్రిసిటీతో నడిచే విధంగా దేశ రవాణా వ్యవస్థను తీర్చిదిద్దాలని ప్రభుత్వం కోరుకుంటోందని చెప్పారు. ఎలక్ట్రిక్ వాహనాల కోసం సోలార్, పవన విద్యుత్ ఆధారిత ఛార్జింగ్ మెకానిజంను ఉపయోగించుకోవాలన్న దృఢ నిశ్చయంతో ప్రభుత్వం ఉందని గడ్కరీ చెప్పారు. ఇందులో భాగంగా ఎలక్ట్రికన హైవేలను అభివృద్ధి చేసే అంశంపైనా పనిచేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా రోడ్లపై వెళ్లే ట్రక్కులు, బస్సులు సోలార్ ఎనర్జీని వినియోగించుకుంటాయని వివరించారు. జాతీయ రహదారులపై ఉన్న టోల్ ప్లాజాల్లో సైతం సోలార్ ఎనర్జీని వినియోగించుకునేలా ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 26 గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ వేలను నిర్మిస్తున్నామని చెప్పారు.




## వాణిజ్యం

### భారత్‌లో యూనికార్న్‌ల పెట్టుబడులు రూ.20 లక్షల కోట్లు

**చెన్నై, సెప్టెంబరు 12:** స్టార్టప్ పరిశ్రమలో 100 యూనికార్న్‌లకు ఇండియా ఆవాసంగా నిలిచినట్లు ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల మంత్రి నిర్మలా సీతారామన్ తాజాగా పేర్కొన్నారు. వీటి మొత్తం ఉమ్మడి విలువ 250 బిలియన్ డాలర్లుగా తెలియచేశారు. గత కొన్నేళ్లలో ఈ సంస్థలు 63 బిలియన్ డాలర్ల పెట్టుబడులను సమీకరించినట్లు వెల్లడించారు. దేశీయంగా అంకుర సంస్థలు ఊపిరి పోసుకునేందుకు అనువైన



పటిష్టవ్యవస్థ ఏర్పాటైనట్లు కాంచీపురం ఐఐఐటి, డిజైన్, తయారీ నిర్వహించిన 10వ స్నాతకోత్సంలో కొత్త గ్రాడ్యుయేట్లనుద్దేశించి మంత్రి ప్రసంగించారు. సిలికాన్ వ్యాలీలోని 25శాతం స్టార్టప్‌లను భారత సంతతికి చెందినవారే నిర్వహిస్తుండడం గర్వించదగ్గ విషయమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఇక్కడ నుంచి గ్రాడ్యుయేట్ అయిన వ్యక్తి ఎంటర్‌ప్రెన్యూర్‌గా మారి ఇతరులకు ఉద్యోగ అవకాశాలను సృష్టిస్తారన్న అభిప్రాయంతో ఈ విషయాలను ప్రస్తావిస్తున్నట్లు తెలియచేశారు. 25శాతం స్టార్టప్‌లను భారతీయులు నిర్వహిస్తున్న సిలికాన్ వ్యాలీపై ఇప్పటికే మీలో చాలా మంది దృష్టిపెట్టి ఉంటారని వ్యాఖ్యానించారు.

### మరిన్ని రంగాలకూ పిఎల్ఐ ప్రోత్సాహకాలు !

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 12:** దేశీయంగా ఉత్పత్తిని పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం తీసుకొచ్చిన ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక పథకాన్ని మరిన్ని రంగాలకు విస్తరించాలని పారిశ్రామిక వర్గాల నుంచి డిమాండ్ వినిపిస్తోంది. దీనిపై ప్రభుత్వం చర్చలు జరుపుతున్నట్లు ప్రభుత్వ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. కొన్ని రకాల ఎలక్ట్రానిక్ పరికరాలు, ఔషధ, వైద్య పరికరాలు, ఆటు బొమ్మలు, ఫర్నీచర్, సైకిళ్లు, కంటైనర్ల వంటి రంగాలకూ దీనిని విస్తరించే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు పేర్కొన్నారు. మొత్తం 14 రంగాలకు 2 లక్షల రూపాయలు విలువ చేసే ప్రోత్సాహకాలను అందచేయడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం గత యేడాది పిఎల్ఐను తీసుకొచ్చింది. ఇప్పటి వరకు వివిధ రంగాలకు 1.97 లక్షల కోట్ల రూపాయలను ప్రకటించారు. అయితే వీటిలో కొంత మిగులు ఉండడంతో ఆ మొత్తంతో మరికొన్న రంగాలకూ ఈ పథకాన్ని విస్తరించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు సమాచారం.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.